



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 334 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం 20 ఆగస్టు 2025 | పేజీలు : 12 | వెల : 2/-




## మనసున్న వారి కోసమే
# పీ4

- అమలును 3 నెలలకోసారి మదింపు చేస్తాం
- ఆడబిడ్డల ఆర్థిక అభివృద్ధికే పథకాలు
- పీ4 ప్రారంభ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- పేదరిక నిర్మూలన కోసం చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు ఎవరినీ బలవంతం చేయడం లేదు
- ఇది మనసున్న వారి కోసం ఏర్పాటుచేసిన పథకం



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

పీ4 కింద హెచ్‌సీఎల్ తనను దత్తత తీసుకుని, శిక్షణ ఇచ్చి... ఉద్యోగం ఇప్పించిందని గద్గద స్వరంతో చంద్రబాబుకు వివరిస్తున్న షేక్ పావని. చిత్రంలో వేమూరి రవి, పీయూష్ కుమార్, బంగారు కుటుంబ సభ్యులు మానవత్వంతో పనిచేద్దాం అంతా ఏదో ఒకరోజు చనిపోయేవాళ్లమే. ఎవరూ శాశ్వతం కాదు. అలా ఉంటామనుకుంటే భ్రమలో ఉన్నట్లే. కొందరు జీవితాన్ని సద్వినియోగం చేసుకుంటారు. మరికొందరు దుర్వినియోగం చేసుకుంటారు. మనకేమీ పాస్‌పోర్టు లేదు. ఎంత సంపాదించినా దాన్ని ఇక్కడ వదిలిపెట్టి పోవాల్సిందే. అందుకే చనిపోయాక కూడా పదిమంది గుర్తుంచుకునేలా పనిచేయాలి. దాని కోసమే మానవజన్మ. అదే శాశ్వతం.. మానవత్వంతో పనిచేద్దాం. పేదరిక నిర్మూలన కోసం చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు ఎవరినీ బలవంతం చేయడం లేదని.. ఇది మనసున్న వారి కోసం ఏర్పాటుచేసిన పథకమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. 'పీ4పై ఉగాది రోజున సంకల్పం తీసుకున్నాం. ఇప్పుడు పూర్తిస్థాయిలో అమలు ప్రారంభించాం. పీ4 అమలుపై ఇకపై రోజూ సమీక్షిస్తాం. మూడు నెలలకోసారి మదింపు చేస్తాం. ఎవరెలా పనిచేశారో తెలుసుకుంటాం' అని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 13,40,697 బంగారు కుటుంబాలు ఎంపిక య్యాయని.. 1,41,977 మంది మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని తెలిపారు. మంగళగిరిలోని కన్వెన్షన్ కేంద్రంలో మంగళవారం ఆయన పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలన్నీ ఆడబిడ్డల - మిగతా2లో



## ఆన్‌లైన్ బెట్టింగ్‌పై
# ఉక్కుపాదం

- నగదు ఆధారిత గేమ్స్‌పై నిషేధం.. మూడేళ్ల జైలు, రూ.కోటి జరిమానా
- ప్రచారం చేసిన వారికి రెండేళ్ల జైలు.. రూ.50 లక్షల జరిమానా కూడా
- గేమింగ్ ప్లాట్‌ఫాంల నియంత్రణ.. కీలక బిల్లుకు కేంద్రం ఆమోదం
- ప్రజారోగ్యం దృష్ట్యా నిర్ణయం.. ఇ-స్పోర్ట్స్, సోషల్ గేమ్స్‌కు ప్రోత్సాహం
- నేడు పార్లమెంటు ముందుకు బిల్లు

వివరాలు 6లో..

## పత్తి దిగుమతిపై
# సుంకం రద్దు



- 2022లో పొడుగు పింజ పత్తిపై వేసిన 11% పన్ను సెప్టెంబరు 30 వరకు నిలుపుదల
- వస్త్ర పరిశ్రమ విజ్ఞప్తి మేరకు కేంద్రం నిర్ణయం
- ట్రంప్ 50% బాదుడుతో కుదేలైన పరిశ్రమ
- సుంకాలపై అమెరికాతో చర్చలు తేలేవరకు పత్తిపై దిగుమతి పన్ను లేనట్లేనని అంచనా

6లో



## ఒక్కరోజే
## 30 సెంటీమీటర్ల వాన

- ముంబైలో స్తంభించిన రైలు, రోడ్డు, విమాన సర్వీసులు
- వరద నీళ్లలోనే తేలియాడిన కార్లు
- రాష్ట్రవ్యాప్తంగా 10 మంది మృతి, ముగ్గురు గల్లంతు
- లోతట్టు ప్రాంతాల ప్రజల తరలింపు

6లో

## శ్రీకాంత్‌కు పెరోల్‌పై
# విచారణ చేయిస్తాం

- తప్పు జరగలేదని అనడం లేదు..
- తెలిసిన వెంటనే చర్యలు తీసుకుంటున్నాం
- అరుణ వెనక ఉన్నదెవరో తేలుస్తాం
- హోంమంత్రి అనిత వెల్లడి



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

హత్య కేసులో యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన కరడుగట్టిన నేరగాడు శ్రీకాంత్‌కు పెరోల్ ఎలా మంజూరైంది? దీని వెనక ఉన్నదెవరు? ఇందులో ఎంతమంది పోలీసు అధికారులు భాగస్వాములయ్యారు? అనే దానిపై విచారణ జరుగుతోందని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. నాలుగైదు రోజుల్లో నివేదిక అందుతుందని, దీని వెనుక ఏ స్థాయి అధికారులున్నా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెరోల్ వచ్చాక.. అతను కరడుగట్టిన నేరగాడని తెలిసి దాన్ని వెంటనే రద్దు చేసి జైలుకు పంపించామని పేర్కొన్నారు. అతడికి సంబంధించి ఆసుపత్రి వ్యవహారంలో ఎస్కార్ట్ అధికారి తప్పిదం ఉన్నట్లు గుర్తించామని, దానిపైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సచివాలయంలో ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడారు. 'అవసరాలున్నప్పుడు ఎవరైనా ప్రజాప్రతినిధుల్ని ఆశ్రయిస్తారు. కొన్నిసార్లు వారు అన్నింటినీ పరిశీలించలేకపోవచ్చు. శ్రీకాంత్‌కు - మిగతా2లో

## ఉప రాష్ట్రపతి బరిలో
# జస్టిస్ సుదర్శన్ రెడ్డి

**విపక్ష పార్టీల ఏకగ్రీవ నిర్ణయాన్ని ప్రకటించిన కాంగ్రెస్ చీఫ్ ఖర్గే**



- ఇండియా కూటమి అభ్యర్థిగా ఎంపిక
- ఈ ఎన్నిక 'సైద్ధాంతిక యుద్ధం' అంటూ అభివర్ణన
- ప్రజాస్వామ్యం సాధించిన గొప్ప విజయమని వ్యాఖ్య
- ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీ పడనున్న సుప్రీం మాజీ జస్టిస్
- నేడు నామినేషన్లు దాఖలు చేయనున్న అభ్యర్థులు... సెప్టెంబర్ 9న ఎన్నికలు
- వ్యవసాయ కుటుంబంలో జన్మించి న్యాయ కోవిదుడిగా ఎదిగిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి
- రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం తాలూకా ఆకుల మైలారం ఆయన స్వగ్రామం

2లో

# నెహ్రూ వల్ల రెండు సార్లు దేశ విభజన

- సింధూ నది జలాల ఒప్పందంతో భారత్‌కు తీవ్ర నష్టం
- 80 శాతం జలాలను పాకిస్తాన్‌కు అప్పగించారు
- నెహ్రూ హయాంలో జరిగిన తప్పిదాలను సరి చేస్తున్నాం
- ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి
- సి.పి.రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుందామని.. సహకరించాలని విపక్షాలకు విజ్ఞప్తి

6లో



# శ్రీకాంత్‌కు పెరోల్‌పై విచారణ చేయిస్తాం

-మొదటిపేజీ తరువాయి

పెరోల్ విషయంలో తప్పు జరగలేదని మేం చెప్పడం లేదు. కానీ తెలిసిన వెంటనే చర్యలు తీసుకున్నాం. అదే వైకాపా ప్రభుత్వంలో అతనికి మొదట 30 రోజులు పెరోల్ ఇచ్చి మళ్లీ దాన్ని 15 రోజులు పొడిగించారు. జగన్ గత ప్రభుత్వంలో గూండాలు, రౌడీలను పెంచి పోషించారు. అలాంటి పరిస్థితి అప్పుడున్నట్లే ఇప్పుడు కూడా కొనసాగుతుందని అనుకుంటున్నారు. కానీ ఇప్పుడున్నది కూటమి ప్రభుత్వం. బ్లాక్‌మెయిల్ చేయడం, బెదిరించడం అనేవి కుదరవు. శ్రీకాంత్‌కు పెరోల్ మంజూరు కాకూడదనే విషయాన్ని జైళ్లశాఖపై సమీక్ష సందర్భంగా సూపరింటెండెంట్ మా దృష్టికి తెచ్చారు. ఆ రోజే నేను ఆదేశాలు జారీ చేశా. ఆ తర్వాతే పత్రికల్లో వచ్చింది' అని హోంమంత్రి వివరించారు.

**నా పేషీ నుంచి ఫోన్ అంటూ..**

'పెరోల్ వ్యవహారంలో అరుణ భాగస్వామ్యంపైనా విచారణ జరుగుతోంది. ఆమె వెనకున్నది ఎవరనేదానిపై కూపీ లాగుతున్నాం. గతంలో ఆమెపై రెండు కేసులు నమోదైనట్లు గుర్తించాం. నాలుగు రోజుల క్రితం హోంమంత్రి పేషీ నుంచి ఫోన్ చేస్తున్నట్లు చెప్పి ఆమె ఓ సీఐని కూడా బెదిరించినట్లు మా దృష్టికి వచ్చింది. అరుణ వైకాపా ప్రభుత్వం హయాంలో దిశ ఫౌండేషన్‌కు సెక్రటరీనంటూ ప్రకటించుకుంది. అప్పటి నుంచే మోసాలకు పాల్పడుతున్నట్లు తేలింది' అని వెల్లడించారు.

**తప్పుడు ప్రచారాల అడ్డుకట్టకు ప్రత్యేక చట్టం**

సామాజిక మాధ్యమాల్లో అవాస్తవాలు ప్రచారం చేస్తూ తప్పుడు పోస్టులు పెడుతూ ప్రజల్లో అభద్రతాభావాన్ని కలిగించేందుకు ప్రయత్నించే వారిపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. ఇలాంటి పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీని ఏర్పాటు చేసి వారిచ్చిన నివేదిక ఆధారంగా వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో కొత్తగా చట్టాన్ని తీసుకువస్తామని ప్రకటించారు. 'కొంతమంది అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయంగా ఆలోచిస్తూ అసత్యాలను ప్రచారం చేసేందుకు సామాజిక మాధ్యమాలను వినియోగిస్తున్నారని మా దృష్టికి వచ్చింది. ఇలాంటి వారిపై చర్యలు తీసుకుంటాం. మహిళలపై అనుచిత వ్యాఖ్యల చేసే వారినీ ఉపేక్షించం. దీనికి ప్రత్యేక చట్టం తీసుకొస్తాం' అని పేర్కొన్నారు. సచివాలయంలో ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడారు. 'జగన్ తన సొంత మీడియాలో రోజూ ఫేక్ న్యూస్ రాయిస్తూనే ఉన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. దీన్ని ఎదుర్కోడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని స్పష్టం చేశారు.

**ఫేక్ ప్రచారం చేస్తే కేసులు పెట్టకూడదా?**

'అమరావతి మునిగిపోయిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఎక్కడ మునిగిపోయింది? సీడ్ యాక్సిస్ రోడ్డు, సచివాలయం, అసెంబ్లీ ఏమైనా మునిగాయా? సుభాష్ చంద్రబోస్ అనే అధికారి 'ఒకే ఒక వర్షం.. అమరావతి జలమయం' అని ఎలా పోస్టు పెడతారు? విజయవాడలో వరద విలయతాండవం చేస్తోందని ఇంకొకరు, బుడమేరు పొంగుతోందని మరొకరు పోస్టులు పెడతారు. ఎక్కడో జరిగిన రిగ్గింగ్ ఫొటోలు తీసుకొచ్చి పులివెందులలో జరిగిందని ఓ మాజీ మంత్రి పోస్ట్ చేస్తారు. 69 గేట్లు పనిచేస్తుంటే ప్రకాశం బ్యారేజ్ గేట్లు పనిచేయడం లేదని రాస్తారు. ఇలాంటి వాటితో ప్రజల్లో ఆందోళన రేకెత్తదా? ఫేక్ ప్రచారం చేస్తే కేసులు పెట్టకూడదా? తప్పుడు ప్రచారాలకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ఎన్డీయే ప్రభుత్వంపై ఉంది' అని స్పష్టం చేశారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటు రణం

34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ప్రకటన

విశాఖపట్టణం, ఆగస్టు 19, (న్యూస్ పల్స్)

విశాఖ స్టీల్ ప్లాంట్ చుట్టూ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ప్రైవేటీకరణ అంశం గత కొన్నేళ్లుగా కుదిపేస్తోంది. అయితే ఈ ప్లాంట్ విషయంలో మాత్రం కేంద్రం అనుసరిస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోంది. కొద్ది రోజుల కిందట కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ప్యాకేజీ ప్రకటించింది. దీంతో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అనేది జరగదని అంతా భావించారు. కూటమి నేతలు సైతం స్టీల్ ప్లాంట్ విషయంలో అనేక రకాలుగా భరోసా కల్పిస్తూ.. నమ్మకమైన ప్రకటనలు చేశారు. అయితే ఇటువంటి పరిస్థితుల్లో తాజాగా ఓ పరిణామం జరిగింది. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం పలు విభాగాలను ప్రైవేటు పరం చేసేందుకు టెండర్లు జారీచేసింది. దీంతో కార్మికులతో పాటు ఉద్యోగుల్లో టెన్షన్ మొదలైంది. ప్రైవేటీకరణ లో భాగంగానే ఇలా చేస్తున్నారన్న అనుమానాలు మొదలయ్యాయి. కార్మికులు,ఉద్యోగులు ఆందోళన బాట పడుతున్న నేపథ్యంలో ఒక్కో విభాగాన్ని ప్రైవేటుపరం చేయడంపై విస్మయం వ్యక్తం అవుతోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం అనుకున్నది సాధించి తీరుతుందని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు.విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ అనేది ఇప్పటిది కాదు. ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ చేసి తీరుతామని కేంద్రం పలుమార్లు స్పష్టం చేసింది. అదే సమయంలో వివరణ కూడా ఇచ్చింది. ఒకవైపు ప్రైవేటీకరణకు సంబంధించి ప్రకటనలు వచ్చాయి. మరోవైపు కేంద్ర మంత్రులు నేరుగా వచ్చి స్టీల్ ప్లాంట్ విషయంలో భరోసా ఇచ్చే



ప్రయత్నాలు చేశారు. ప్లాంట్ ఉత్పత్తులకు సంబంధించి ఆర్థిక ప్యాకేజీ పదకొండు వేల కోట్ల రూపాయలను అందించింది కేంద్రం. దీంతో ప్రైవేటీకరణ అనేది నిలిచిపోయిందని అంతా భావిస్తున్న తరుణంలో ఆజాగా వెలువడిన ఒక నోటిఫికేషన్ సరికొత్త సమస్యను తెరమీదకు తెచ్చింది. అంచలంచెలుగా.. దశలవారీగా ప్లాంట్ ను ప్రైవేటు పరం దిశగా అడుగులు పడుతున్నట్లు స్పష్టమవుతోంది. కర్మాగారాన్ని రక్షిస్తామని యాజమాన్యం ఒక వైపు ప్రకటనలు చేస్తూనే ఉన్నా.. మరోవైపు దశలవారీగా విభాగాలను ప్రైవేటీకరించేందుకు సిద్ధపడుతుండడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది.స్టీల్ ప్లాంట్ లో చాలా రకాల విభాగాలు ఉంటాయి. అందులో ప్రస్తుతం 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ఉక్కు యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిపై ఉద్యోగులతో పాటు కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. యాళ్ల తరబడి నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తూ వచ్చారు. అయినా సరే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. ఒక పద్ధతి ప్రకారం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించేందుకు అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటివరకు కొన్ని విభాగాలను ప్రైవేటీకరించేందుకు వరుసగా నోటిఫికేషన్లు జారీచేసింది యాజమాన్యం. తాజాగా ఒకేసారి 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ప్రకటన విడుదల చేసింది. దీంతో కార్మికులతో పాటు ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. ఒకవైపు ప్లాంట్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెబుతోంది. ఇప్పుడు ఒక్కో విభాగాన్ని ప్రైవేటుపరం చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది.వాస్తవానికి ఎట్టి పరిస్థితుల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాదని కూటమి నేతలు హామీ ఇచ్చారు. కేంద్రంలో ఇప్పుడు తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామి. ఆపై పవన్ కళ్యాణ్ సైతం గుర్తింపు కలిగిన నాయకుడిగా ఉన్నారు. ఆయన సైతం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరిస్తే ఊరుకోమని హెచ్చరించారు కూడా. ప్లాంటు భవితవ్యం పై చాలా రకాలుగా హామీలు ఇచ్చారు. మరింత కష్టపడి ప్లాంట్ ఉత్పత్తిని కూడా పెంచాలని సూచించారు. దీంతో రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్నారు ఉద్యోగులతో పాటు కార్మికులు. ఇలా చేస్తున్న క్రమంలో ఒక్కో విభాగాన్ని ప్రైవేట్ పరం చేయడం మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు. ఒకవేళ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరిగితే కూటమి నేతలపై సైతం ఒత్తిడి పెరగడం ఖాయం. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## మనసున్న వారి కోసమే పీ4

-మొదటిపేజీ తరువాయి

ఆర్థికాభివృద్ధి కోసమే. ఎన్నికల్లో హామీ ఇచ్చామని కాదు.. ఓట్లేయడం కోసమూ కాదు. బంగారు కుటుంబాల్లో ఆశలు, ఆకాంక్షలెన్నో ఉన్నాయి. అయితే ఎలా నెరవేర్చుకోవాలో తెలియట్లేదు. ఏం చేస్తే మీ జీవితాలు బాగుంటాయో ప్రతి కుటుంబమూ ఆలోచించాలి. శక్తి ఉండే ప్రతి ఒక్కరూ అవసరాలున్న కుటుంబాలకు అండగా నిలవాలి. తెదేపా జాతీయాధ్యక్షుడు, ముఖ్యమంత్రిగా తీరిక లేకున్నా నేనూ 250 కుటుంబాలను దత్తత తీసుకున్నా. ఈరోజు మార్గదర్శులుగా ఉన్నవారంతా మొన్నటివరకు బంగారు కుటుంబాలే. అంతా అక్కడి నుంచి ఎదిగినవాళ్లమే. అందుకే బంగారు కుటుంబాలంటే తక్కువేం కాదు. చరిత్రలో ఎన్నడూలేనంత సంక్షేమం అందిస్తున్నాం. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పైలట్ ప్రాజెక్టు అమలుచేస్తున్నాం. ప్రపంచంలో ఉండే వైద్య విజ్ఞానమంతా ఆంధ్రప్రదేశ్‌కు తెచ్చేలా సంజీవని పథకం ప్రారంభిస్తాం. రాష్ట్రంలో మళ్లీ వైకుంఠపాళి ఆడకపోతే.. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉంటుంది' అని చెప్పారు. చంద్రబాబు ప్రసంగంలోని మరికొన్ని అంశాలు..

**ఆలయాలు, మసీదులు, చర్చిలే లేకుంటే..**

దేవాలయాలు, మసీదులు, చర్చిలే లేకుంటే సమాజంలో పిచ్చి పడుతుంది. అక్కడకు వెళ్లి మీ బాధ అంతా భగవంతుడిపై పెడుతున్నారు. దీనివల్ల ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నాం. ఒత్తిడి నుంచి బయటపడతాం. మార్గదర్శులు బంగారు కుటుంబాలకు ఆర్థికసాయం చేయడం, పైకి తేవడమే కాకుండా.. అవసరమైనప్పుడు మానసిక ఇబ్బందులనూ తొలగించాలి. అప్పుడే చాలా సమస్యలు పరిష్కారం అవుతాయి.

# లంకల్లో కలవరం!

మచిలీపట్నం

కృష్ణానదికి ఎగువ ప్రాంతాల్లోని ప్రాజెక్టులు, ఉపనదుల నుంచి భారీగా వరద నీరు రావడంతో మంగళవారం సాయంత్రం ఆరు గంటల సమయానికి ప్రకాశం బ్యారేజీ నుంచి 4.66 లక్షల క్యూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి విడుదల చేశారు. దీంతో నదీతీర ప్రాంతాలు, లంక గ్రామాల్లోని ప్రజలు భయం భయంగా గడుపుతున్నారు. వరద ఉధృతి పెరిగిన నేపథ్యంలో కలెక్టర్ బాలాజీ నాగాయలంక మండలంలో అధికారులతో కలసి పర్యటించారు. వరద పరిస్థితులు, అధికారులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఎదురుమొండి–గొల్లమంద దీవులకు వెళ్లే రహదారి వరద ఉధృతి కారణంగా 700 మీటర్ల మేర కొట్టుకుపోవడంతో అధికారులు ఈ రహదారి బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు బు?ధవారం నాటికి ఆరు లక్షల నుంచి ఏడు లక్షల క్యూసెక్కుల వరకు వరద నీటిని వదిలే అవకాశం ఉందన్నారు. వరద పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసినట్లు తెలిపారు. వరద మరింతగా పెరిగితే లంక గ్రామాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పడవలను సిద్ధం చేశామన్నారు. పునరావాస శిబిరాలను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో వరద పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. జేసీ గీతాంజలిశర్మ తోట్లవల్లూరు మండలంలో పర్యటించి వరద పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తోట్లవల్లూరు, పెనమలూరు మండలాల్లోని లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆమె ఆదేశించారు. లంక గ్రామాల్లో గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, చిన్నారులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.

**పులిగడ్డ ఆక్విడెక్టును తాకిన వరద**

ప్రకాశం బ్యారేజీ నుంచి 4.66 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండటంతో మంగళవారం మధ్యాహ్నం నుంచి వరద ప్రవాహం మరింతగా పెరిగింది. పులిగడ్డ ఆక్విడెక్టును తాకుతూ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. అవనిగడ్డ మండలం యండ్లలంకకు వెళ్లే రోడ్డు గతంలో వచ్చిన వరద నీటి ప్రవాహం కారణంగా కొట్టుకుపోయింది. మళ్లీ భారీ స్థాయిలో వరద వస్తుండటంతో ఈ రోడ్డు మరింతగాకోతకు గురవుతోంది. నాగాయలంక మండలంలోని ఎదురుమొండి, నాచుగుంట, ఈలచెట్లదిబ్బ తదితర గ్రామాల వద్ద కృష్ణానది ఉధృతంగా ప్రవహిస్తోంది.

**22వ తేదీ వరకు వర్షాలు**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో కోస్తాతీరం వెంబడి ఈ నెల 22వ తేదీ వరకు ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. వాయుగుండం ప్రభావంతో మచిలీపట్నంతోపాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఒకమోస్తరు, తేలికపాటి వర్షం

# ఉప రాష్ట్రపతి బరిలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి

న్యూఢిల్లీ:

'ఏ రాజకీయ పార్టీతో నాకు సంబంధం లేదు. ఏ పార్టీలో నాకు సభ్యత్వం లేదు. రాజకీయాలతో సంబంధం లేని వారిని ఎన్నుకోవాలని వాళ్లు భావించినట్లుంది. రాబోయే రోజుల్లో అన్ని పార్టీల ఎంపీలను వ్యక్తిగతంగా కలిసి, నా అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని, ఓటు వేయాలని కోరతా. దేశ ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించడానికి నిరంతరం కృషి చేస్తా' ఉప రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి అనూహ్య నిర్ణయం తీసుకుంది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బూచిరెడ్డి సుదర్శన్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం ఇండియా కూటమి నేతలతో కలిసి ఈ మేరకు ప్రకటన చేశారు. దేశంలో రెండో అత్యున్నత పదవికి జరగనున్న ఈ ఎన్నికలను 'సైద్ధాంతిక యుద్ధం'గా ఖర్గే అభివర్ణించారు. అందుకే విపక్షాలన్నీ ఐక్యంగా పోటీ పడుతున్నాయన్నారు. కాగా అధికార బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ పక్ష అభ్యర్థి, తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్‌తో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పోటీ పడనున్నారు. సెప్టెంబర్ 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల కోసం జస్టిస్ సుదర్శన్ రెడ్డి, రాధాకృష్ణన్‌లు బుధవారం తమ నామినేషన్లు దాఖలు చేయనున్నారు. బుధవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ (పార్లమెంటు పాత భవనం)లో ఇండియా కూటమి సమావేశం జరగనుంది.

**ఏకగ్రీవ నిర్ణయం**

మంగళవారం మధ్యాహ్నం ఖర్గే నివాసంలో, ఆయన అధ్యక్షతన జరిగిన ఇండియా కూటమి భేటీకి విపక్ష పార్టీల నేతలు శరద్‌పవార్, సంజయ్ రౌత్, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, డెరెక్ ఓబ్రియెన్, కనిమొళి, తిరుచ్చి శివ, జాన్ బ్రిట్టాస్, ధర్మేంద్ర యాదవ్, ప్రమోద్ తివారీ, రజని పాటిల్, అర్వింద్ సావంత్, ఎంఏ బేబీ తదితరులు హాజరయ్యారు. అంతా కలిసి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేరును విపక్ష కూటమి అభ్యర్థిగా ఖరారు చేస్తూ ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఇండియా కూటమి నుంచి వైదొలగిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కూడా ఈ నిర్ణయానికి మద్దతు ప్రకటించింది. ఈ సమావేశానంతరం ఖర్గే విపక్షాల సంయుక్త ప్రకటనను మీడియాకు చదివి విన్పించారు.

**పేదల పక్షపాతి**

'సుదర్శన్ రెడ్డి దీర్ఘకాలం పాటు న్యాయ సేవలందించారు. దేశంలోని ప్రఖ్యాత, ప్రగతిశీల న్యాయవేత్తలలో ఒకరు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా విశిష్టమైన సేవలు అందించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం పోరాడారు. ఆయన తీర్పుల్లో పేదల పక్షపాతం స్పష్టంగా కనిపిస్తుంది. రాజ్యాంగ పరిరక్షణ, ప్రాథమిక హక్కుల కాపాడేందుకు కృషి చేశారు. విపక్ష పార్టీలన్నీ ఒకే పేరుకు అంగీకారం తెలపడం సంతోషంగా ఉంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వంపై ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇది ప్రజాస్వామ్యం సాధించిన గొప్ప విజయం. ఎప్పుడైతే ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి ముప్పు ఎదురవుతుందో అప్పుడు విపక్షాలన్నీ ఏకమై ఇందుకు వ్యతిరేకంగా పోరాడతాయి..'అని ఖర్గే పేర్కొన్నారు.

**దక్షిణాది వర్సెస్ దక్షిణాది!**

జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో అనివార్యమైన ఉప రాష్ట్రపతి ఎన్నికను ఏకగ్రీవం చేయాలని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే చివరివరకు ప్రయత్నించింది. కాంగ్రెస్ సహా అన్ని పార్టీలను రాధాకృష్ణన్‌కు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరింది. ఏ కూటమిలోనూ లేని వైఎస్సార్‌సీపీ, బీజేడీ వంటి పార్టీల అధినేతలతో ఈ మేరకు బీజేపీ నేతలు చర్చలు జరిపారు. మంగళవారం సైతం రాధాకృష్ణన్ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని బీజేపీ పిలుపునిచ్చింది. అయితే ఆ విజ్ఞప్తిని తోసిపుచ్చుతూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి దక్షిణాది రాష్ట్రానికే చెందిన రాజకీయేతర వ్యక్తిని బరిలో దింపాలని నిర్ణయించింది. ఊహించని విధంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేరును తెరపైకి తెచ్చింది. తద్వారా ఉప రాష్ట్రపతి ఎన్నికను దక్షిణాది వర్సెస్ దక్షిణాది అన్నట్టుగా మార్చివేసింది. ఎన్డీయే తమ అభ్యర్థిగా..తమిళనాడుకు చెందిన, ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బరిలోకి దింపిన నేపథ్యంలో.. డీఎంకే ఆయన వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

**ఎలక్టొరల్ కాలేజీలో ఎన్డీఏకే బలం**

ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి లోక్‌సభ, రాజ్యసభలో కలిపి మొత్తం 782 మంది ఓటర్లు ఉన్నారు. ఎవరైనా గెలవాలంటే 394 ఓట్లు అవసరం. కాగా ఎన్డీఏకు లోక్‌సభలో 293 మంది, రాజ్యసభలో 129 మంది సభ్యుల (మొత్తం 422) మద్దతు ఉంది. ఇండియా కూటమికి లోక్‌సభలో 234 మంది, రాజ్యసభలో 96 మంది (మొత్తం 330) మద్దతు ఉంది. ఇక ఏ కూటమికీ చెందనివారు 30 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం ఎన్డీఏ ఆధిక్యం సుస్పష్టంగా ఉన్నప్పటికీ, ఎన్నిక ఏకగ్రీవం కాకుండా ప్రతిపక్షాలు తమ అభ్యర్థిని బరిలోకి దింపాయి. వ్యవసాయ కుటుంబం నుంచి ఉన్నత స్థాయికి.. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి 1946 జూలై 8న రంగారెడ్డి జిల్లా కందుకూరు రెవెన్యూ మండలం ఇబ్రహీంపట్నం తాలూకా ఆకుల మైలారం గ్రామంలో బూచిరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి, అనసూయమ్మ దంపతులకు మొదటి సంతానంగా జన్మించారు. వీరిది వ్యవసాయ కుటుంబం. సుదర్శన్‌రెడ్డికి భార్య పద్మారెడ్డి, ఇద్దరు కుమారులు శశిధర్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, కుమార్తె సుమిత (ప్రస్తుతం అమెరికాలో) ఉన్నారు. ఆయన ఆకుల మైలారం గ్రామంతో పాటు యాచారం మండలం కుర్మిద్దలోని తన బంధువుల ఇంట్లో ఉంటూ ప్రాథమిక విద్యను అభ్యసించారు. ఆ తర్వాత పదో తరగతి వరకు హైదరాబాద్ శాలిబండలోని రిఫైన్ ఎయిడెడ్ స్కూల్‌లో చదివారు. నగరంలోని వివేకవర్ధిని కళాశాలలో ఇంటర్, డిగ్రీ పూర్తి చేశారు. ఉస్మానియా వర్సిటీలో ఎల్ఎల్‌బీ చదివారు. 1971లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి వద్ద జూనియర్‌గా పనిచేశారు. సిటీ సివిల్ కోర్టు (హైదరాబాద్), ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పలు కేసుల్లో సమర్థవంతమైన వాదనలు వినిపించారు. 1988 ఆగస్టు 8న హైకోర్టులో రెవెన్యూ శాఖ తరఫున ప్రభుత్వ న్యాయవాది (1988%–%1990)గా నియమితులయ్యారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గా స్వల్పకాలం విధులు నిర్వర్తించారు. ఏవీ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలోని విద్యా సంస్థలకు కార్యదర్శిగా, కరస్పాండెంట్‌గా పనిచేశారు. 1993%–%94 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబర్ 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. 2007 జనవరి 12న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టి.. 2011 జూలై 8న పదవీ విరమణ పొందారు. 2013లో లోక్‌పాల్, లోకాయుక్త చట్టం ఆమోదం పొందిన తర్వాత అదే ఏడాది గోవా తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. అయితే వ్యక్తిగత కారణాలతో అదే ఏడాది ఆ పదవి నుంచి వైదొలిగారు.

**అందరి మద్దతూ కోరతా**

ఢిల్లీలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

ఘన స్వాగతం పలికిన విపక్ష పార్టీల ఎంపీలు

జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి మంగళవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణ ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, రఘురాంరెడ్డి, మల్లు రవి, బలరాం నాయక్‌లతో పాటు రాజీవ్ శుక్లా సహా ఇతర విపక్ష పార్టీల ఎంపీలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఇండియా కూటమి తనను ఎంపిక చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో అన్ని పార్టీల ఎంపీలను వ్యక్తిగతంగా కలిసి, తన అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాల్సిందిగా, ఓటు వేయాల్సిందిగా కోరతానని చెప్పారు. దేశ ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించడానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి మంగళవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణ ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, రఘురామిరెడ్డి, మల్లు రవి, బలరాం నాయక్‌లతో పాటు రాజీవ్ శుక్లా సహా ఇతర విపక్ష పార్టీల ఎంపీలు ఘనస్వాగతం పలికారు.

**ఆకుల మైలారంలో ఆనందోత్సాహాలు**

కందుకూరు: జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడంతో ఆయన స్వగ్రామమైన ఆకుల మైలారంలో పండుగ వాతావరణం నెలకొంది. స్థానిక యువత బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. తమ గ్రామంలో పుట్టి పెరిగిన వ్యక్తి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికవడంతో ఆనందంగా ఉందని వారన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో నివసిస్తున్న ఆయన.. గ్రామ పరిధిలోని మాలగూడ సమీపంలోని తన వ్యవసాయ క్షేత్రంలో ఓ ఇల్లు నిర్మించుకున్నారు. అప్పుడప్పుడు ఇక్కడికి వచ్చి వరి పంట, పండ్ల తోటలు పరిశీలించి వెళ్తుంటారు.

# వరద ఉద్ధృతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లాలో, అదే విధంగా పై ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నదికి వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నట్లు,ఆమేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలన చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.మంగళవారం ఉదయం ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికంగా పరిస్థితిని పరిశీలించిన అనంతరం కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరిలో వరద తాకిడి పెరిగిందని, భద్రాచలం వద్ద మిగులు జలాలను ఎప్పటికప్పుడు విడుదల చేయడంతో ఇక్కడ మొదటి ప్రమాద హెచ్చరిక దిశగా గోదావరి ఉద్ధృతి కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈనెల 21న మొదటి ప్రమాద హెచ్చరికలు జారీ అయ్యే అవకాశముందని, ఆ మేరకు ప్రభుత్వ యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు. అధికారులు, లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు.ఇప్పటికే పునరావాస కేంద్రాల్లో తగిన ముందస్తు ఏర్పాటు చేయడంలో రెవెన్యూ డివిజనల్ అధికారుల చర్యలు తీసుకుంటున్నార ని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి యాత్రికులకు సూచిస్తూ%^% గోదావరిలో స్నానాలు ఆచరించేవారు లోపలికి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని





తెలిపారు. అధికారుల హెచ్చరికలను అనుసరించి అప్రమత్తంగాన్ ఉండాలన్నారు.పై ప్రాంతాల్లో నీటి మట్టం తగ్గుతున్నప్పటికీ యంత్రాంగాన్ని అప్రమత్తంగా ఉంచి, పరిస్థితులకు అనుగుణంగా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం 1గంట వరకు రీడింగ్ వివరాలు ..**

ఎస్ ఎ సి బ్యారేజ్, ధవళేశ్వరం రీడింగ్స్ (19-08-2025) జలాలు (క్యూసెక్కులు) ధోరణి ఉదయం 6.00 గం.లకు... 8,29,424 స్థిరంగా ఉదయం 9.00 గం.లకు 8,23,083 స్థిరంగా
ఉదయం 10.00 గం.లకు ....8,23,083 స్థిరంగా
ఉదయం 11.00 గం.లకు 8,23,083 స్థిరంగా
మధ్యాహ్నం 12.00 .గం.లకు 8,08,083 తగ్గుతూ
మధ్యాహ్నం 1.00.గం.లకు 7,90,098 తగ్గుతూ
మధ్యాహ్నం 2.00.గం.లకు 7,75,208 తగ్గుతూ

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రెవిన్యూ, ఇరిగేషన్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులని పంపిణి చేసిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి



**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** కొవ్వూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొవ్వూరు మండలాంలోని ఆరికిరేవుల, కాపవరం, ధర్మవరం, తోగుమ్మి, పెనకనమెట్ట, కుమారదేవం, ఐ పంగిడి, మద్దూరు, మద్దూరులంక, నందమూరు, చిడిపి గ్రామాలకు చెందిన 18 మంది లబ్ధిదారులకు రూ. 5,83,343/- రూ ల ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులు అందజేశామన్నారు . ఈ కార్యక్రమంలో ద్వి సభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని,జనసేన మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, జొన్న బాలకృష్ణ , టిడిపి నాయకులు రాజు , తదితర ఎన్డిఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తుఫాన్ వరద ప్రమాదాలపై అవగాహన సదస్సు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల స్థాయి అధికారుల అవగాహన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న తుఫాన్ వరదల ప్రమాదలపై గ్రామస్థాయిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై మరియు రాబోవు వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్త పై అవగాహన సదస్సులో పంచాయతీ స్థాయి అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భారతి ఎస్సై రామ్ కుమార్ ఈఓపిఆర్డి మూర్తి, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

### రెండు మూడు రోజులపాటు భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం

# ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**విశ్వం వాయిస్ న్యూస్, కొవ్వూరు** తూర్పుగోదావరి జిల్లా లో రెండు మూడు రోజులపాటు భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. మంగళవారం బుధవారం గురువారం మూడు రోజులపాటు తూర్పుగోదావరి జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశాలున్న నేపథ్యంలో మంగళవారం కొవ్వూరు పట్టణంలోని గోదావరి నది తీరం గోష్పాద క్షేత్రం, మండలంలోని పలు ప్రాంతాలను ఆర్డిఓ రాణి సుస్మిత సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మూడు రోజులు పాటు భారీ వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గోదావరి నదిలో ఎవరు స్నానానికి దిగరాదని, గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు ఇప్పటికే ఏర్పాటు చేసిన సహాయక కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. కొవ్వూరు డివిజన్ పరిధిలో రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు రిలీఫ్ క్యాంపులకు చేరుకోవాలని కోరారు రిలీఫ్ క్యాంపు లలో ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సౌకర్యాలు



ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలలో ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో డి దుర్గాప్రసాద్ , మున్సిపల్ సానిటరీ మేస్త్రి రాజన్న అప్పారావు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూటమి పాలన అవినీతి కంపు

- ప్రజలకు రక్షణ కరువు..
- పాలన గాలికి వదిలేసి కక్ష సాధింపు..
- వైసీపీ సీనియర్ నాయకుడు,ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి పాలన అవినీతి కంపు కొడుతోందని, ఎక్కడ చూసినా దౌర్జన్యాలు, మహిళలపై మానభంగాలు, కిడ్నాప్ లు, మర్డర్లే రాజ్యమేలుతున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తీవ్ర స్థాయిలో విమర్శించారు. మంగళవారం రాజమండ్రి రూరల్ వైసీపీ కార్యాలయం లో నియోజకవర్గ కోఆర్డినేటర్ల తో బొత్స సత్యనారాయణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ,కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పరిపాలన స్తంభించి పోయిందన్నారు.ప్రతిపక్ష నాయకుడిని, శాసనమండలి సభ్యుడిని నేను ప్రెస్ మీట్ పెడుతుంటే డ్రోన్లు ఎగరవేస్తున్నార న్నారు.ఏమన్నా మాట్లాడితే లా అండర్ అంటున్నారని, చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదన్నారు. ప్రజలకు రక్షణ కరువైందన్నారు. రాష్ట్రంలో పాలన గాలికి వదిలేశారు.. ఎక్కడ చూసినా అవినీతి కనిపిస్తోందన్నారు. రైతులకు ఎరువులు కావాలంటే..కనీసం యూరియా బస్తాలు కూడా ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితిలో ప్రభుత్వం ఉందని, మహిళలకు ఉచిత బస్సులు ఎవ్వరు అడగలేదు గొప్పగా చెప్పుకుని చంద్రబాబు నాయుడు ప్రకటించు కున్నారు..ప్రజలు మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్నారని ధ్వజమెత్తారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు మిథున్ రెడ్డి ఓటు విషయంలో చట్టాలు ఎలా ఉన్నాయో చూస్తామని బొత్స సత్యనారాయణ అన్నారు. సెంట్రల్ జైల్లో ఎంపీ మిథున్ రెడ్డితో బొత్స ములాఖత్.. రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ,మాజీ ఎంపీ వంగా గీత, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా



పరామర్శించారు. కాగా వైసీపీ నేతలు మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, మాజీ మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ. దాడిశెట్టి రాజా, మాజీ ఎంపీలు మార్గాని భరత్ రామ్, చింత అనురాధ,వంగా గీత సెంట్రల్ జైలుకు చేరుకున్నారు.జైలు వద్ద పోలీసు యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేసింది. సుమారు 30 నిమిషాల పాటు బొత్స సత్యనారాయణ, దాడిశెట్టి రాజా, వంగా గీత ఎంపీ మిథున్ రెడ్డితో ములాఖత్ అయ్యారు. అనంతరం జైలు బయటకు వచ్చిన బొత్స్ సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. జైలులో మిథున్ రెడ్డిని కలిసి ఆయన యోగక్షేమాలు తెలుసుకున్నానని తెలిపారు.కుటుంబాన్ని అవమానించాలనే కుట్ర పురితంగా కేసుల్లో ఇరికించారన్నారు. ఇది మంచి సంప్రదాయం కాదని, దీని పరిణామాలు భవిష్యత్తులో చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రిమాండ్ లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డికి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోర్టు స్పష్టంగా చెప్పిందని, అయినా కోర్టు ఆదేశాలను అమలు లేదన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుందా మంటే అది ఆ వ్యక్తులను దహించి వేస్తుందన్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని ఒక ప్రశ్నకు సమాధానంగా బొత్స సత్యనారాయణ తెలిపారు.

## సీపీఐ జనసేవాదళ్ వాలంటీర్ల శిక్షణ...

- 23న ఛలో ఒంగోలు జయప్రదం చేయండి
- సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తుఫానులు, వరదలు, అగ్ని ప్రమాదాలు, భూకంపాలు లాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సందర్భంలో బాధితులకు సేవా కార్యక్రమాలు అందించడం లో మతతత్వ శక్తులకు, విచ్ఛిన్నకర, వేర్పాటు వాదులకు వ్యతిరేకంగా దేశ సమైక్యతా సమగ్రతల పరిరక్షణకు సీపీఐ జనసేవాదళ్ వాలంటీర్లు చేస్తున్న కృషి అభినంద నీయమని సీపీఐ తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అన్నారు. ఈనెల23,24,25 తేదీలలో ఒంగోలులో జరుగనున్న సీపీఐ రాష్ట్ర మహాసభల సందర్భంగా జరిగే ప్రజా ప్రదర్శనల్లో రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతులో పాల్గొనే జనసేవాదళ్ వాలంటీర్ల శిక్షణా శిబిరాన్ని మంగళవారం ఉదయం స్థానిక ఆనందనగర్ పార్క్ వద్ద మధు ప్రారంభించి మాట్లాడారు. దేశంలో మతోన్మాద శక్తులు పెచ్చుమీరి మత సామరస్యానికి విఘాతం కలిగిస్తూ అశాంతిని సృష్టిస్తున్న పరిస్థితుల్లో జనసేవాదళ్ వాలంటీర్లు దేశంలో మతసామరస్య సాధన లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి వాలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. తొలుత సీపీఐ పతాకాన్ని మధు ఆవిష్కరించారు. మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పి లావణ్య,రెడ్డి రమణ, సుబ్బారావు, తాతారావు, కృప, నాగేశ్వరావు, సాయి, సన్ని తదితరులు పాల్గొన్నారు.

## సంచార జాతుల"స్ఫూర్తి" సభను విజయవంతం చేద్దాం.

- జిల్లా బీజేపీ నాయకులు పిలుపు



సంచార జాతుల విముక్తి దినోత్సవం పురస్కరించుకుని ఆగస్టు 30న విజయవాడ లో స్ఫూర్తి కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కాలెపు సత్యసాయిరామ్ ఆధ్వర్యంలో రూరల్ అసెంబ్లీ కో కన్వీనర్ యానాపు ఏసు ,మండలం అధ్యక్షుడు నాగల శివ మరియు బీజేపీ నాయకులు రాజమండ్రి రూరల్ కొంతమూరు నందు నివాసముంటున్న సంచార జాతుల కు సంబంధించిన బేడ,బుడగ,జంగం ( క్షవరాలు అమ్మే వారు) మరియు లంబాడీ ( సెంట్ అమ్మేవారు) కులాల సంఘ పెద్దలను కలిసి స్ఫూర్తి సభకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాలెపు సత్యసాయిరామ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ సంచార జాతుల వారి కోసం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు డి ఎన్ టి కమీషన్ ఏర్పాటు ,సంచార జాతుల కళాకారులకు పద్మశ్రీ అవార్డులు అందించడం వంటి విషయాలు స్థానిక కుల సంఘ పెద్దలకు వివరించి వారిని'స్ఫూర్తి 'సమావేశం కు సాదరంగా ఆహ్వానించడమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బేడ, బుడగ,జంగాల జిల్లా అధ్యక్షుడు వీరంపల్లి ఏసు, బీజేపీ జిల్లా ఐ.టి.సెల్ కన్వీనర్ పడాల హథీరాం, జిల్లా కార్యదర్శిలు స్వామి సూర్యకిరణ్,బండి సత్య ప్రసాద్,మండలం నాయకులు పెద్దపల్లి మణి కుమార్,ఎమ్ ఆనంద్ కుమార్,వి. దుర్గారావు , పొన్నాడ గణేష్ ,జొన్నలగడ్డ సత్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దిపట్ల శివరామకృష్ణ కు కొవ్వూరు ఆర్య వైశ్య సంఘం తరుపున ఘన సత్కారం



**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** ఖాతాదారులకు విశేష సేవలను అందిస్తూ బ్యాంకు ను అభివృద్ధి పథంలో నడిపించడంలో విశిష్ట సేవలను అందించిన కొవ్వూరు కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా కొవ్వూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘన సత్కారాన్ని అందించారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి చేతుల మీదుగా విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకున్న కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణను మంగళవారం కొవ్వూరు ఆర్యవైశ్య సంఘం కలిసి దుస్సాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాలం శ్రీనివాసరావు మాజీ అధ్యక్షులు మట్టే ప్రసాద్ మాజీ కార్యదర్శి కొల్లేపర శ్రీనివాస్, నాగవరపు మహేష్, తదితరులు పాల్గొన్నారు

# మద్దిపట్ల శివరామకృష్ణ కు కొవ్వూరు ఆర్య వైశ్య సంఘం తరుపున ఘన సత్కారం

**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** ఖాతాదారులకు విశేష సేవలను అందిస్తూ బ్యాంకు ను అభివృద్ధి పథంలో నడిపించడంలో విశిష్ట సేవలను అందించిన కొవ్వూరు కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా కొవ్వూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘన సత్కారాన్ని అందించారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి చేతుల మీదుగా విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకున్న కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణను మంగళవారం కొవ్వూరు ఆర్యవైశ్య సంఘం కలిసి దుస్సాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు



# ఎడిటర్ వాయిస్

## భావి భారత్ ఆవిష్కర్త

40 ఏళ్ల వయసులో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ అప్పట్లో చిన్నవయస్కులైన నేతల్లో ఒకరు. అలాగే ఆయన తాత, నెహ్రూ కుటుంబంలో... జవహర్‌లాల్ తొలి ప్రధానిగా బాధ్యతలు చేపట్టేనాటికి వయసు 58 సంవత్సరాలు, ఆయన తల్లి ఇందిరా గాంధీ 1966లో మొదటిసారి ప్రధానమంత్రి అయినప్పుడు ఆమె రాజీవ్ గాంధీ కంటె 8 ఏళ్ళు (48) పెద్ద. రాజీవ్‌గాంధీ 1944లో ఆగస్ట్ 20న ముంబైలో జన్మించారు. భారతదేశం స్వాతంత్ర్యం సాధించే నాటికి ఆయన తాత నెహ్రూ ప్రధానమంత్రి అయ్యేనాటికి రాజీవ్ వయసు కేవలం 3 సంవత్సరాలు మాత్రమే. ఆయన తల్లిదండ్రులు ఇందిరా ఫిరోజ్ లక్నో నుంచి ఢిల్లీకి మకాం మార్చారు. 1984 అక్టోబర్ 31న తల్లి ఇందిరా గాంధీ దారుణ హత్యకు గురైన సమయంలో ప్రధాన మంత్రిగాను, కాంగ్రెస్ అధ్యక్షునిగానూ ఆయన బాధ్యతలు చేపట్టారు. రాజీవ్ డెహ్రాడూన్ లోని వెల్హామ్ ప్రైమరీ స్కూల్ కు కొన్నిరోజులు వెళ్లాడు. తర్వాత రెసిడెన్షియల్ డూన్ స్కూల్ కు మారిపోయాడు. అక్కడే ఆయన అనేకమందితో స్నేహపరిచయాలను పెంచు కున్నారు. అప్పుడే తమ్ముడు సంజయ్ గాంధీ కూడా ఆయనతో కలిశారు. పాఠశాల విద్య పూర్తయిన తర్వాత కేంబ్రిడ్జి ట్రినిటీ కళాశాలలో చేరారు. అయితే రాజీవ్ లండన్ లోని చాలా త్వరగా ఇంపీరియల్ కళాశాలకు మారిపోయారు. అక్కడే మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సు చేశారు. రాజీవ్ కు రాజకీయాల పట్ల పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. ఫిలాసఫీ, రాజకీయాలు లేదా చరిత్ర గురించి పట్టించుకునే వారు కాదు. సైన్సు, ఇంజినీరింగ్ కు సంబంధించిన పుస్తకాలే ఎక్కువగా చదివే వారు. ఇంగ్లండ్ నుండి ఇండియాకు తిరిగి వచ్చాక ఢిల్లీ ఫ్లయింగ్ క్లబ్ ఎంట్రన్స్ పరీక్ష రాసి పాసై కమర్షియల్ పైలెట్ లైసెన్సు తీసుకుని, వెంటనే దేశీయ విమాన సంస్థ ఇండియన్ ఎయిర్ లైన్స్ లో పైలెట్ జీవితం ప్రారంభించారు. రాజీవ్ ఇంగ్లండ్ లోని కేంబ్రిడ్జ్ లో ఉన్న సమయం లోనే ఇంగ్లీష్ చదివే ఇటాలియన్ లేడీ సోనియాతో ఆయనకు పరిచయమై, ప్రేమగా మారి, 1968లో అక్కడే వివాహం చేసుకున్నారు. తర్వాత ఇద్దరు పిల్లలు రాహుల్, ప్రియాంకతో కలిసి వారు ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంట్లో నివాసం ఉండేవారు. 1980లో సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో మరణించడంతో, తన తల్లిని అనేక సవాళ్లు చుట్టుముట్టిన పరిస్థితుల్లో రాజీవ్ రాజకీయాల్లో చేరాల్సిందిగా ఒత్తిడి బాగా పెరిగి, బలవంతంగానే ఉత్తరప్రదేశ్ లోని అమేథీ స్థానానికి పోటీ చేసి, ఉప ఎన్నికల్లో రాజీవ్ గాంధీ ఘన విజయం సాధించారు. 1984లో అక్టోబర్ 31వ తేదీన ప్రధాన మంత్రిగా ఉన్న ఇందిరాగాంధీ దారుణ హత్యకు గురి కావడంతో రాజీవ్ ప్రధానమంత్రిగా, కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించాల్సి వచ్చింది. తల్లి అంత్యక్రియలు పూర్తికాగానే ఆయన లోక్ సభ ఎన్నికలకు వెళ్ళి ఫలితాల్లో అత్యంత ఘన విజయం సాధించారు. అంతకుముందు ఏడు సార్లు జరిగిన ఎన్నికల్లో కంటే రాజీవ్ హయాంలో ఎక్కువ సీట్లను సాధించారు. 508 లోక్ సభ సీట్లకు గాను 401 సీట్లు గెలుచుకున్నారు. ఆలస్యంగా, అయిష్టంగా రాజకీయాల్లో ప్రవేశించి కూడా ఇంత పెద్ద మెజార్టీ సాధించడం విశేషం. రాజీవ్ ప్రధానిగా భావి భారతదేశం ఎలా ఉండాలి అనే యోచించారు. వ్యక్తి తన కులం, పుట్టుక, మతం, రంగు మొదలైన వాటితో సంబంధం లేకుండా అభివృద్ధిని అనుభవించాలని ఆయన కోరుకున్నారు. యువతకు ఓటు హక్కును కల్పించడంలో, రాజ్యాంగంలోని 73వ ఆర్టికల్ ద్వారా స్థానిక సంస్థలకు నేరుగా కేంద్ర నిధులు వచ్చే విధంగా కృషి చేశారు. ఎన్నో ప్రజాహిత, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. 1984, అక్టోబరు 31 న తల్లి దారుణ హత్యకు గురైన తర్వాత ప్రధానమంత్రి అయిన రాజీవ్ 1989, డిసెంబరు 2 న సాధారణ ఎన్నికలలో పరాజయము పొంది, రాజీనామా చేసే వరకు ప్రధాన మంత్రిగా పని చేశారు. రాజీవ్ ప్రధానిగా ఉన్న సమయంలో బోఫోర్స్ కుంభకోణం ఆయన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసింది. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమికి దారితీసింది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# ప్రజాజీవితంలో రేడియో పాత్ర!



రేడియో అనేది మానవ సమాజ చరిత్రలో ఒక విప్లవాత్మక మాధ్యమం. మాట, సంగీతం, వార్త, జ్ఞానం, సంస్కృతి – ఇవన్నీ కేవలం ఒక చిన్న పరికరం ద్వారా కోట్లాది ప్రజలకు చేరవేయగల శక్తి రేడియోకే ఉంది. టెలివిజన్, ఇంటర్నెట్, డిజిటల్ మీడియా విస్తరించినప్పటికీ, రేడియో ప్రత్యేక స్థానం కోల్పోలేదు. అందుకే ప్రతి సంవత్సరం ఆగస్టు 20న జాతీయ రేడియో దినోత్సవం జరుపుకుంటారు. ఈ రోజు రేడియో ప్రయాణాన్ని, ప్రాధాన్యతను, భవిష్యత్తు అవసరాలను మనం గుర్తు చేసుకునే రోజు. రేడియో ఆవిష్కరణకు మూలం 19వ శతాబ్దంలో శాస్త్రీయ పరిశోధనలకే చెందుతుంది. 1895లో ఇటలీకి చెందిన గుల్గెల్మో మార్కోని విజయవంతంగా రేడియో తరంగాలను ప్రయోగించి ప్రపంచ వ్యాప్తంగా కొత్త యుగాన్ని తెరిపించాడు. ఆయనకే "రేడియో పితామహుడు" అనే బిరుదు లభించింది. మొదట సైనిక సమాచార మార్పిడికే ఉపయోగించిన ఈ సాంకేతికత క్రమంగా ప్రజా మాధ్యమంగా పరిణామం చెందింది. 1901లో అట్లాంటిక్ మహాసముద్రం దాటి రేడియో సంకేతాలు ప్రసారం కావడం చరిత్రలో ఒక అద్భుత ఘట్టం. భారతదేశంలో రేడియో ప్రయాణం 1923లో ప్రైవేట్‌గా బాంబేలో ప్రారంభమై, 1927లో బాంబే, కలకత్తాలలో రెగ్యులర్ ప్రసారాలు మొదలయ్యాయి. ఆ తరువాత 1936 జూన్ 8న అధికారికంగా "ఆల్ ఇండియా రేడియో" ఆవిర్భవించింది. 1957లో దీనికి "ఆకాశవాణి" అనే పేరు పెట్టబడింది. నేడు ఆకాశవాణి ప్రపంచంలోనే అతిపెద్ద రేడియో నెట్వర్క్‌లలో ఒకటిగా 470కి పైగా కేంద్రాల ద్వారా 23 భాషల్లో, 146 మాండలికాల్లో ప్రతిరోజూ కోట్లాది శ్రోతలను చేరుకుంటోంది. సుమారు 99.20 శాతం భారత జనాభా రేడియో పరిధిలో ఉందనేది గణాంకాలు చెబుతున్నాయి. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో రేడియో పాత్ర అపారమైనది. 1940లలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జర్మనీలో స్థాపించిన "ఆజాద్ హింద్ రేడియో" ద్వారా దేశభక్తి సందేశాలు ప్రసారం అయ్యాయి. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి నాయకుల ప్రసంగాలు రేడియో ద్వారా ప్రజలకు చేరడం ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది. స్వాతంత్ర్యం అనంతరం దేశ నిర్మాణంలో కూడా రేడియో మార్గదర్శక శక్తిగా పనిచేసింది. వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు, కుటుంబ నియంత్రణ ప్రచారాలు, విద్యా అవగాహన కార్యక్రమాలు, జాతీయ ఏకతా స్ఫూర్తిని పెంచే సంగీత, నాటక, సాంస్కృతిక ప్రసారాలు ప్రజల జీవితాన్ని ప్రభావితం చేశాయి. గ్రామీణ భారత దేశానికి రేడియో ఒక అద్భుత సహాయకుడు. విద్యుత్ లేకున్నా బ్యాటరీల ద్వారా రేడియో వినవచ్చు. చదవలేని వారికి కూడా విని జ్ఞానం పొందే మార్గం ఇది. రైతులు పంటలపై సలహాలు, వాతావరణ సూచనలు, మార్కెట్ ధరల సమాచారం రేడియో ద్వారానే పొందేవారు. విపత్తు పరిస్థితుల్లోనూ రేడియోనే అత్యంత నమ్మదగిన సమాచార వనరుగా నిలుస్తుంది. 2004 సునామీ సమయంలో, 2018 కేరళ వరదల్లో రేడియోనే కోట్ల మందికి ప్రాణాధారంగా నిలిచింది. ఆధునిక కాలంలో రేడియో రూపు మార్చుకున్నప్పటికీ ప్రభావాన్ని కోల్పోలేదు. 1999 తర్వాత ఎఫ్.ఎమ్. రేడియో ప్రవేశించడంతో నగరాలలో యువతకు ఇది ప్రధాన వినోద మాధ్యమమైంది. నేడు మొబైల్ ఫోన్లలో, ఇంటర్నెట్ యాప్‌లలో, ఉపగ్రహ రేడియో రూపంలో రేడియో చేరువైంది. 2025 గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు 3.5 బిలియన్లకు పైగా ప్రజలు రేడియో వింటున్నారు. ఇది రేడియో శాశ్వతతకు సాక్ష్యం. జాతీయ రేడియో దినోత్సవం జరుపుకోవడం వెనుక ఉద్దేశ్యం కేవలం గతాన్ని గుర్తు చేసుకోవడమే కాదు. రేడియో అనేది ఇంకా సజీవంగా, ప్రజల జీవితాల్లో కీలకంగా ఉందని తెలియజేయడమే. ఈ రోజు మనకు గుర్తు చేస్తుంది – సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందినా, రేడియో ఒక మానవీయమైన, సులభమైన, అందరికీ అందుబాటులో ఉన్న మాధ్యమమని. అందువల్ల ఆగస్టు 20న జరుపుకునే జాతీయ రేడియో దినోత్సవం రేడియో వారసత్వాన్ని స్మరించుకోవడమే కాక, డిజిటల్ భవిష్యత్తులో దాని పాత్రను మరింత బలంగా చర్చించే రోజు కూడా. గతాన్ని గౌరవిస్తూ, వర్తమానాన్ని ఆస్వాదిస్తూ, భవిష్యత్తును సాంకేతికంగా మరింత బలోపేతం చేస్తూ రేడియో నిరంతరం జ్ఞానం, వినోదం, అవగాహనను అందిస్తూ మానవ సమాజానికి మార్గదర్శకంగా కొనసాగుతూనే ఉంటుంది.

# దోమకాటు ప్రజారోగ్యానికి చేటు



దోమలు చాలా చిన్నవి. కీటకాల జాతికి చెందిన దోమలు 3 నుంచి 10 మిమీ వరకు పొడవు కలిగిన ఉంటాయి. చిన్నవే కదా అని చిన్న చూపు చూస్తే కాటు వేసి చేటు తెచ్చి పెడతాయి. దోమ కాటు వల్ల ప్రమాదకరమైన మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఎల్లోరా ఫివర్, జీకా వైరస్, ఎన్‌సిఫిలైటిస్, వెస్ట్ నైల్ వైరస్ లాంటి పలు ప్రాణాంతక వ్యాధులు కలుగుతున్నాయి. దేమలు పెరగడానికి అనువైన వాతారణం భారత్‌లో ఉండడంతో దోమ కాటు వల్ల ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతున్నది. ముఖ్యంగా, వానాకాలంలో నీరు నిలువ ఉండడం, పచ్చదనం పెరగడంతో దోమల సంఖ్య పెరగడానికి అనువైన వాతావరణం తోడవడంతో మలేరియా, డెంగ్యూ లాంటి ప్రమాదకర వ్యాధులు సోకడం జరుగుతోంది. పేదరికం, పరిసరాల అపరిశుభ్రత, నిరక్షరాస్యత, అవగాహన లేమి కారణంగా దోమ కాటు సమస్య భారత ప్రజలకు ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా అవతరిస్తున్నది. దోమ కాటు వల్ల మలేరియా వ్యాధి సోకుతుందనే వాస్తవాన్ని బ్రిటీష్ మెడికల్ ఆఫీసర్ డా: రొనాల్డ్ రోస్ అనే శాస్త్రవేత్త 20 ఆగష్టు 1897 రోజు ప్రపంచానికి తెలిపినందున, దాని ప్రాధాన్యానికి గుర్తుగా ప్రతి ఏట 20 ఆగష్టు రోజున ప్రపంచ దేశాలు "ప్రపంచ దోమల దినం" లేదా "వరల్డ్ మస్క్విటో డే" పాటించడం ఆనవాయితీగా మారింది. ఇండియన్ మెడికల్ సర్వీసు ద్వారా సికింద్రాబాదు రెజిమెంట్‌లో వైద్య సేవలు అందిస్తూ, రోనాల్డ రోస్ చేసిన పరిశోధనల్లో దోమల జీవిత చక్రం, దోమ కాటు సంబంధ ప్రయోగాల నిర్వహించి మలేరియా వ్యాధికి కారణం దోమ కాటు మాత్రమే అని రుజువు చేయడం, ప్రపంచానికి 20 ఆగష్టు 1897 రోజున ప్రకటించడం, 1902లో నోబెల్ బహుమతి సహితం పొందడం జరిగింది. దోమల బెడద లేకుండా చూసుకోవడం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, రోగులకు వైద్య సేవలు విస్తరించడం, జాగ్రత్తలు సూచించడం లాంటి విషయాలను ప్రచారం చేయడానికి ప్రపంచ దోమల దినం వేదికలు ఉపయోగపడుతున్నాయి. నివాస పరిసరాల్లో నీటిని నిలువ ఉండకుండా చూసుకోవడం, నిలువ ఉన్న నీటి పాత్రలపై మూతలు పట్టడం, మురికి కాలువల్లో నీటిని ప్రవహించే విధంగా జాగ్రత్త పడడం, నిలువ ఉన్న నీటిలో దోమల గుడ్లను తినగలిగే అంబూచియా లాంటి చేపలు వేయడం, దోమనాశక పెస్టిసైడ్స్ పిచికారి చేయడం, దోమలను తరమడానికి పొగ యంత్రాలను వినియోగించడం, ఇంటిలో దోమ తెరలను వాడడం, దోమలను తరిమే రిపెలెంట్స్‌ను వాడడం, శరీరాన్ని పూర్తిగా వస్త్రాలతో కప్పుకునే విధంగా బట్టలు వేసుకోవడం, రోగ లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించడా లాంటి ప్రచారాలను కలిగించడం తప్పనిసరి అని తెలుసుకోవాలి. దోమ కాటు సమస్య పట్టణాలు, పల్లెల్లో సహితం కనిపిస్తున్నది. దోమలు 3,500 ఉపజాతులుగా మానవాళి ఆరోగ్యాలను హరించే ప్రయత్నాలను చేస్తున్నాయి. దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఎల్లోరా ఫివర్, జీకా వైరస్, ఎన్‌సిఫిలైటిస్, వెస్ట్ నైల్ వైరస్ లాంటి పలు ప్రధానమైన ప్రాణాంతక వ్యాధులు పలు రకాల వ్యాధులు కలుగుతాయి. దోమ కాటు వల్ల సోకుతున్న వ్యాధుల రోగ లక్షణాలుగా తల నొప్పి, శరీర నొప్పులు, కీళ్ల వాపులు, కీళ్ల నొప్పులు, చర్మ దురద, వాంతులు, తీవ్ర చలి జ్వరాలు, చెమట పట్టడం, అలసట, నీరసం, నాడీ సంబంధ లక్షణాలు కలుగుతాయి. 'మస్క్విటో' అనబడే స్పానిష్ పదానికి "లిటిల్ ఫ్లై (చిన్న ఈగ)" అని అర్థం. తన ఆహారంగా మానవ రక్తాన్ని పీల్చుకునే దోమలు పలు రకాల వ్యాధులను కలిగిస్తున్నాయి. ఆడ అనాఫిలిస్ దోమ కాటు వల్ల మలేరియా వ్యాధి సోకుతున్నది. ప్రపంచవ్యాప్తంగా 70 శాతం మలేరియా కేసులు 11 పేద దేశాల్లోనే కనిపిస్తున్నాయి. దోమ కాటు వల్ల మిలియన్ల ప్రజలు రోగాలతో బాధ పడడంతో పాటు అనేకులు మరణించడం కూడా గమనిస్తున్నాం. దోమలను మన దరికి రాకుండా చూసుకోవడం, వ్యక్తిగత–పరిసరాల పరిశుభ్రత పాటించడం, దోమల వ్యాప్తి పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం, అవగాహనను పెంచుకోవడం, ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం, దోమలు పెరగకుండా నిరోధించే చర్యలు చేపట్టడంలో సఫలం అయితే దోమ కాటు వ్యాధి రహిత ప్రపంచం సుసాధ్యం అవుతుంది.

## అతి పెద్ద భూతల జంతువు ఏనుగు

ఇంద్రుడి వాహనంగా ఐరావతమనే ఏనుగు ఉండడం మనకు తెలుసు. గణేషుడి శిరస్సు కూడా గజ రాజుదే. నేటికీ పలు దేవాలయాల్లో ఏనుగులను దేవుళ్ల ఊరేగింపుల్లో వినియోగించడం జరుగుతున్నది. గజ రాజును చూస్తేనే ఏదో తెలియని ప్రశాంతత అనుభవంలోకి వస్తుంది. గజము, హస్తి, కరేణువు, దంతి, మాతంగం, కుంజరం, వారణం, సింధువు అనబడే పలు పేర్లు కూడా ఉన్నాయి. ఆకారంలో పెద్దది, ప్రజాదరణ కలిగినది, ప్రశాంతతను ప్రసాదించేది, నిదానంగా మనుగడ సాగించేది, భూతలంపై ఆకారంలో అతి పెద్దది అయిన ఏనుగు కూడా నేడు మనుగడ సాధించడం ఒక సవాలుగా మారింది. ఏనుగులు గుంపులు గుంపులుగా నివసిస్తాయి. రోజులో అధిక సమయం విశ్రాంతి తీసుకునే ఏనుగులను అధిక ఆహారం తినే జంతువుగానే కాకుండా ఎక్కువ పేడను వేస్తూ ఎరువును అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఒర రోజు దాదాపు 600 పౌండ్ల ఆహారం తిరగలిగానో ఏనుగులు రోజుకు 250 పౌండ్ల పేడను వేస్తాయి. ప్రతి రోజు 200 లీటర్ల వరకు నీటిని తాగుతుంది. ఏనుగుల మనుగడను ప్రధాన అవరోధంగా మానవుడు నిలవడం విచారకరం. టూరిజం, వినోదం, దేవాలయాల్లో సేవల రూపంలో ఏనుగుల ఉనికికే ప్రమాదకరంగా మారుతున్నాడు నవ్య నరుడు. ప్రతి ఏట అక్రమ వేట రూపంలో వేల ఏనుగులను చంపడం కొనసాగుతున్నది. వీరప్పన్ లాంటి సమూహాలు అక్రమ వేటతో ఏనుగులను చంపి వాటి దంతాలను చీకటి బజారులో అధిన ధనానికి అమ్మడం జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 40,000 నుంచి 50,000 వరకు ఏనుగుల జనాభా ఉన్నట్లు అంచనా. ఏనుగులు మూడు జాతులుగా కనిపిస్తున్నాయి. ఆఫ్రికన్ సవన్న, ఆఫ్రికన్ ఫారెస్ట్, ఏసియన్ అను మూడు రకాల ఏనుగులు ఉన్నాయి. ఏనుగుల ఆవాసమైన అడవులను నరికి వేయడం, ఆహార వనరుల కోసం పోరాటం, రాజకీయ అస్థిరత, అక్రమ వేట, సాదు జంతువులుగా వాచి స్వేచ్ఛను హరించడం, మానవుడు – ఏనుగు మధ్య సంఘర్షణ లాఒమటి కారణాలతో గజరాజుల జనాభా క్రమంగా తరుగుతోంది. క్రమంగా ఏనుగుల జనాభా తగ్గుతూ అంతరించే జంతువుల జాబితాలోకి చేరనున్న గజరాజులను కాపాడుకోవడం మన కనీస కర్తవ్యమని నినదించడానికి ప్రతి ఏట 12 ఆగష్టు రోజున "ప్రపంచ ఏనుగు దినం" పాటించడం ఆనవాయితీగా మారింది. ఏనుగులు జీవ వైవిధ్యాన్ని పరిరక్షించే జంతువులుగా సామాన్య ప్రజలకు అవగాహన ఏర్పరచడంతో పాటు వాచి రక్షణకు ఏనుగుల అభయారణ్యాలను నిర్వహించడం తక్షణ అవసరంగా తీసుకోవాలి. ప్రపంచ ఏసియన్ జాతి ఏనుగుల జనాభా 60 శాతం (దాదాపు 27,000) వరకు భారత్‌లోనే ఉన్నాయి.

# అమలాపురంలో బిజెపి విస్తృతస్థాయి సమావేశం





**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ జిల్లా పర్యటన సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం అమలాపురం సత్యనారాయణ విలాస్ లో జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద్, రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి జయ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ మాట్లాడుతూ ర్యాలీ సంబంధించిన పూర్తి కార్యాచరణను మరియు చేయవలసిన కార్యక్రమాలను ఈ సందర్భంగా జిల్లా పెద్దలు, నాయకులకు, మండల అధ్యక్షులకు ఇన్చార్జిలకు ప్రధాన కార్యదర్శులకు మరియు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అడబాల మాట్లాడుతూ ఈ నెల 25 వ తేదీన ఉదయం రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అమలాపురం లో ఉదయం బస్టాండ్ సమీపంలో చాయ్ పే చర్చా కార్యక్రమం అనంతరం శోభా యాత్ర (పాదయాత్ర) గడియార స్తంభం మీదుగా ర్యాలీ కొనసాగుతుంది అని, అనంతరం బీజేపీ జిల్లా నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో దేవానంద్ మాట్లాడుతూ వైసీపీ పార్టీ మీద విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్య విలువలు గురించి మీరా మాట్లాడేది అన్నారు. పులివెందుల లో ఎప్పుడైనా స్వేచ్ఛగా ఎన్నికలు జరిగాయా అన్నారు. కూటమి ప్రభుత్వంలో పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలు సేచ్చగా జరిగాయి. ఓటర్లు భయం లేకుండా వచ్చి ఓట్లు వేశారన్నారు. రాష్ట్రంలో కూటమికి ఆదరణ పెరుగుతుందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సారధ్యం అనే పేరుతో చేస్తున్న పర్యటనల్లో అద్భుత స్పందన వస్తుందన్నారు. పార్టీలకతీతంగా ప్రజలందరూ స్వాగతిస్తున్నారు అన్నారు . రమేష్ నాయుడు మాట్లాడుతూ సారధ్యం కార్యక్రమం ద్వారా సమాజానికి ఉపయోగపడిన వారిని కాబోయే తరాలకు పరిచయం చేసే విధంగా మాధవ్ చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో అమలాపురం లో అద్భుతమైన స్వాగతం పలుకుదాం అని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధికార ప్రతినిధి జయప్రకాశ్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ బాధ్యతలు స్వీకరించాక అన్ని జిల్లాలలో క్షేత్ర స్థాయిలో పర్యటన చేస్తున్నారు. 25 వ తేదీన అమలాపురం లో పర్యటన చేస్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల కలిగే లాభాలు ప్రజలకు అర్థం అయిందని, గత జగన్ నాయకత్వం లో అరాచక పాలన జరిగింది అని, అనంతరం ప్రజలు విసిగిపోయి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. అమరావతి మునిగి పోతుందని అసత్యం ప్రచారం చేశారు. వాస్తవంగా అమరావతి లో ఎక్కడ మునిగిపోయే పరిస్తితి లేదు. ఎన్నో కంపెనీలు పెట్టుబడి పెట్టడానికి సిద్ధం గా ఉన్నాయి. కానీ వైసీపీ నేతలు పెట్టుబడి పెట్టేవారిని భయపెడుతున్నారన్నారు. ఇక్కడ పెట్టుబడి పెడితే నష్టపోతారు అని వారికి చెబుతున్నారని అన్నారు. ప్రజలు వైసీపీ ని తరిమికొట్టే పరిస్థితి ఏర్పడింది. జగన్ జాతీయ జెండా ను కూడా ఎగర వేయలేని పరిస్థితి ఉంది. వాళ్ళ సొంత మీడియా చానళ్ల ద్వారా అసత్య ప్రచారాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, జిల్లా ఇన్చార్జి పొట్లూరి రామ్మోహన్, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్, మాజీ జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు, గుంటూరు జిల్లా ఇంచార్జీ తమనంపూడి రామకృష్ణారెడ్డి, అనకాపల్లి జిల్లా ఇంచార్జీ కర్రి చిట్టిబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, జిల్లా ప్రధాన కార్యదర్శిలు చీకురమెల్లి శ్రీనివాసరావు, సలాది వీరబాబు, కొప్పనాతి దత్తాత్రేయ, అమలాపురం పట్టణ అధ్యక్షులు అయ్యల భాషా, జిల్లా పదాది కారులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం రావులపాలెం



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన రావులపాలెం లో ది ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ప్రెసిడెంట్ గుబ్బల వెంకటరమణ అధ్యక్షతన రావులపాలెం ఫోటోగ్రాఫర్స్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఆహ్లాదకరంగా రావులపాలెం పురవీధుల్లో ర్యాలీ చేపట్టి, బ్లైండ్ మరియు అనాధ పిల్లలకు ఫ్రూట్స్ బిస్కెట్లు పంచి ఊబలంక మదర్ తెరిసా అనాధ ఆశ్రమంలో అనాధలకు భోజనం ఏర్పాటు చేసి, సంఘ సభ్యులకు డ్రా పెట్టి బహుమతులు ప్రధానం చేసి విందు భోజనాలతో కార్యక్రమం జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ మనోజ్ సంఘ గౌరవ అధ్యక్షులు నల్లమిల్లి రామారెడ్డి సంఘ సెక్రటరీ రాగి ఆంజనేయులు మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన వంటెద్దు బాబి జన్మదిన వేడుకలు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** మంగళవారం అమలాపురం వంటెద్దు వారి వీధిలో కేకేసి రాష్ట్ర అధికార ప్రతినిధి, పట్టణ అధ్యక్షుడు వంటెద్దు బాబి జన్మదిన వేడుకలు ఆయన స్వగృహమునందు ఘనంగా జరిగినవి, ఎఐసిసి మె%శీ%బర్ చీకట్ల అబ్బాయి, యార్లగడ్డ రవీంద్ర, పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీను, మండేల బాబి, సాలువా కప్పి పూలమాలవేసి కేక్ కట్ చేయించి బాబీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు సందర్భంగా బాబి వంటెద్దు వారి వీధిలో వేంచేసి ఉన్న శ్రీ గనికమ్మ అమ్మవారి ఆలయానికి మరియు గౌతమి మహర్షి గోశాల అభివృద్ధికి కమిటీలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ అయితా బత్తుల సుభాషిని, రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి ముషిని రామకృష్ణ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుపూడి శ్రీనివాస్, వడ్డీ నాగేశ్వరరావు, సుగ్గ ప్రసాద్, పేరి శర్మ, ఏలేశ్వరపు రాధాకృష్ణ, వస్కా బాబు, పోలిశెట్టి హరిబాబు, బి ఏ జె డబ్ల్యూ రెడ్డి బాబు, రాయుడు రమణ, అప్పన రామకృష్ణ, మొల్లేటి వెంకటేశ్వరరావు, జోగి అర్జున్ రావు, ఈతకోట సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా నశించాయి....

కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైంది...

ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్.



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి ప్రభుత్వం లో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, సాక్షాత్తు ఎమ్మెల్యే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని, కేజీబీవీ ప్రిన్సిపల్ సౌమ్యను వేధింపులకు గురిచేసిన ఆముదాలవలస ఎమ్మెల్యే కోన రవికుమార్ పై మరియు ఆత్మహత్య చేసుకునేలా సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ డిమాండ్ చేశారు. ఆముదాలవలస టీడీపీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ కూన రవికుమార్ వేధింపులు తాళలేక కేజీబీవీ ప్రిన్సిపల్ సౌమ్య ఆత్మహత్యాయత్నం చేసుకుంది.ఎమ్మెల్యే తనను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారంటూ నాలుగు రోజుల నుంచి మీడియా ముందు వాపోతున్న సౌమ్యని ట్రోల్ చేస్తూ నెగెటివ్‌గా టీడీపీ నేతలు సంబంధిత అకౌంట్లలో పోస్టులు పెట్టడం వల్ల మనస్థాపానికి గురై సౌమ్య ఆత్మహత్యాయత్నం చేసుకొని ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్న సౌమ్యకు న్యాయం చేసి, నిందితులకు చట్ట ప్రకారం శిక్ష పడేలా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వైఎస్ఆర్సిపి పార్టీ తరపున సౌమ్యకు న్యాయం జరిగే వరకూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని ఇజ్రాయెల్ హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా నశించాలని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని తెలియజేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడవలసిన బాధ్యత కేంద్రం తీసుకోవాలని ఇజ్రాయెల్ డిమాండ్ చేశారు.

## హెల్మెట్ ధరించడం తప్పనిసరి...

**సి ఐ దొర రాజు...**



**మండపేట మండలం... విశ్వంవాయిస్ న్యూస్..** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రయాణంలో హెల్మెట్ ఒక భాగమే ఉండాలని మండపేట రూరల్ సీఐ పి.దొరరాజు తెలిపారు. ద్వారపూడి జెడ్ మేడపాడు సెంటర్ వద్ద వాహనదారులకు హెల్మెట్ ధరించడం పై అవగాహన సదస్సు నిర్వహించారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల బారిన పడిన ప్రాణాలను కాపాడుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం హెల్మెట్ ధరించకపోవడం వలన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై వి.కిషోర్, రూరల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సోమేశ్వరం,లొల్ల గ్రామాలలో “పొలం పిలుస్తుంది”

**మోతాదుకు మించి యూరియా వాడకంతో వరిలో ఎండాకు తెగులు సంక్రమిస్తుంది**

**వర్షాల ప్రభావంతో మాగుడు ఉధృతి పెరిగే అవకాశాలు ఉన్నాయి**

**మండల వ్యవసాయ అధికారి కెవిఎన్ రమేష్ కుమార్**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** భూసార పరీక్ష ఆధారంగా మండలంలోని ప్రతీ గ్రామ వ్యవసాయ క్షేత్రంలోనూ జింక్ లోపం గుర్తించామని, రైతులు గ్రామంలో గల రైతు సేవా కేంద్రంలో పేరు నమోదు చేయించుకోవడం ద్వారా దాళ్వా పంటకు ప్రభుత్వం ద్వారా రాయితీ లో జింక్ లభిస్తుందని మండల వ్యవసాయ అధికారి కెవిఎన్ రమేష్ కుమార్ తెలిపారు. రాయవరం మండలం, సోమేశ్వరం,లొల్ల గ్రామాలలో రైతులకు ఏర్పాటు చేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా మోతాదుకు మించి యూరియాను వాడటం వలన వరిలో ఎండాకు తెగులు ఉధృతంగా వస్తుందని, కనుక యూరియాను అవసరం మేరకు మాత్రమే మితంగా వాడాలని ఆయన రైతులకు వివరించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల ప్రభావంతో మాగుడు ఉధృతి పెరిగే అవకాశాలు ఉన్నాయని, పొలం గట్లు శుభ్రం చేసుకోవాలని రైతులకు తెలిపారు. వరి పొలంలో తెగుళ్లకు వినియోగించే మందులు అవసరం మేరకు మాత్రమే పిచికారి చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్నదాత సుఖీభవ కు సంబంధించిన పిర్యాదుల నమోదుకు ఈ నెల 20వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉంటుందని, అర్హత కలిగి, పథకం ద్వారా డబ్బులు జమ కాని పంట భూమి కలిగిన వారు రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వరం పి.ఎ.సి.ఎస్ ప్రెసిడెంట్ శాఖా కోటేశ్వరరావు , జనసేన గ్రామ అధ్యక్షుడు శాఖా నాగేంద్ర, లొల్ల గ్రామ సర్పంచ్ చాత్రాతి జానకి రాంబాబు, లొల్ల గ్రామ టిడిపి అధ్యక్షులు యస్. గంగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

# స్మశానం వెనకాల వ్యక్తి అనుమానాస్పద మృతి



**మండపేట మండలం... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట మండల పరిధిలో ద్వారపూడి స్మశానం వాటిక వెనుకాల అనుమానస్పదంగా ఒక వ్యక్తి చెట్టుకి ఉరివేసుకుని మృతి చెందడం జరిగింది. పోలీసువారికి స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు రూరల్ సీఐ పి దొరరాజు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ధర్యాప్తులో మృతుడు మల్లేశ్వరపు వెంకట్రావు వయ్యస్సు సుమారు 35 ఉండొచ్చని గుర్తించామన్నారు. స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందివ్వడంతో వారిచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కేసుగా నమోదు చేసిన సీఐ దొర రాజు, రూరల్ ఎస్సై వి కిషోర్ లు దర్యాప్తు చేపట్టారు. వెంకట్రావుకి పెళ్ళైందని భార్య శ్రావణి కొంతకాలంగా పిల్లలతో కలిసి ఏడిద గ్రామంలో నివసిస్తుందని, కుటుంబ సమస్యలతో పాటు వ్యక్తిగత మరియు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. సమస్యల నేపథ్యంలో మనస్థాపానికి గురై చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడా లేక ఎవరన్నా హత్యచేసి ఆత్మహత్యగా చిత్రికరిస్తున్నారా అనేది పోలీసు వారి ధర్యాప్తులో తేలాల్సి ఉంది. మృతుడు మాచవరం వంతెన దిగువన పళ్ళు దుకాణం నడుపుకుంటూ జీవనం కొనసాగించేవాడు 5 నెలల నుంచి స్థానికంగా కూడా ఉండటంలేదని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మృతుని ప్యాంటు జేబులో లభ్యమైన పాకెట్ బుక్ లో నా చావుకు కారణం నేనే అని రాసి ఉందని, తన బైక్ అయ్యప్ప స్వామి గుడి వద్ద ఉందని కూడా పేర్కొన్నట్లు తెలిపారు. ఆ బైక్ స్వాధీనం చేసుకున్నామన్నారు. మృతుడు వెంకట్రావు చదువుకున్నాడా చిన్న పుస్తకంలో వ్రాసిన వ్రాత తన సొంత దస్తురేనా అనేది పూర్తి స్థాయి ధర్యాప్తులో తెలాల్సి ఉంది. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు, గ్రామ వీఆర్ఓ సమక్షంలో స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కిమ్స్ ఆధ్వర్యంలో హరి మనోవికాస్ కేంద్రంలో

# ఉచిత మెడికల్ క్యాంప్





**అమలాపురం రూరల్ విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 19** కిమ్స్ వారి ఆధ్వర్యంలో అమలాపురం మండలం ఈదరపల్లి పంచాయతీలో ఉన్న హరి మనోవికాస కేంద్రంలో ఈరోజు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. కిమ్స్ డాక్టర్ పి రామకృష్ణ వారి ఆధ్వర్యంలో క్యాంపు జరిగింది ఇందులో భాగంగా చిన్నపిల్లల వైద్యులు చర్మవ్యాధుల చర్మవ్యాధులు ఫిజియోథెరపీ. జనరల్ మెడిసిన్ ఆర్థోపెడిక్ టీం వచ్చి దివ్యాంగుల పిల్లలకు అన్ని రకముల స్పీచ్ ఎం ఆర్ ఆర్తో విభాగాలను పరీక్షించి మందులు ఉచితంగా అందించారు. 55 మంది దివ్యాంగుల పిల్లలకు పరీక్షలు నిర్వహించారు... శస్త్ర చికిత్సలు అవసరమైతే దివ్యాంగుల పిల్లలకు ఉచితంగా కిమ్స్ హాస్పిటల్ ఆపరేషన్ చేస్తారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో హరి మనోవికాస కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ రాజశేఖర్, డైరెక్టర్ ఎస్ రాజ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు..

## దివ్యాంగులపై కక్ష సాధింపు కూటమి ప్రభుత్వానికి తగునా



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** దివ్యాంగులపై కూటమి ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని అఖిలభా రత దివ్యాంగుల హక్కుల వేదిక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల అధ్యక్షులు పలివెల రాజు పేర్కొన్నారు.మంగళవారం రామచంద్రపురంలో మాట్లాడుతూ అనర్హులు ఏరివేత పేరుతో జిల్లావ్యాప్తంగా అర్హులైన దివ్యాంగులను తొలగించిందని ఆరోపించారు.2010 సంవత్సరంలో జారీ చేసిన వైకల్య ధ్రువీకరణ పత్రాల్లో ఉన్న వైకల్య శాతాన్ని తగ్గించడం వెనుక పెద్ద మొత్తంలో పింఛన్లు తొలగించే కుట్ర రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు.దివ్యాంగులపై కక్ష సాధింపు కూటమి ప్రభుత్వానికి తగునా అని ప్రశ్నించారు రానున్న రోజులలో జిల్లాలోని అన్ని వికలాంగుల సంఘాల నాయకులతో చర్చించి భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు. అర్హులైన దివ్యాంగులు పింఛన్లు కోల్పోతే 9912495088 నెంబర్ ను సంప్రదించాలని అయన కోరారు.

## తోటి డ్రైవర్ కు ఆర్థిక సహాయం చేసిన యూనియన్ సభ్యులు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న తోటి డ్రైవర్ కనకాల వెంకటేశ్వరరావు (దొరబాబు) కు మంగళవారం అమలాపురం రథసారథి యూనియన్ కమిటి ప్రెసిడెంట్ వాసంశెట్టి సత్యానందం ఆధ్వర్యంలో చికిత్స నిమిత్తం యూనియన్ సభ్యుల ద్వారా సేకరించిన 7500/- ఏడువేల ఐదువందల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది, అలాగే ముమ్మిడివరం మండలం పల్లవారిపాలెం కు చెందిన చికురుమిల్లీ శ్రీనివాసరావు (డ్రైవర్)తన సొంత ఖర్చు తో 25 కేజీల రైస్ పేకెట్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటి ప్రెసిడెంట్ సత్యానందం అడిగిన వెంటనే స్పందించి సహాయం చేసిన ప్రతి డ్రైవర్ సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమలాపురం రథసారథి యూనియన్ కమిటి వైస్ ప్రెసిడెంట్ దంగేటి దుర్గా ప్రసాద్, సెక్రెటరీ మంద దుర్గారావు, ట్రెజరర్ యర్రా నరసింహ స్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.

## జుజుట్సు మార్షల్ ఆర్ట్స్‌లో జాతీయ రిఫరీ గా పడాల అంజి



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** ఈనెల హైదరాబాదులోని ఉర్దూ మాస్కన్ హాల్ లో 14,15,16,17 తేదీల్లో నాలుగురోజుల పాటు తెలంగాణ జుజుట్సు అసోసియేషన్ వారు నిర్వహించిన నేషనల్ రెఫరీ, కోచ్ సెమినార్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన పడాల అంజి పాల్గొని నేషనల్ రిఫరీ గా ఉత్తీర్ణులు అయ్యారు అలాగే అక్టోబర్ నెలలో ఉత్తరప్రదేశ్ లో నిర్వహించబోయే జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ జుజుట్సు అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ యాసిన్ మరియు ప్రధాన కార్యదర్శి యన్ గురు ప్రభాకరావు అభినందించారు

# పాడి పశువులకు కృత్రిమ గర్భధారణతో రైతులకు ఆర్థిక లాభం

## జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో కే.కాంతారావు వెల్లడి

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రైతులు తమ దైనందిన జీవితంలో కాలానుగుణంగా ఎప్పటికప్పుడు తమ పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ ప్రకియతో పశువుల సంతానోత్పత్తిని పెంచుకోవడం ద్వారా రైతులు ఆర్థికంగా లాభం పొందవచ్చని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ కే.కాంతారావు పేర్కొన్నారు. పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ రైతులకు ఆర్థికంగా లాభదాయకం. కృత్రిమ గర్భధారణ ద్వారా రైతులు అధిక పాల ఉత్పత్తిని ఇచ్చే మంచి జాతి పశువులను ఎంచుకోవచ్చు. తద్వారా వారి ఆదాయాన్ని పెంచుకోవచ్చని ఆయన వివరించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి గ్రామ ప్రభుత్వం పశు వైద్యశాలను ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణ అధికారి కే.కాంతారావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఆస్పత్రి కార్యాలయాన్ని, దస్త్రాలను ఆయన తనిఖీ చేశారు. అంతా పక్కాగా ఉండటం, సిబ్బంది కూడా అందరూ అందుబాటులో ఉండటంతో ఆయన తన సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రి సిబ్బంది, అందుబాటులో ఉన్న స్థానిక రైతులు, మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కృత్రిమ గర్భధారణ వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను ఆయన వెల్లడించారు. కృత్రిమ గర్భధారణ పాడి పరిశ్రమలో ఒక ముఖ్యమైన పద్ధతి. ఎందుకంటే ఇది జన్యుపరంగా ఉన్నతమైన జంతువుల నుండి జన్యువులను (వీర్యాన్ని) ఉపయోగించడానికి వీలు కల్పిస్తుంది. వ్యాధుల వ్యాప్తిని నివారించడానికి, సంతానోత్పత్తి ఖర్చులను తగ్గించడానికి కూడా సహాయపడుతుందని ఆయన వెల్లడించారు. రైతుల ఆదాయాన్ని పెంచడంలో పశుసంవర్ధక రంగం కీలక పాత్ర పోషిస్తుంది.



ముఖ్యంగా పాడి పశువుల పెంపకంలో మేలు జాతి పశువులే అధిక పాలు ఇస్తాయని ఆయన పేర్కొన్నారు. రైతులు ఆర్థికంగా బలోపేతం కావడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు. కృత్రిమ గర్భధారణ కార్యక్రమం ద్వారా పాడిపశువులకు నాణ్యమైన మేలు జాతి పశువుల వీర్యాన్ని తక్కువ ధరలో అందజేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు మేలు జరుగుతుంది గతంలో ఒక్కొక్కటికి రూ. 500 వరకు ఖర్చు అయ్యేది. ఐతే ప్రస్తుతం కేవలం రూ. 150 లకే అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఈ వీర్యంతో పశువులకు కేవలం ఆడ దూడలే పుడతాయి. ఇది మందలో పెరుగుదలకు దారితీస్తుంది. ఈ ఆడ దూడలే భవిష్యత్తు పాడి పశువులు అవుతాయి. రైతులకు పాలు ఉత్పత్తి పెరిగి మంచి ఆదాయం లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరిచే దిశగా పశుసంవర్ధక రంగం ముందంజలో ఉందని, ప్రతి రైతు పశు పోషణలో ఆధునిక పద్ధతులు పాటించాలని సూచించారు. అధిక పాల ఉత్పత్తిని ఇచ్చే జాతి ఎద్దుల వీర్యాన్ని ఉపయోగించడం ద్వారా రైతులు ఎక్కువ పాలు ఉత్పత్తి చేయగలరు. ఇది రైతుల ఆదాయాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. కృత్రిమ గర్భధారణ కోసం ప్రత్యేక సంతానోత్పత్తి ఎద్దును పెంచే అవసరం లేదు. ఇది ఖర్చులను తగ్గిస్తుంది. మరీ ముఖ్యంగా లైంగికంగా సంక్రమించే వ్యాధులు, కృత్రిమ గర్భధారణలో నివారించబడతాయి అన్నారు. కృత్రిమ గర్భధారణ పద్ధతిని ఉపయోగించే టప్పుడు రైతులు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. సరైన సాంకేతికతతో కృత్రిమ గర్భధారణను సరిగ్గా చేయాలి. లేకపోతే అది విఫలం కావచ్చు. మంచి జాతి జంతువుల నుండి సేకరించిన నాణ్యమైన వీర్యాన్ని ఉపయోగించాలని చెప్పారు. ఆడ పశువు వేడిలో ఉన్న సమయ అనుకూలతలోనే కృత్రిమ గర్భధారణ చేయాలి. మొత్తం మీద కృత్రిమ గర్భధారణ అనేది పాడి పశువుల పెంపకంలో రైతులకు ఆర్థికంగా లాభదాయకమైన పద్ధతి. ఇది పాడి పరిశ్రమ అభివృద్ధికి దోహదం చేస్తుంది. కృత్రిమ గర్భధారణ పాడి పశువుల ఆర్థిక ప్రాముఖ్యతను పెంచుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పశు వైద్యశాలల ద్వారా ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని, అన్ని రకాల మేలు జాతి పశువుల వీర్యం సిద్ధంగా ఉన్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పశుగణ అభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ కే.కాంతారావు రైతులకు పిలుపును ఇచ్చారు. ఈ ఆకస్మిక తనిఖీలో స్థానిక పశు వైద్యాధికారి కాకర్ల ప్రసాద్, పశువైద్యశాల సిబ్బంది ఉన్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు వినతి

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** ప్రభుత్వం ఉచిత బస్సు సర్వీసులు ప్రారంభించడంతో ఆటో కార్మికులు జీవనోపాధి కోల్పోతున్న నేపథ్యంలో, తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూను ఆటో కార్మికుల యూనియన్ ప్రతినిధులు మంగళవారం రావులమ్మనగర్‌లోని స్థానిక టిడిపి కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు వినతిపత్రం అందజేశారు.ఆటో కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకునే చర్యలు తీసుకోవాలి. 40 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేయాలి. చదువుకున్న ఆటో కార్మికులకు తగిన ఉద్యోగావకాశాలు కల్పించాలి. ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి తక్కువ వడ్డీ రుణాలు మంజూరు చేయాలి వంటి పలు డిమాండ్లు ఉంచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను. ఉచిత బస్సు సౌకర్యం ప్రకటించినప్పుడే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆటో కార్మికులకు సంవత్సరానికి ?15,000 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అదనంగా, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో 1700 మంది ఆటో కార్మికులకు ఒక్కొక్కరికి 25 కేజీల బియ్యం అందిస్తాం. ప్రతి డ్రైవర్‌కు ఇన్సూరెన్స్ కల్పించేందుకు ప్రీమియం చెల్లిస్తామని అలాగే అర్హులైన వారికి మూడు సెంట్ల ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ రుణంతో గృహనిర్మాణం, ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యత తీసుకుంటాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్.వి.ఎస్. అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, భూపాలపట్నం ప్రసాద్, దేవరపల్లి మూర్తి, బొల్లం రెడ్డి రామకృష్ణ, రాయి సాయి, బద్ది సురేష్, వేములకొండ జోగారావు, పీల మహేష్, గల్లా రాము, యర్రంశెట్టి మణికంఠతో పాటు ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కురసాలకు పితృవియోగం



**కాకినాడ రూరల్ : విశ్వం వాయిస్ న్యూస్.** వైసీపీకి చెందిన మాజీ మంత్రి, కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు తండ్రి సత్యనారాయణ కన్నుమూశారు. మంగళవారం ఒక ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. కురసాల గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడతున్నారు. కురసాల పార్థీవ దేహానికి వైసీపీ నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, బొత్స సత్యనారాయణ, తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, వంగా గీత, తోట నరసింహం, దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, గుడివాడ అమర్నాథ్, మార్గాన భరత్, తోట రాంజీ, అల్లి రాజబాబు, దవులూరి దొరబాబు, జక్కంపూడి రాజా, అనంతబాబు, జమ్మలమడక నాగమణి, జోగి రమేష్, ఎల్లంపల్లి శ్రీనివాస్, ఆదిత్య విద్యాసంస్థల అధినేత నల్లమిల్లి శేషారెడ్డి టీడీపీ నేతలు పిల్లి అనంతలక్ష్మి ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ సత్యనారాయణకు నివాళులు అర్పించారు, కాకినాడ జిల్లాలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కన్నబాబు ఇంటికి వచ్చి సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులర్పించారు.

## మతం ఆధారంగా రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం.

**వికారాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు అన్నారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బీసీల జాబితాలో ముస్లింలను ఎందుకు చేరుస్తున్నారని ప్రశ్నించారు. మంగళవారం వికారాబాద్ జిల్లా బిజెపి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు ఇప్పటికే బీసీ–బీ, బీసీ–ఈ, ఈబీసీ కింద రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాల్లో మాత్రమే ఉండాలి. రాజకీయాల్లో మాత్రం ఇది సరైన పద్ధతి కాదు. మతం ఆధారంగా రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు “కేంద్రం యూరియా ఇవ్వడం లేదు” అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు.రైతుల ఇబ్బందులకు నిజమైన కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం.

# జేవీఆర్ సెంటర్ వద్ద బ్రిడ్జి తప్పనిసరి

నేషనల్ హైవే అథారిటీకి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ డిమాండ్

జేవీఆర్ జంక్షన్ ప్రమాదాలకి బ్లాక్ స్పాట్

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో 16వ నెంబర్ జాతీయ రహదారి గండేపల్లి మండలం మురారి నుండి కిర్లంపూడి మండలం సోమవారం వరకు విస్తరించి ఉందని ఈ రహదారి వల్ల మన ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు రోడ్డు గడచిన కాలంలో 30 వేల ప్రమాదాలు ఆ ప్రమాదాల వల్ల ఐదు వేలకు పైగా ప్రజలు చనిపోతున్నారని , ముఖ్యంగా 2003 వ సంవత్సరంలో నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణంలో గండేపల్లి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఒక వ్యక్తి నిలుపుదల చేసినందు వలన అదే వ్యక్తి కుటుంబం లో తర్వాత కాలంలో అదే చోట 11 మంది రోడ్డు ప్రమాదంలో మరణించారని అన్నారు. ముఖ్యంగా జేవిఆర్ సెంటర్లో రోజు ప్రమాదాలను బారిన పడి అనేక మంది చనిపోతున్నారని కొద్ది రోజుల కిందట బలబద్రపురం గ్రామానికి చెందిన వ్యక్తి కూడా చనిపోవడం జరిగిందని, జేవిఆర్ సెంటర్ దాటిన తర్వాత వే బ్రిడ్జి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి త్వరీత గతిన పూర్తిచేసి, ప్రమాదాలు



నివారించేందుకు నేషనల్ హైవే అథారిటీ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా జగ్గంపేట ప్లే ఓవర్ బ్రిడ్జికి అటు ఇటు ఉన్న సర్వీస్ అప్రోచ్ రోడ్లు డబల్ రోడ్లుగా విస్తరించి ట్రాఫిక్ జామ్ ను తగ్గించాలని అన్నారు. ఈ విషయంపై నేషనల్ హైవే అథారిటీ వారు తక్షణం స్పందించాలని అదేవిధంగా కేంద్రమంత్రి నితిన్ గత్కారి, ముఖ్యమంత్రి చంద్రబాబు కి వినతి పత్రం అందజేస్తామని అదేవిధంగా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, కుంచే తాతాజీ, బద్ది సురేష్, పిలా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షుడు జీనుమణి బాబుకి కమ్మ సంఘం ఘన సన్మానం



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** జగ్గంపేట టిడిపి మండల అధ్యక్షుడిగా నియమితులైన జీనుమణి బాబుకు స్థానికంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. టిటిడి బోర్డు సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సన్నిహితుడిగా గుర్తింపు పొందిన మణిబాబు ఇటీవల పార్టీ మండల అధ్యక్ష పదవిని చేపట్టడంతో పార్టీ శ్రేణులు, స్నేహితులు, అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మంగళవారం జగ్గంపేట నియోజకవర్గ కమ్మ సంఘం ఆధ్వర్యంలో మణిబాబుకు ఘన సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “మండలంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలి. రాబోయే 2029 ఎన్నికల్లో కూటమి విజయం సాధించేందుకు అందరం ఒకటిగా పని చేస్తాం. నన్ను అభినందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు” అని అన్నారు. కార్యక్రమంలో కురుకూరి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఈర్పిన శ్రీను, బొడ్డు గణేష్ రావు, సాయిరాం శ్రీను, కందుల వీరబాబు, కందుల ప్రకాష్, గంగరాజు, దాసరి శ్రీనివాస్, కందుల దుర్గాప్రసాద్, కందుల బుల్లి అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు ప్రభుత్వమే న్యాయం చేయాలి

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమలులోకి తెచ్చిన స్త్రీ శక్తి పథకం ఆటోవాలా జీవన బ్రతుకు తెరువుపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది. దీంతో ఆ వర్గాల్లో కలకలం సృష్టించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన జ్వాలలు మొదలు అయ్యాయి. ఇందులో భాగంగానే కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం పట్టణంలో శ్రీ సాయి దుర్గ భవాని, విజయ దుర్గ భవాని, జై దుర్గా భవాని ఆటో కార్మిక సంఘాలు, యజమానులు, కార్మికులు మంగళవారం వారి నిరసన గళం విప్పారు. ఆందోళన కార్యక్రమం చేపట్టారు. తొలుత ఆటో కార్మికులు అంతా ఏకమై లింగవరం కాలనీ నుండి జనప్రదర్శనగా బయలుదేరి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ల సభ్యులు మీడియాతో మాట్లాడారు. ఇటీవల కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకం వల్ల ఆటో కార్మికులుగా మేం ఆర్థికంగా ఇబ్బందులు గురవుతున్నామని వాపోయారు. మేం ఉన్నత చదువులు చదివినప్పటికీ ఉపాధి, ఉద్యోగాలు, రుణాలు, బ్రతుకు తెరువు కోసం ప్రభుత్వంపై ఆధారపడకుండా మా కాయకష్టం, స్వశక్తితో మా సొంత కాళ్ళపై మేము నిలబడాలని ఆటోలను నడపడం ద్వారా జీవనోపాధి పొందుతున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలకు మేము వ్యతిరేకులము కాదని తెలిపారు. ఇప్పటికైనా ఆటో కార్మికుల



కుటుంబాలు రోడ్డున పడకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల కార్మిక వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కార్యదర్శులతో పాటు కొప్పుల నాగభూషణం, జోగా సత్తిబాబు, కూసి వసంత కుమార్, నీలి నాగేశ్వరరావు, నడికట్ల వెంకన్న, తనకాల శ్రీను, గేసాల ప్రసాద్, పొన్నగంటి కృష్ణ, మాదేపల్లి దొరబాబు, తాతపూడి పెద్ద, దొండపాటి నాగేశ్వరరావు తదితర ఆటో కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత బస్సు పథకం ప్రభావం

ఆటో కార్మికుల ఆవేదన

జగ్గంపేటలో నిరసన ర్యాలీ .. తహసిల్దార్‌కి వినతిపత్రం

**జగ్గంపేట : విశ్వం వాయిస్ న్యూస్** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలుతో జీవనోపాధి దెబ్బతిన్నందున తమ సమస్యలను పరిష్కరించాలని ఆటో కార్మికులు



మంగళవారం నిరసన ర్యాలీ చేపట్టారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం నుంచి పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం చేపట్టి నినాదాలు చేశారు.తరువాత తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆటో కార్మికులు మాట్లాడుతూ గత పదేళ్లుగా ఆటో వృత్తిపైనే ఆధారపడి జీవనోపాధి సాగిస్తున్న తాము ఉచిత బస్సు పథకం వల్ల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం అందించడం అభినందనీయమే కానీ దాని వలన ప్రత్యక్షంగా దెబ్బతిన్న ఆటో కార్మికులకు ఉపశమన మార్గాలు చూపించడం అంతకంటే ముఖ్యమైనదని దీని వలన పేదరిక రేఖకు దిగువన ఉన్న ఆటో కార్మికులుకు రోజువారీగా తమకు దొరికే ఆదాయం కోల్పోతున్నాం అని వారు వాపోయారు.అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూని కలసి తమ వేదనను వివరించనున్నట్లు తెలిపారు.ఈ నిరసనలో జగ్గంపేట, పరిసర గ్రామాల నుండి వచ్చిన వందలాది ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా సేవకుడు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు జన్మదిన వేడుకలు

**కాకినాడ రూరల్: వాయిస్ న్యూస్.** రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గారి జన్మదిన వేడుకలు మంగళవారం ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన తనియుడు శ్రీ సూర్య సానా హాజరయ్యారు. ముందుగా సర్వమత ప్రార్థనలు నిర్వహించి సానా సతీష్ బాబు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సర్వమత పెద్దలు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆశ్రయ జిల్లా వికలాంగుల సమాఖ్యకు చెందిన సుమారు 500 మంది విభిన్న ప్రతిభావంతులకు రేషన్ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఇన్‌ఛార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ, “సానా సతీష్ బాబు జన్మదినాన్ని పేద ప్రజలకు సేవ చేసే విధంగా పలు సేవా కార్యక్రమాలకు అంకితం చేయడం జరిగిందన్నారు.. ఉదయం నుంచే ఆయన అభిమానులు, కార్యకర్తలు వివిధ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టారు” అని తెలిపారు. పేద విద్యార్థులకు నోటుబుక్స్, మహిళలకు కొత్త వస్త్రాలు, రేషన్ కిట్లు, దుప్పట్లు పంపిణీ చేస్తూ ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందజేశారని అన్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, ప్రజలు హాజరై రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కు శుభాకాంక్షలు తెలిపారు. “సానా సతీష్ బాబు నాయకుడిగా కాకుండా ప్రజలకు సేవకుడిగా నిలుస్తున్నారు. జిల్లాలోని సమస్యలను పార్లమెంట్లో గళం వినిపించడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు” అని ఆయన అన్నారు. అనంతరం కార్యాలయం వద్ద భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరిగెళ్ళ శ్రీనివాస్ బున్ని, నులుకుర్తి వెంకటేశ్వరరావు, చింతపల్లి అర్జున్, న్యూటన్ ఆనంద్ పెంకె శ్రీనివాస్ బాబా, వి.య్. దాసు, నెక్కంటి శ్రీనివాస్, చీకట్ల వెంకటేష్, గింజల శ్రీనివాస్, డాక్టర్ చప్పడి వెంకటేశ్వరరావు, ఏటుకూరు నాగమణి, నీలకంఠ,బీజేపీ నాయకులు వై. మాలకొండయ్య, డా. అడ్డాల సత్యనారాయణ, గంజి గోపి, బొబ్బిల గోవిందు, కాకరపల్లి




చలపతిరావు, సీతయ్యదొర , లీల ప్రశాంతి, దేవ్ వెంకన్న,టిడిపి బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర నాయకులు బావిడిపార్టీ శ్రీకృష్ణ, ప్రతిపాడు అధ్యక్షులు హనుమంతు ప్రసాద్, వెంకటరమణ, రామచంద్రపురం అధ్యక్షుడు రామచంద్రరావు,, సంజయ్ నగర్ నుండి రాయుడు దుర్గ ఆధ్వర్యంలో

## కన్నబాబుకి పితృ వియోగం...

ఎమ్మెల్సీ బొత్స, మాజీ ఎంపీ భరత్ సంతాపం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మాజీ మంత్రి, వైసిపి నేత కురసాల కన్నబాబు తండ్రి సత్యనారాయణ మరణం పట్ల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్, శాసనమండలి సభ్యులు బొత్స సత్యనారాయణ, మాజీ ఎంపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్‌రామ్ తీవ్ర సంతాపం తెలిపారు. సెంట్రల్ జైలులో రిమాండ్ లో ఉన్న మిథున్ రెడ్డితో ములాఖత్ అనంతరం కన్నబాబుకి పితృవియోగం కల్గిన విషయం తెల్సి,నేరుగా కన్నబాబు నివాసానికి బొత్స తో పాటు భరత్ తదితరులు చేరుకున్నారు. సత్యనారాయణ భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. కాకినాడ రూరల్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా కురసాల సత్యనారాయణ సేవలందించారని కొనియాడారు. కన్నబాబుకి,ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, వైసిపి నేతలు కూడా అక్కడకు చేరుకొని శ్రద్ధాంజలి ఘటించారు.

## ఫోటో జర్నలిస్ట్ లకు అవార్డులు ప్రధానం చేసిన సోము వీర్రాజు,ప్రెస్ క్లబ్ పెద్దలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సామాజిక స్పృహతో స్పందించి ప్రజా సమస్యల ను ఎత్తిచూపి సమాజ శ్రేయస్సుకు కృషి చేసే వ్యక్తులు ఫోటో జర్నలిస్ట్ లని శాసన మండలి సభ్యుడు సోము వీర్రాజు అన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ అద్దంకి రాజయోనా ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కార్యాలయంలో కార్యక్రమం ఏర్పాటు అయ్యింది.ఈ సందర్భంగా సోము మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది కేవలం చిత్రాలను బంధించే సాధనం మాత్రమే కాదని అది ఒక కళారూపమన్నారు. జ్ఞాపకాలను భద్రపరిచే మార్గంగా అభివర్ణించారు. ప్రపంచాన్ని అర్థం చేసుకునే ఒక శక్తివంతమైన మార్గం అని వివరించారు. అనంతరం సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ జి.వి.వి ప్రసాద్, ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్ట్ ఎస్.బి.రాజేశ్వర రావులను గోదావరి బెస్ట్ ఫోటో జర్నలిస్ట్ అవార్డులతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కార్యదర్శి మండేలా శ్రీరామ్మూర్తి,ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కుడుపూడి పార్థసారధి,పిన్నమనేని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గన్ని ఆరోగ్యం కోసం మృత్యుంజయ హెూమం

- సిద్ధి వినాయక ఆలయంలో అభిమాన నాయకుని కోసం పూజలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నికృష్ణ ఆరోగ్యం కోసం 42వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు మృత్యుంజయ హెూమం, ఆయుష్న హెూమం పూజా కార్యక్రమాలను చేపట్టారు. మంగళవారం ఉదయం శ్రీరామనగర్ లోని శ్రీశ్రీశ్రీ సంకట హర వర సిద్ధి వినాయక ఆలయంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి.పూజా కార్యక్రమాలను వార్డు అధ్యక్షుడు మళ్ల వెంకట్రాజు జరిపించారు.తెలుగుదేశం పార్టీలో సుశిక్షితులైన కార్యకర్తగా, నాయకునిగా పార్టీ విజయాలకు, పటిష్టతకు కృషి చేస్తూ క్రమశిక్షణ కలిగిన గన్ని కృష్ణ ఇటీవల కొంత అస్వస్థతకు గురవ్వడంతో వార్డు కమిటీ మృత్యుంజయ హెూమం- ఆయుష్న హెూమం నిర్వహించారు.పూజా కార్యక్రమాల వద్దకు గన్ని కృష్ణ విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. హెూమం అనంతరం ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాశి నవీన్ కుమార్,రెడ్డి మణి, జక్కంపూడి అర్జున్, వానపల్లి శ్రీనివాస్,సింహాద్రి, అప్పలరాజు,ఆడారి లక్ష్మీనారాయణ, కెవి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ,సింహాద్రి కోటిలింగేశ్వర రావు,వానపల్లి సాయిబాబా, పి.శేఖర్,దొడ్ల బాల,కిర్లంపల్లి శివ,బిజెపి ఆచారి, డి.నాగేంద్ర,బర్నికాని ఉమామహేష్, ఆంధ్ర శ్రీనివాస్, సింహాద్రి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి





- మానవత సంస్థ మెగా ప్లాంటేషన్ డ్రైవ్
- ఎస్ కె వి టి డిగ్రీ కాలేజీలో 90మొక్కలు నాటీన వైనం
- ప్రకృతి బాగుంటేనే మనిషితో సహా జీవరాశుల న్నీ బాగుంటాయి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఎస్.కె.వి.టి డిగ్రీ కాలేజీ ఆవరణలో మానవత సంస్థ ఆధ్వర్యాన మంగళవారం పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్బంగా పర్యావరణ పరిరక్షణ కమిటీ ఛైర్మన్ తాడేపల్లి మోహన్ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం అవసరమన్నారు. ఈవిషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. ప్రపంచంలో మానవుడు జీవించాలంటే ప్రకృతి సహకరించాలని, కానీ ఓజోన్ పొర దెబ్బతిని నేలతల్లి బాధపడుతోందని, తద్వారానే మనందరం ఎంతో ఇబ్బందికి గురవుతున్నామని అన్నారు. ప్లాస్టిక్ మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేస్తోందన్నారు. పర్యావరణం దెబ్బతినడం వలననే నిన్న మొన్నటి వరకు ఓ సూక్ష్మ క్రిమి వలన ప్రపంచం తల్లడిల్లిపోయింద ని మోహన్ రావు అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ బివి తిరుపయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా పచ్చదనానికి మారుపేరైన తమ కళాశాలలో 120మొక్కలు ఉన్నాయని మానవతా సంస్థ వాళ్ళు 20రకాల 90మొక్కలు ఈరోజు నాటారని తెలిపారు. బయట వాతావరణం కంటే ఈ కళాశాలలో 2,3 సెంటీగ్రేడ్ డిగ్రీల ఉష్ణోగ్రత తక్కువ ఉంటుందని, అందుకు కారణం ఇక్కడ మొక్కలు ఉండడమేనని అన్నారు. పర్యావరణం దెబ్బతింటే ఎంతో ప్రమాదమని ఆయన సోదాహరణంగా వివరించారు.ఇలా మొక్కలు నాటడం వలన సముద్ర నీటిమట్టాలు పెరగడం, భూతాపం పెరగడం తగ్గుతుందని అన్నారు. మొక్కలు నాటిన మానవతా సంస్థ వారికీ కృతజ్ఞతలు తెలిపారు. యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ఎక్స్ మేనేజర్, రాజమహేంద్రవరం ప్రెసిడెంట్ బోరుగడ్డ మురళి మాట్లాడుతూ మనం ఈరోజు కృత్రిమ ఆక్సిజన్ తీసుకుంటున్నామని, సహజ సిద్ధమైన ఆక్సిజన్ మొక్కల వలన వస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షమంది సభ్యులు గల మానవతా సంస్థ ఈవేళ మొక్కలు నాటడం అభినందనీయ మన్నారు. మహాకుంభమేళా లో వచ్చిన వ్యర్థాలను అక్కడి కలెక్టర్ తొలగించి, మొక్కలు నాటడం ద్వారా వాతావరణ సమతుల్యం సాధించారని అన్నారు. రాబోయే గోదావరి పుష్కరాలకు కోట్లాదిమంది యాత్రికులు వచ్చే అవకాశం ఉన్నందున ఇక్కడ పర్యావరణాన్ని కాపాడుకోడానికి ఇప్పటినుంచే పెద్దఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. మానవత స్వచ్ఛంద సేవ సంస్థ జిల్లా అధ్యక్షులు కండెపు వెంకట సూర్య నారాయణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ దినం సందర్భంగా మానవతా సంస్థ ఉభయ గోదావరి జిల్లాల సభ్యులు ఇక్కడకు వచ్చి,రాజమండ్రి యూనిట్ తరపున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఒక కన్నీటి బొట్టు అయినా ఆపాలని ఉద్దేశ్యంతో మానవతా సంస్థ స్థాపించామన్నారు. అందులో భాగంగా ఒక మొక్క అయినా బతికిస్తే కనీసం వందమందికి ఉపయోగపడుతుందన్న ఉద్దేశ్యంతో ఇక్కడ 80మొక్కలు నటీనటులు ఆయన తెలిపారు.ఈ మొక్కలన్నిం టీని బతికించుకోవాలని ఆయన కోరారు. జంగారెడ్డి గూడెంకు చెందిన మొక్కలదాత దల్లి రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ ఈరోజు ఎస్ కె వి టి కాలేజీకి 90మొక్కలు నాటడం కోసం మానవతా సంస్థ తరపున ఇచ్చినట్లు తెలిపారు. అంతరించిపోయే జంతు జాబితాలో కొంతకాలానికి మానవుడు కూడా చేరే ప్రమాదం ఉందని, అందుకే పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. వాతావరణం కలుషితంగా మారి,సునామీలు, భూకంపాలు,వంటివి వస్తున్నాయని, మరో పక్క మనుషుల్లో పునరుత్పత్తి శక్తి కూడా తగ్గిపోతోందని ఆయన అన్నారు. మొక్కను పెంచితేనే భూమి మామూలు స్టేజికి రాదని, అందుకే ప్రతిఒక్కరూ మొక్కలు నాటి, పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ మరియు కవి డాక్టర్ పి.వి.బి సంజీవరావు, కవియిత్రి కండేపు సునీత, జిల్లా కన్వీనర్ కే గంగాధర్, రాజమహేంద్రవరం శాఖ చైర్మన్,సి.పి.రెడ్డి, రాజమ హేంద్రవరం కన్వీనర్ కె గాంధీ మాస్టర్, రాజమహేంద్రవరం కార్యదర్శి కె.విశ్వనాథ్, పర్యావరణ సంరక్షణ కమిటీ చైర్మన్ ధర్మరెడ్డి, వైస్ చైర్మన్ ఏ శ్రీనివాసరావు ,జిల్లా వైస్ ప్రెసిడెంట్ కె చంద్రయ్య మాస్టర్ తదితర పెద్దలు,మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్‌టిహెచ్ కేంద్రం పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

ప్రత్యక్ష ప్రసారం, ముఖాముఖి స్క్రీన్ ఏర్పాట్లపై సూచనలు

ముఖ్యమంత్రి వర్చువల్‌గా, మంత్రులు ప్రత్యక్షంగా పాల్గొనే కార్యక్రమం



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం రూరల్ మండలం ధవళేశ్వరం గ్రామపంచాయతి పరిధిలో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్ టి ఐ హెచ్)కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మంగళవారం పరిశీలించారు.ఆగస్టు 20న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వర్చువల్ ద్వారా కేంద్రాన్ని ప్రారంభించనున్న సందర్భంలో జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ లు ప్రత్యక్షంగా హాజరై శిలాఫలకం ఆవిష్కరించి కేంద్రాన్ని ప్రారంభించనున్నా రనీ తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక రూరల్ పరిధిలోని ఆర్ టి ఐ హెచ్ కేంద్రాన్ని కలెక్టర్, ఆనం కళా కేంద్రంలో ఏర్పాట్లను నోడల్ అధికారి జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కార్యక్రమం దృష్ట్యా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం, ముఖాముఖి స్క్రీన్ ఏర్పాట్లు, వేదిక వద్ద భద్రతా చర్యలు, సీటింగ్, స్టేజి నిర్మాణం వంటి అంశాలను క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాజమహేంద్రవరంలో ప్రారంభమవుతున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా కొత్త ఆవిష్కరణలు, పరిశోధనలు, పారిశ్రామిక భాగస్వామ్యాలు, స్టార్టప్‌లకు ఇంక్యుబేషన్ %ఉ% యాక్సిలరేషన్, పెట్టుబడి %ఉ% ఫైనాన్సింగ్ వంటి అనేక అవకాశాలు లభిస్తాయని తెలిపారు.జిల్లాలోని విద్యార్థులు, యువత, పారిశ్రామిక వేత్తలు తమ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా ఈ హబ్ ఉపయోగ పడనుందని పేర్కొన్నారు. విద్యార్థులు, స్టార్టప్‌లు, ఎమ్మెస్ ఎం ఇ లకు నూతన ఆవిష్కరణలకు ప్రేరణ కలిగిస్తుందని తెలిపారు. ఆగస్టు 20న ఆనం కళా కేంద్రంలో జరిగే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి 147 పరిశ్రమలు, 85 స్టార్టప్‌లు, 950 మంది విద్యార్థులు ప్రత్యక్షంగా హాజరవుతారని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్, ఆర్టిహెచ్ నోడల్ అధికారి ఎస్. చిన్న రాముడు శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రం వేదికగా ఏర్పాట్లను సమీక్షించి, సమన్వయ శాఖల అధికారులతో చర్చించి అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారు.

# వికలాంగుల పింఛన్ల పునరుద్ధరణకు కూటమి ప్రభుత్వం కృషి

వైకాపా పాపం.. వికలాంగులకు శాపం

ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గత వైకాపా నిర్వాకం వల్ల వికలాంగుల పింఛన్లు తొలగింపబడ్డాయని, వాటిని పరిశీలించి పునరుద్ధరించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఏపీ శెట్టి బలిజ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అన్నారు.మంగళవారం ఉదయం ఆయన స్థానిక 3వ వార్డు సుబ్బారావు పేటలో 6,7వార్డు సచివాలయ కార్యాలయం లో పింఛను అందని బాధితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం వికలాంగుల పింఛన్ల విషయంలో సజావుగా వ్యవహరించక పోవడం వల్ల నేడు వికలాంగుల పింఛన్లు తొలగింపునకు గురయ్యాయని,ఆ పోకడ వికలాంగులకు శాపంగా మారుతోందని ఆందోళన వ్యక్తం వ్యక్తం చేశారు.
వికలాంగత 40 శాతం కంటే తక్కువగా ఉండడంతో సచివాలయం 6 పరిధిలో 9 మందికివికలాంగ పింఛన్లు నిలిపి వేశారని వివరించారు. వికలాంగత ఉన్న వారిని తిరిగి గుర్తించి సదరం సర్టిఫికెట్లు జారీ చేసే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని,పింఛను తొలగించబడిన వారు అధైర్య పడవద్దని సూచించారు. పింఛన్ల పరిష్కారానికి సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ,నారా లోకేష్ కృషి చేసేందుకు కృత నిశ్చయం తో ఉన్నారని ఆయన భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో టీడీపీ నాయకుడు జక్కంపూడి అర్జున్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కోరుకొండలో ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ మండల ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ సృష్టికర్త లూయిస్ జాక్విస్ మాండ్ డాగురె జన్మదినం సందర్భంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం మండలంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం కోరుకొండ హరే రామ్ నగర్ లో కోరుకొండ మండల ఫోటోగ్రాఫర్స్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఫోటోగ్రఫీ సృష్టికర్త లూయిస్ జాక్విస్ మండ్ డాగురె జన్మదినాన్ని పురస్కరించుకుని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ ప్రతి ఫోటోగ్రాఫర్ ఫోటోగ్రఫీలోని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, యూనియన్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహాయసహకారాలు అందించి,అందరూ ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ సీనియర్ నాయకులు నొక్కి సాదు, సన్నపు వెంకట్, యూనియన్ అధ్యక్షులు కట్టా సూరిబాబు, ఉపాధ్యక్షులు కనకరాజు, సెక్రెటరీ స్వాతి, జాయింట్ సెక్రెటరీ విశ్వేశ్వరరాజు, ట్రెజరర్ ధర్మాజీ, వీర్రాజు, ప్రసాదు, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల పుట్టుక ఆనందానికి ప్రతీక

రఘుదేవపురంలో ఘనంగా మీనా ఊరేగింపు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** నేటి సమాజంలో ఆడపిల్ల పుట్టుకను ఒక భారంగా కాకుండా, ఆనందానికి, గౌరవానికి ప్రతీకగా చూస్తున్నారు. దీనికి నిదర్శనంగా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో మామిడి రామకృష్ణ (రాంబాబు) కుటుంబం, తమ మనవరాలు శ్రియాన రాకను సంప్రదాయబద్ధంగా, అపురూపంగా స్వాగతించారు. వంశపారంపర్యంగా వివాహ వేడుకల్లో పల్లకీ ఊరేగింపులను నిర్వహించే మామిడి కుటుంబం, ఈసారి కొత్త సంప్రదాయానికి తెరలేపారు. తమ ముద్దుల మనవరాలిని ఘనంగా ఇంటికి ఆహ్వానించేందుకు, పెళ్ళి పల్లకీ మాదిరిగా అలంకరించిన మీనాలో ఊరంతా ఊరేగించారు. ఈ అపురూపమైన వేడుకలో బంధువులు, స్నేహితులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఆడపిల్ల పుట్టడం కుటుంబానికి అదృష్టమని, గౌరవమని చాటిచెప్పేలా ఈ మీనా ఊరేగింపు వేడుక జరిగింది. ఆత్మీయత, ఆనందం, సాంప్రదాయం కలగలిసి ఈ వేడుకకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. గతంలో ఆడపిల్ల పుట్టుకను భారం అనుకునే రోజులు పోయి,ఇప్పుడు ఆడపిల్లలు కుటుంబాలకు వెలుగు రేఖలని ఈ సంఘటన రుజువు చేసింది.

## నంగినేడి వారి నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న బత్తుల



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం, రఘుదేవపురం గ్రామంలో ఘనంగా జరిగిన నంగినేడి రాంబాబు నూతన గృహప్రవేశం వేడుకకు ప్రత్యేక ఆహ్వానం మేరకు జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి హాజరయ్యారు. ఈ తరుణంలో నూతన ఇంటిలో అడుగిడి, రాంబాబు కుటుంబం సుఖసంతోషాలతో ముందుకు సాగాలని వెంకటలక్ష్మి నిండు మనసుతో ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి షెటిల్ బ్యాట్మెంటన్ పోటీలకు చిడిపి అక్షయ ఎంపిక



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం చినకొండేపూడి గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థి ని చిడిపి అక్షయ రాష్ట్రస్థాయి షెటిల్ బ్యాట్మెంటన్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా పరిషత్ హై స్కూల్ చినకొండేపూడి వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి తెలిపారు. జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న చిడిపి అక్షయ గొల్లల మామిడాడలో నిర్వహించిన పోటీలో ప్రతిభను కనబర్చి, వచ్చే నెల 12 13 14 తేదీలలో అనంతపురంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రధానో పాధ్యాయుడు, ఉపాధ్యాయులు అక్షయను అభినందించారు.

# బిజెపి అంటేనే(బాబు, జగన్,పవన్)ప్రజలకు ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో స్పష్టత

**బిజెపి,టీడీపీ,జనసేన, వైసిపి జండాలు వేరు కానీ అజెండా ఒక్కటే..**

**సీపీఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ రాజమహేంద్రవరం కమిటీ ఖండన**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక కోసం అధికార, విపక్ష పార్టీలు కసరత్తు ముమ్మరం చేశాయి. శుక్రవారం బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా నివాసంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ సహా సీనియర్ నేతలు సుధీర్ఘంగా చర్చలు జరిపారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థిని బలపరచాలన్న వైసిపి గవర్నర్ నిర్ణయం రాష్ట్ర ప్రజలను వంచనకు గురి చేయడమే.మోడి నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి దేశవ్యాప్తంగా మత కల్లోలాలు సృష్టిస్తూ ప్రజల మధ్యన విష బీజాలు నాటుతున్నది. మన రాష్ట్రాన్ని అంబానీ,అదానీ లాంటి కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నది. సామ్రాజ్య వాదాన్ని పెంచిపోశితున్నది.దేశ చరిత్రలో ఎన్నడూ లేనటువంటి అరాచక శక్తులుగా ఉన్న బిజెపి వయా ఆర్ఎస్ఎస్ ల కొమ్ము కాయటం అంటే వారి అజెండా ను ముందుకు తీసుకెళ్లడమే అవుతున్నది. లౌకికతత్వానికి, మత సామరస్యానికి భంగం కలిగించడమే. బిజెపి, ఎన్డీఏ కూటమి మన రాష్ట్రానికి తీవ్ర హాని చేస్తున్నది.గత పదకొండు సంవత్సరాలుగా విద్రోహ పూరిత విధానాలను అనుసరిస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చీలి 11 సంవత్సరాలు పూర్తి కావొస్తున్న అప్పు లంధ్రప్రదేశ్ రాష్ట్రంగా మార్చేశారు.ప్రత్యేక హెరీదా ఇవ్వలేదు,విభజన హామీలు అమలు జరప లేదు,ఆఖరికి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం చేశారు. వెనుకబడిన జిల్లాలు ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ , అమరావతి మెట్రో,విశాఖ మెట్రో,గిరిజన ,పెట్రోలియం యూనివర్సిటీ, కడప స్టీల్ ప్లాంట్, అమరావతి రాజధాని,పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిస్థాయిలో నిధులు విడుదల చెయ్యక పోవడం చేస్తున్న రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే ఒకరికొకరు పోటీ పడుతూ గొప్పలు చెప్పుకుంటున్న రెండు ప్రధాన పార్టీలు కేంద్రానికి వ్యతిరేకంగా ఒక్క మాట మాట్లాడకుండా పూర్తి స్థాయిలో సరెండర్ అయ్యారు మన హక్కులు కోసం పోరాటం లేదు గళం విప్పడం లేదు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసుకుంటూ పోతున్నా వాటికి రెడ్ కార్పోరేట్ పరుస్తున్నారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మోసం చేస్తు వస్తున్న ఎన్డీఏ కూటమికి కేంద్రం మెడలు వచ్చుతానన్న వైసీపీ పార్టీ మద్దతినిచ్చి బలపరచడం అంటే ఇంత కన్నా నీతిమాలిన పని లేదని 5 కోట్ల రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు. ప్రతిరోజు ప్రజాస్వామ్యం కాపాడుకోవాలని,రాష్ట్ర హక్కుల కోసం ఢిల్లీ వెళ్లి పోరాటం చేయాలని. టిడిపి నాయకత్వంలోని ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా గంభీరమైన ప్రసంగాలు చేస్తున్న వైఎస్ఆర్సిపి అదే బాటలో ప్రయాణం చేస్తూ ఎన్డీఏ కూటమికి చెందిన ఉపరాష్ట్రపతి అభ్యర్థిని బలపర్చటం అంటే రెండు ప్రధాన పార్టీ లు దొంద్వ లక్షణాలు బయట పడుతున్నాయి. దీనిపై రాష్ట్ర ప్రజలకు వైసీపీ సమాధానం చెప్పి 2029 ఎలక్షన్స్ లో పాల్గొనాలి.

# అమలాపురంలో 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు

**ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తా**

**మానవుని జీవితంలో భాగమైన ఫోటోగ్రఫీ**

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**





**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** మానవుని జీవితంలో ఫోటోగ్రఫీ ఒక భాగం అయిందని, ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సుభాష్ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీకి ఆదరణ పెరిగింది అన్నారు. ఫోటోగ్రాఫర్లు అసోసియేషన్ కు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ యూనియన్, బాబు జగ్జీవన్ రాయి కళ్యాణ్ మండపం ఈదరపల్లి కాలవ గట్టు నందు ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు కట్టమూరి కృష్ణ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జగడం ఆనందకరమన్నారు.అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు, జనసేన నాయకులు అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకోనల తాతాజీ ,టిడిపి నాయకులు మెట్ల రమణబాబు, అమ్డా చైర్మన్ సోంబాబు, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి వెంకట జయలక్ష్మి, అమలాపురం మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్ర మణి, టిడిపి నాయకులు దున్నాల దుర్గ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ 186 ఫోటోగ్రాఫర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ డే రోజు అమలాపురం నియోజకవర్గం ఉన్న చేతి వృత్తుల వారికి, ఫోటోగ్రాఫర్స్ సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్స్ గీతా రమణ ఖాజా బాబు, కిమ్స్ శివ , ఉషా కిరణ్ రాజు బొంతు రవికుమార్, ఆల్ఫా కలర్ ల్యాబ్ అధినేత రాజు,ఇమేజ్ టెక్ కలర్ ల్యాబ్ బాలాజీ రాము, అమలాపురం ఫోటోగ్రాఫర్స్ యూనియన్ నూతన కార్యవర్గం చెల్లుబోయిన రమేష్ (బాబి) కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ యల్లమిల్లి శివ కుమార్, ట్రెజరర్ ఉయ్యూరు కోటేశ్వరరావు, గౌరవ సలహాదారులు, దీప్తి మోహన్, గురు, జాయింట్ ప్రెసిడెంట్ మెండు రమేష్, జాయింట్ సెక్రెటరీ శివ కృష్ణ, కమిటీ సభ్యులు, ఫోటోగ్రాఫర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అధిక వర్షాల ముప్పుతో వరి పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలు



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** తీవ్రమైన వర్షాల ధాటికి ముంపునకు గురైన వరి పొలాల విషయంలో తీసుకోవాల్సిన చర్యలను మారుటేరు,ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంకు చెందిన వ్యవసాయ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.గిరిజారాణి, సహ పరిశోధనా సంచాలకులు డాక్టర్ టి.శ్రీనివాస్ లు రైతులకు పలు సూచనలు చేశారని, రాయవరం మండల వ్యవసాయ అధికారి కెవిఎన్ రమేష్ కుమార్ ప్రకటన ద్వారా సోమవారం తెలిపారు. ముఖ్యంగా ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు పల్లపు ప్రాంతాలలో వరి పంట ఊడ్చిన దశ నుండి పిలకలు దశలో ఋుక్కువగా నీటి ముంపుకు గురికావడం జరిగిందని, ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసిన ఎం.టి.యు 1318, స్వర్ణ , సంపద స్వర్ణ, ఎం.టి.యు 1061, ఎం.టి.యు 1064 రకాలు ఐదు రోజుల వరకు ముంపును తట్టుకుంటాయని పంట ఊడ్చిన వెంటనే నీట మునిగి మొక్కలు చనిపోయిన ఎడల మనేదలు వేసుకోవాలని తెలిపారు.

**నారుమడి లేదా ఎద పద్దతిలో విత్తిన పొలం నీట మునిగితే**

నారుమడిలో విత్తనం చల్లిన వెంటనే మూడు కన్నా ఎక్కువ నీట మునిగితే మొలక శాతం గణనీయంగా తగ్గుతుంది. వీలైనంత త్వరగా మడిలో నుండి నీటిని బయటకు తీసి వేసి, పొలం ఆరగట్టాలి. నారుమడి పూర్తిగా దెబ్బతిన్న ఎడల అందుబాటులో ఉన్న స్వల్పకాలిక రకాలతో మరలా తిరిగి విత్తుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. పంట విత్తిన 7 నుండి 30 రోజుల మధ్యలో నారు 5 రోజుల కన్నా ఎక్కువ మునిగితే నారు దెబ్బతినే అవకాశం ఉంటుంది కనుక నీట మునిగిన నారు మడి లో నుండి వీలైనంత తొందరగా నీటిని బయటకు తీసివేసి, తర్వాత 5 సెంట్ల నారుమడి కి 1.0 కిలో యూరియా తో 1.0 కిలో పొటాష్ ను వేసుకోవాలన్నారు. ఈ వాతావరణంలో ఆశించే తెగుళ్ళ నివారణకు లీటరు నీటికి 1.0 గ్రా. కార్బెన్డిజిమ్ లేదా 2.0 గ్రా కార్బెన్డిజిమ్ తో పాటు మాంకోజెబ్ కలిపి పిచికారీ చేసుకోవాలని వివరించారు.

**పిలకల దశలో మునిగితే**

పిలకల దశలో సాధారణ రకాలు 5 రోజుల వరకు ముంపును తట్టుకుంటాయి. కాగా ముంపును తట్టుకునే ఎం.టి.యు 1064, పి.ఎల్.ఎ 1100 వంటి రకాలు వారం రోజుల వరకు నీటి మునకను తట్టుకుంటాయి, అలాగే ఆకులు పైకి కనిపిస్తూ 30 నుండి 40 సెంటీ మీటర్ల నీరు నిలబడే పల్లపు ప్రాంతల్లోని మధ్యస్థ ముంపుని కూడా తట్టుకుంటాయి. అదే ఎం.టి.యు 1232 రకం అయితే 10 నుండి 12 రోజుల పాటు తాత్కాలిక ముంపును కూడా తట్టుకుంటుందన్నారు పిలకలు కట్టే దశలో నీట మునిగిన వరి పొలం త్వరగా పుంజుకోవడానికి, వీలైనంత్త త్వరగా నీటిని తీసివేసి ఎకరానికి 20 కిలోల యూరియా 10%-%15 కిలోల పొటాష్ అదనంగా వేసుకోవాలని వరి రైతులకు సూచించారు.

# దోమల నివారణకు రెండు లక్షల గంబూజియా చేపలు





**అమలాపురం , జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 19:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో దోమల సంతానోత్పత్తి నివారణ చర్యల్లో భాగంగా జిల్లాకు 2 లక్షల గంబుజియా చేప లను మత్స్యశాఖ కేటా యించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈనెల 20వ తేదీన ప్రపంచ దోమల దినోత్సవాన్ని పుర స్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చాం బర్లో వరల్డ్ మస్కిటో డే బ్యానర్ ను ఆవిష్కరించా రు ఆడ ఎలాపిలాస్ దోమ ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుందని కనుగొన్న శాస్త్రవేత్త రోనాల్డ్ రాస్ చిత్ర పటానికి అన్ని పీహెచ్‌సీఎల్ లో ఈ నెల 20వ తేదీన పూల మాలలు అలంకరించి నివాళులర్పిస్తారన్నారు క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా మలేరియా నివారణ పట్ల ప్రజలందరికీ అవగాహ న కలుగజేయాలని ఆయన సూచించారు ఈదరపల్లి గ్రామంలో గంబూజియా చేపల విడుదల కార్యక్రమాన్ని లాంచనంగా డిఎం అండ్ హెచ్ ఓ ప్రారంభించారు .జిల్లాలోని 38 %ూంజ% ల పరిధిలో గల 132 గ్రామాలలోని 289 ఆవా సాలలో 2 లక్షల గంబు జయా- చేప పిల్లలను విడుదల చేయడం జరిగిం దన్నారు దోమల లార్వా లను నియం త్రించడానికి గంబూజియా చేపలను నీటి నిల్వ ఉన్న చోట్ల వదలడం అత్యంత ప్రభావవంతమైన పర్యా వరణ అనుకూల పద్ధతి అన్నారు. వీటిని మస్కిటో ఫిష్ అని కూడా అంటారన్నారు. ఇవి దోమల లార్వాలను, ప్యూపాలను తింటూ దోమల సంతానో త్పత్తిని నిరోధిస్తా యన్నారు. దోమల లార్వా శ్వాస తీసుకోవడా నికి నీటి ఉపరి తలంపైకి వస్తుందనీ. ఆ సమయంలో గంబూజియా చేపలు వాటిని వేగంగా తినేస్తాయ న్నారు. గంబూజియా చేపలు నిల్వ ఉన్న నీటిలో, చెరువులలో, కొలనులలో, కాలువలలో గుంతలలో కూడా సులభంగా జీవించ గలవన్నారు. ఈ చేపలు నీటిలోని ఉష్ణోగ్రత మా ర్పులను కూడా తట్టు కోగలవన్నారు.దోమల వల్ల వచ్చే మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధు లను నివారిం చడంలో ఈ చేపలు చాలా ఉపయోగప డతాయ న్నారు రసాయ నాలతో కూడిన స్ప్రేలు లేదా ఫాగింగ్ కంటే ఇది ఖర్చు తక్కువ పర్యావ రణానికి కూడా మంచిద న్నారు. సహజ జలవనరుల లో కంటే, నీరు బయటకు పోని నిల్వ ఉన్న ప్రదేశాల లో వదలడానికి అనుకూ లమన్నారు ఉదా హరణకు, అలంకరణ కొలనులు, నీటి ట్యాంకులు, నిరుపయోగం గా ఉన్న స్విమ్మింగ్ పూల్స్ లేదా ఇంట్లో చిన్న నీటి తొట్టెలలో వదలాలని. వీటిని నదులు లేదా ప్రవహించే కాలువల్లో వదలకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగో దావరి జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్ నిర్మల కుమారి, ఎఫ్ డి ఓ గోపాలరావు, మలేరియా అధికారి ఎన్ వెంకటేశ్వ రరావు సబ్ యూనిట్ ఆఫీసర్లు రాజకుమార్ రాజబాబు ఆదినారాయణ వెంకటే శ్వరరావు బిషప్ ఎన్ వి రామారావు హెల్త్ అసిస్టెం ట్లు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ లలితా పార్వతి సమేత గోష్పదేశ్వర స్వామి వారి ఆలయం నందు స్వామివారికి సహస్ర ఘటాభిషేకం



**విశ్వం వాయిస్ న్యూస్, కొవ్వూరు** సనాతన సాంప్రదాయాలను కాపాడుకుంటూ సనాతన ఆచారాలను పాటించుటవలన సద్గతులు కలుగుతాయని శాస్త్రాలు ఘోషిస్తున్నాయని అర్చకులు మానేపల్లి సుబ్రహ్మణ్య శాస్త్రి అన్నారు. శ్రావణమాసం ఏకాదశి పర్వదినం ఆరుద్ర నక్షత్రం కావడంతో కొవ్వూరు పట్టణంలోని సంస్కృత పాఠశాల నందు వెంచేసియున్న శ్రీ లలితా పార్వతి సమేత గోష్పదేశ్వర స్వామి వారి ఆలయం నందు స్వామివారికి సహస్ర ఘటాభిషేకాన్ని నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొని శివ మానస సరోవరం కోనేరులోని జలాలతో స్వామివారికి స్వయంగా అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మానేపల్లి సుబ్రహ్మణ్య శాస్త్రి మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి సకాలంలో పంటలు పండి లోకం సుభిక్షంగా ఉండాలని సంకల్పంతో శ్రావణ మాసంలో పరమేశ్వరునికి సహస్ర గటాభిషేకాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. భక్తులు విశేషంగా పాల్గొని భక్తిశ్రద్ధలతో కోనేరు జలాలతో స్వామివారికి అభిషేకం జరిపించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు అన్నారు

## బొడ్డు చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల వివిధ అనారోగ్యాలతో బాధపడుతూ వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేస్తున్న వారికి రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. మంగళవారం కోటి గ్రామంలో అడపా లక్ష్మీపార్వతికి 40వేల రూపాయలు, కనుపూరు గ్రామానికి చెందిన గోసుల లక్ష్మికి 20వేల రూపాయల చెక్కులను వెంకటరమణ చౌదరి చేతులు మీదుగా అందించారు. ఈ సందర్భంగా బాధితులు పలువురు ఎన్డీఏ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కంటే నాగ కేశవరావు, అడపా వీరబాబు, రొంగల శ్రీనివాస్, దూది కాంతారావు, పుప్పాల వెంకటరత్నం, పీతా శ్రీనుబాబు, చిట్టిప్రోలు పద్దరాజు, అన్నం చిన్నారావు, బుద్ధ బాపూజీ, మాధబోయిన అప్పారావు, మాత ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని మదర్ తెరిస్సా హెూమ్ నందు అనాధ బాలలకు అన్నదానం




**విశ్వం వాయిస్ న్యూస్, కొవ్వూరు** గౌడల ఆరాధ్యుడు భారతీయ తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని కొవ్వూరు మండలం వేములూరు గ్రామంలోని చాణిక్య గౌడ సేవా సంఘం యువత ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. తెలుగుదేశం నాయకులు పెరుమాళ్ళ ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈ కార్యక్రమంలో కొవ్వూరు పట్టణంలోని మదర్ తెరిస్సా హెూమ్ నందు అనాధ బాలలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి పళ్ళు పంపిణీ చేశారు. అనంతరం అనాధ బాలలచే బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా కేకును కట్ చేసి అందరికీ అందించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు పెరుమాళ్ళ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా పట్టణంలోని మదర్ తెరిస్సా అనాధ బాలలకు అన్నదాన చేయడం అభినందనీయమని, కుటుంబంలో ఏ శుభకార్యం జరిగిన అనాధ ఆశ్రమాలకు సహాయాన్ని చేయడం యువత బాధ్యతగా తీసుకోవాలన్నారు. వేములూరు చాణిక్య గౌడ సేవా సంఘం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, కోరారు. బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో విజయాన్ని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేములూరు చాణిక్య గౌడ సేవా సంఘం అధ్యక్షులు మారిశెట్టి వరప్రసాద్, ఉపాధ్యక్షులు ద్రాక్షారపు సత్తిబాబు, అత్తిలి వీరన్న, కొనగల అప్పన్న, అత్తిలి త్రిమూర్తులు, కాసాని ఆంజనేయులు, అత్తిలి నాగరాజు, తదితర చాణిక్య గౌడ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్‌పై ఉక్కుపాదం

న్యూఢిల్లీ

భారత్‌లో ఆన్‌లైన్ గేమింగ్‌కు నూకలు చెల్లాయి. నెటిజన్లను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా సర్వనాశనం చేస్తున్న ఈ భూతానికి సమాధి కట్టే దిశగా కేంద్రం కీలక చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా ఆన్‌లైన్ మనీ గేమింగ్ సేవలు అందించే ప్లాట్‌ఫాంలపై అతి త్వరలో నిషేధం విధించనుంది. ఈ మేరకు ఆన్‌లైన్ ప్రమోషన్, నియంత్రణకు ఉద్దేశించిన 'రెగ్యులేషన్, ప్రమోషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్'బిల్లుకు కేంద్ర కేబినెట్ మంగళవారం ఆమోదముద్ర వేసింది. ఆన్‌లైన్ గేమ్ యూజర్లు ఎదుర్కొంటున్న మానసిక ఆరోగ్య సమస్యలను పరిగణనలోకి తీసుకుంటూ ఈ దిశగా కఠిన చర్యలకు ఉపక్రమించింది. ముఖ్యంగా యూజర్లకు నగదు ప్రోత్సాహకాలను ఎరగా వేస్తున్న గేమింగ్ ప్లాట్‌ఫాంలపై ఉక్కుపాదం మోపనుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం చట్టబద్ధమైన ని యంత్రణ సంస్థను ఏర్పాటు చేయనున్నారు. ఒక ఆన్‌లైన్ గేమింగ్ నగదు బెట్టింగ్ పరిధిలోకి వస్తుందా, రాదా అన్నది తేల్చే పూర్తి అధికారాలు దానికి కట్టబెట్టనున్నారు.

"దేశా న్ని పట్టి పీడిస్తున్న నగదు అక్రమ చెలామణీ (మనీ లాండరింగ్), అక్రమ ఆర్థిక లావాదేవీలు, సైబర్ క్రైమ్ వంటి పలు జాఢ్యాలకు ఈ ఆన్‌లైన్ నగదు బెట్టింగ్‌లు ఊతమిస్తున్నట్టు తేలిన నేపథ్యంలో కఠిన చర్యలకు ప్రధాని నరేంద్ర మోదీ పచ్చజెండా ఊపారు. ఈ బిల్లును బుధవారమే పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు"అని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. "ఆన్‌లైన్ బెట్టింగులు పౌరులకు పూడ్చుకోలేని ఆర్థిక నష్టం మిగులుస్తున్నాయి. డిప్రెషన్ల వంటి మానసిక సమస్యలకు లోనై చాలామంది ఆత్మహత్యల దాకా వెళ్తున్నారు"అని గుర్తు చేశాయి.

**బిల్లులోని కీలకాంశాలు...**




రియల్ మనీ ఆన్‌లైన్ గేమింగ్ సంస్థలు, బాధ్యులకు మూడేళ్ల కఠిన జైలు శిక్ష, రూ.కోటి దాకా జరిమానా. పదేపదే ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే ఐదేళ్ల దాకా జైలు శిక్ష పడుతుంది.

వాటిని ప్రచారం చేసే వ్యక్తులు, సంస్థలకు రెండేళ్ల దాకా జైలు, రూ.50 లక్షల దాకా జరిమానా

ఇలాంటి గేమింగ్ సంబంధిత నిధులను ప్రాసెస్ చేయకుండా బ్యాంకులు, ఆర్థిక సంస్థలపై నిషేధం

ఇలాంటి వాటిని ప్రోత్సహించే ప్లాట్‌ఫాంలకు వాణిజ్య ప్రకటనలను కూడా పూర్తిగా నిషేధిస్తారు

నమోదు కాని, అక్రమ గేమింగ్ ప్లాట్‌ఫాంలపై ఉక్కుపాదం మోపుతారు

ఇ%–%స్పోర్ట్స్, క్యాండీ క్రష్ వంటి నైపుణ్యాధారిత ఆన్‌లైన్ గేమ్స్ తదితరాలను ఇతోధికంగా ప్రోత్సహిస్తారు

ఇలాంటి గేమ్స్ ఆడేవారిని మాత్రం శిక్షల పరిధి నుంచి తప్పించారు. వారిని బాధితులుగా పరిగణించాలని నిర్ణయించారు.

**మంత్రివర్గం ఇతర నిర్ణయాలు**

రూ.8,307 కోట్లతో ఆరు వరుసల భువనేశ్వర్ బైపాస్ ప్రాజెక్టుకు, రూ. 1,507 కోట్లతో రాజస్తాన్‌లోని కోటా%–%బుందీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇవి పరిశ్రమకు, వర్తక, విద్యా రంగాలకు ఎంతగా నో ప్రోత్సాహమివ్వడంతో పాటు ఇతోధికంగా ఉపాధి కల్పించే చర్యలంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా కొనియాడారు.

**ఇప్పటికే పలు చర్యలు**

జూదంగా మారిన ఆన్‌లైన్ బెట్టింగ్, గేంబ్లింగ్ ప్లాట్‌ఫాంలను నిషేధించేందుకు మోదీ సర్కారు కొన్నేళ్లుగా కీలక చర్యలు తీసుకుంటూ వస్తోంది...

2022%–%2025 జూన్ నడుమ ఇలాంటి 1,524 ప్లాట్‌ఫాంలను నిషేధించింది.

ప్రస్తుతం ఐటీ చట్టం, 2000, ఐజీఎస్టీ చట్టం ప్రకారం నమోదు కాని, విదేశీ, చట్టాలను ఉల్లంఘించే ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫాంలను నిషేధించేలా మధ్యవర్తి సంస్థలకు సూచించే అధికారం జీఎస్టీ నిఘా విభాగం డీజీ చేతిలో ఉంది.

ఆన్‌లైన్ మనీ గేమింగ్ సప్లయర్లను ఐజీఎస్టీ చట్టం ప్రకారం కేంద్రం నియంత్రిస్తోంది.

ఇలాంటి గేమింగ్ ప్లాట్‌ఫాంలను 2023లో 28 శాతం జీఎస్టీ పరిధిలోకి తెచ్చారు.

వీటిద్వారా గెలుచుకునే నగదు మొత్తాలపై ఆదాయ పన్నును 2025 ఆర్థిక సంవత్సరం నుంచి 30 శాతానికి పెంచారు.

విదేశీ గేమింగ్ ఆపరేటర్లను కూడా భారత చట్టాల పరిధిలోకి తెచ్చారు.

2023 నుంచి అమల్లోకి వచ్చిన భారత న్యాయసంహిత ప్రకారం అనధికారిక బెట్టింగ్‌ను క్రిమినల్ నేరంగా పరిగణిస్తారు. దీనికి ఏడేళ్ల దాకా జైలుశిక్షతో పాటు భారీ జరిమానాలు విధిస్తారు.

# నెహ్రూ వల్ల రెండు సార్లు దేశ విభజన

న్యూఢిల్లీ

దివంగత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ సొంత ప్రతిష్ట పెంచుకోవడానికి దేశ ప్రయోజనాల విషయంలో రాజీపడ్డారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. పాకిస్తాన్‌తో నెహ్రూ కుదుర్చుకున్న సింధూ జలాల ఒప్పందంతో మనకు పూడ్చలేని నష్టం జరిగిందన్నారు. అప్పటి మంత్రివర్గాన్ని గానీ, పార్లమెంట్‌ను గానీ విశ్వాసంలోకి తీసుకోకుండా ఈ ఒప్పందంపై ఆమోదముద్ర వేశారని విమర్శించారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎన్డీఏ ఎంపీలకు మోదీ పిలుపునిచ్చారు. దేశానికి.. ప్రధానంగా రైతన్నలకు నష్టం చేకూర్చేలా నెహ్రూ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నిలిపివేశామని గుర్తుచేశారు. నెహ్రూ నిర్వాకం వల్ల రెండుసార్లు దేశ విభజన జరిగిందన్నారు. ఒకసారి రాడ్‌క్లిఫ్ లైన్‌తో భారత్‌ను విభజించారని, సింధూ నదిని ముక్కలు చేసి దేశాన్ని మరోసారి విభజన తీసుకొచ్చారని ధ్వజమెత్తారు. అధికార ఎన్డీయే తరఫున ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైన సి.పి.రాధాకృష్ణన్‌ను ప్రధాని మోదీ మంగళవారం ఎన్డీయే ఎంపీలకు పరిచయం చేశారు. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ ఆధ్వర్యంలో రాధాకృష్ణన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ ఏం చెప్పారంటే...

**రాద్ధాంతం ఎందుకని దబాయింపు**

"సింధూ నదిలో 80 శాతానికి పైగా నీటిని పాకిస్తాన్‌కే అప్పగించారు. మన రైతులను దగా చేశారు. అప్పటి జనసంఘ్ ఎంపీ అటల్ బిహారీ వాజ్‌పేయి సహా పలువురు పార్లమెంట్ సభ్యులు నెహ్రూ నిర్ణయాన్ని తప్పుపట్టారు. నిరసన వ్యక్తంచేశారు. దీనిపై పార్లమెంట్‌లో రెండు గంటలపాటు చర్చ జరిగింది. కొన్ని బకెట్ల నీరు పోతే రాద్ధాంతం ఎందుకని నెహ్రూ దబాయించారు. పైగా లద్దాఖ్‌లో మన భూభాగాన్ని చైనా ఆక్రమించుకుంటే చూసీచూడనట్లు వదిలేశారు. అక్కడ గడ్డి పరక కూడా పెరగదని వ్యంగ్యంగా మాట్లాడారు. చేసిన పొరపాటును నెహ్రూ



కొన్నిరోజులకు ఒప్పుకున్నారు. సింధూ నది జలాల ఒప్పందం కుదుర్చుకుంటే పాకిస్తాన్‌తో ఇతర సమస్యలు పరిష్కారం అవుతాయని భావించానని, కానీ, అలా జరగలేదని ఒక సహచరుడితో అన్నారు. నెహ్రూ హయాంలో చేసిన తప్పిదాలను సరి చేస్తున్నాం" అని అన్నారు.

**సరిపడా విదేశీ మారకద్రవ్య నిల్వలు**

"ఎస్అండ్‌పీ గ్లోబల్ రేటింగ్స్ సంస్థ ఇండియా క్రెడిట్ రేటింగ్‌ను ఇటీవల అప్‌గ్రేడ్ చేసింది. మన ఆర్థిక వ్యవస్థ ప్రగతికి ఇదొక నిదర్శనం. దీనివల్ల మన దేశానికి మరిన్ని పెట్టుబడులు వస్తాయి. జీఎస్టీలో తదుపరి తరం సంస్కరణలు తీసుకొస్తామని,

**జీఎస్టీ రేట్లను సరళీకృతం చేస్తామంటూ**

ఎర్రకోట నుంచి చేసిన ప్రకటనను స్టాక్‌మార్కెట్ స్వాగతించింది. సెన్సెక్స్ వరుసగా రెండు రోజులు ర్యాలీ చేసింది. మన ఆర్థిక వ్యవస్థ అత్యంత పటిష్టంగా ఉంది. ప్రపంచంలోని అత్యంత రద్దీ ఎయిర్‌పోర్టుల్లో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ కూడా ఉంది. విదేశీ మారకద్రవ్య నిల్వలకు ఢోకా లేదు. సరిపడా నిల్వలు మన దగ్గర ఉన్నాయి" అని అన్నారు.

**రాజకీయాలతో రాధాకృష్ణన్ ఆడుకోలేదు**

"ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్‌ను ఎంపిక చేయడం హర్షణీయం. ఆయన ఎంతో నిరాడంబరంగా జీవిస్తారు. దశాబ్దాలుగా ప్రజాసేవకు అంకితమయ్యారు. క్రీడల్లో ఆయనకు ఎంతో ఆసక్తి ఉన్నప్పటికీ రాజకీయాలతో ఏనాడూ ఆడుకోలేదు. రాధాకృష్ణన్‌తో నాకు నాలుగు దశాబ్దాలుగా అనుబంధం ఉంది. మాకు నల్లజుట్టు ఉన్నప్పటి నుంచి పరస్పరం మంచి పరిచయం ఉంది. ప్రజాసేవ అంటే ఆయనకు అమితమైన అనురక్తి. వివిధ స్థాయిలో ప్రజలకు సేవలందించారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో రాధాకృష్ణన్‌ను గెలిపించాలని అన్ని రాజకీయ పార్టీలకూ విజ్ఞప్తి చేస్తున్నా. ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకుందాం. అందుకు సహకరించాలని ప్రతిపక్షాలను కోరుతున్నా" అని అన్నారు.

# ఒక్కరోజే 30 సెంటీమీటర్ల వాన

ముంబై

ముంబై వరుసగా రెండో రోజూ తడిసిముద్దయింది. మంగళవారం రికార్డు స్థాయిలో 30 సెంటీమీటర్ల వర్షం కురిసింది. దీంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. వర్షాలకు సంబంధించిన వివిధ ఘటనల్లో మొత్తం పది మంది ప్రాణాలు కోల్పోయారు. మిత్తి నదికి వరద పోటెత్తడంతో లోతట్టు ప్రాంతాల్లోని సుమారు 500 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కుండపోత వానల కారణంగా రోడ్డు, రైలు, విమాన సర్వీసులపైనా ప్రభావం తీవ్రంగా పడింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వీధులు నదులను తలపించాయి. వాహనదారులు, ప్రయాణికులు నడుముల్లోతు వరదలోనే ముందుకు సాగాల్సి వచ్చింది. రైలు మార్గాలపై కొన్ని ప్రాంతాల్లో 8 సెంటీమీటర్ల మేర వరద చేరడంతో సెంట్రల్ రైల్వే నడిపే అత్యంత కీలకమైన సబర్బన్ సర్వీసులను రద్దు చేసింది. దీంతో, ప్రయాణికులు ఎక్కడివారక్కడే ఉండిపోయారు. రైళ్లు పట్టాలపైనే నిలిచిపోవడంతో జనం బయటకు దూకి వరద నీళ్లలోనే గమ్యస్థానాలకు కాలినడకన బయలుదేరారు. స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ



కార్యాలయాలు పనిచేయలేదు. బాంబే హైకోర్టు సైతం మధ్యాహ్నం 12.30 గంటల వరకే పనిచేసింది. సెంట్రల్ రైల్వే దూరప్రాంత రైలు సర్వీసులను రీషెడ్యూల్ లేదా రద్దు చేసింది. ఛత్రపతి శివాజీ టెర్మినస్%–%థానే మధ్యలో దాదాపు 8 గంటల తర్వాత రాత్రి 7.30 గంటల సమయంలో రైళ్ల రాకపోకలు ప్రారంభమయ్యాయి. సీఎస్ఎంటీ%–%మన్‌ఖుర్ద్ హార్బర్ లైన్‌లో రైళ్లు మాత్రం నిలిచిపోయాయి. మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటల సమయానికి 253 విమానాల టేకాఫ్, మరో 163 విమానాల ల్యాండింగ్ ఆలస్యమైంది. దృగ్గోచరత సరిగాలేక 8 విమానాలను దారి మళ్లించినట్లు ముంబై ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు.

**నిలిచిన మోనో రైళ్లు**

సుమారు 700 మందితో మంగళవారం సాయంత్రం బయలుదేరిన మోనో రైళ్లు రెండు అర్ధంతరంగా నిలిచిపోవడంతో ప్రయాణికులు హాహాకారాలు చేశారు. మైసూర్ కాలనీ%–%భక్తి పార్క్ స్టేషన్ల మధ్యన ఉండగా 6.15 గంటల వేళ విద్యుత్ సరఫరా లోపంతో అర్ధంతరంగా నిలిచిపోయింది. ఏసీ పనిచేయకపోవడంతో అందులో ఉన్న 582 మంది గంటపాటు ఉక్కిరిబిక్కిరియ్యారు. స్పృహతప్పిన కనీసం 15 మందిని ఆస్పత్రిలో చేర్పించారు. ఫైర్, మున్సిపల్ సిబ్బంది ప్రయాణికులందరినీ సురక్షితంగా ఖాళీ చేయించి, బస్సులో గమ్యస్థానాలకు పంపించారని సీఎం ఫడ్నవీస్ చెప్పారు. వడాలా స్టేషన్‌కు సమీపంలో 200 మంది ప్రయాణికులతో నిలిచిపోయిన మరో మోనోరైలును అధికారులు విజయవంతంగా వెనక్కి తీసుకెళ్లారు. కాగా, వచ్చే 48 గంటలు అత్యంత కీలకమైన సమయమని సీఎం అన్నారు. ముంబై, థానే, రాయ్‌గఢ్, రత్నగిరి, సింధుదుర్గ్ జిల్లాల్లో హై అలెర్ట్ ప్రకటించామని చెప్పారు.

## పత్తి దిగుమతిపై సుంకం రద్దు



న్యూఢిల్లీ

అమెరికా సుంకాల దెబ్బకు కకావికలమైన భారతీయ వస్త్ర పరిశ్రమను కాపాడేందుకు కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. పొడుగు పింజ పత్తిపై 2022లో విధించిన 11 దిగుమతి సుంకాన్ని సెప్టెంబరు 30వరకు నిలిపేసింది. భారత వస్త్ర పరిశ్రమల సమాఖ్య చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం వెలువడింది. మూడేళ్ల క్రితం తన ఆదాయాన్ని పెంచుకొనేందుకు, దేశీయంగా పొడుగు పింజ పత్తిని ప్రోత్సహించేందుకు కేంద్రం ఈ సుంకాన్ని విధించింది. ఇప్పుడు అమెరికాతో సుంకాల వివాదాన్ని పరిష్కరించుకొనే ప్రయత్నాలు కొలిక్కిరాని నేపథ్యంలో దేశీయ వస్త్ర వ్యాపారాన్ని కాపాడుకొనే ప్రయత్నంలో భాగంగా దాన్ని తాత్కాలికంగా నిలిపేసింది. దీనివల్ల ఆస్ట్రేలియా, అమెరికా పత్తి రైతులకు ఊరట లభించనుంది. ఇది భారతీయ వస్త్ర వ్యాపారులకు కూడా శుభవార్తే. వారికి తక్కువ ధరకు నాణ్యమైన అమెరికా పొడుగు పింజ పత్తి లభించనుంది. తక్కువ ధరకు నాణ్యమైన వస్త్రాలు ఉత్పత్తి చేసేందుకు అవకాశం ఏర్పడుతుంది.

## ప్రపంచవ్యాప్తంగా పెద్ద సమస్యగా మారిన అనీమియా



న్యూ డిల్లీ : ప్రపంచవ్యాప్తంగా అనీమియా పెద్ద సమస్యగా మారింది. ప్రత్యేకంగా భారతీయ మహిళల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా కనిపిస్తోంది. నేషనల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సర్వే (ఔఈఊూ–5) 2019?21 నివేదిక ప్రకారం.. 15–49 ఏళ్ల వయస్సున్న భారతీయ మహిళలలో సుమారు 57 శాతం అనీమియాతో బాధపడుతున్నారని తెలుస్తోంది. అంటే ప్రతి 10 మహిళల్లో 6 మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. గర్భిణుల్లో ఈ సంఖ్య సుమారు 52 శాతంగా ఉంది. అదేవి ధంగా 15–19 ఏళ్ల యువతిలోనూ సగటున సగానికిపైగానే ఈ సమస్యతో బాధపడుతున్నట్లుగా గణాంకాలు పేర్కొంటున్నాయి.

అనీమియా అంటే ఏంటీ..?

అనీమియా అంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండటం. హిమోగ్లోబిన్ మన శరీరంలోని ప్రతి భాగానికి ఆక్సిజన్‌ను పంపే ముఖ్యమైన ప్రోటీన్. హిమోగ్లోబిన్ తక్కువగా ఉంటే శరీరం అలసటగా, బలహీనంగా మారుతుంది. పనిలో ఆసక్తి తగ్గిపోతుంది. గర్భిణుల్లో అయితే ఇది గర్భస్రావం, తొందరపుట్టే ప్రమాదం పెరుగుతుంది. ఆరోగ్య నిపుణులు భారతీయ మహిళలలో అనీమియా చాలా సాధారణమై ఉందని, ఇది రోజురోజుకు పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ఐరన్ లోపమేనని పేర్కొంటున్నారు. జీవనశైలిలో వస్తున్న మార్పులు, దురాలవాట్లు, సామాజిక కారణాలు కూడా ఉంటాయని హెచ్చరిస్తున్నారు. సరైన ఆహారం తీసుకోవడం, వైద్యుల సూచనల మేరకు సప్లిమెంట్స్ తీసుకోవడం, అనీమియా గురించి సరైన అవగాహన ఉంటే సమస్యకు అడ్డుకట్ట వేయొచ్చని చెబుతున్నారు.

అనీమియాపై ఉన్న అపోహలు.. వాస్తవాలు..

అనీమియాపై ఉన్న అపోహలను తొలగించాలని వైద్యులు పేర్కొంటున్నారు. చాలామంది అనీమియా ఐరన్ కొరత వల్లే కలుగుతుందని అపోహ ఉన్నది. అయితే, అనీమియా అంటే ఐరన్ శరీరంలో ఐరన్ లెవల్స్ తగ్గిపోవడమేనని చాలామంది అనుకుంటారు. కానీ, ఇది పూర్తిగా నిజం కాదు. అనీమియా అంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండడం. ఐరన్ కొరత అనేది ప్రధాన కారణాల్లో ఒకటి. ఫోలిక్ ఆసిడ్, విటమిన్ ః12 లాంటి పోషకాల కొరత కూడా కారణం అవుతుంది. అదేవిధంగా మలేరియా, తలసేమియా వంటి వ్యాధులూ సైతం అనీమియాకు దారి తీస్తాయి. ఐరన్ కొరత వల్ల ఏర్పడే అనీమియా మొత్తం కేసుల్లో సుమారు 50 శాతమే అని అధ్యయనాలు సూచిస్తున్నాయి.సహారులు కాకపోవడం వల్ల అనీమియా వచ్చే ప్రమాదం ఉంటుందనే అపోహ కూడా ఉంది. మాంసాహారంలో ఐరన్ ఎక్కువగా ఉండడంతో, మాంసాహారం తినని వారంతా తప్పనిసరిగా అనీమియా బారినపడుతుంటారని చాలామందిలో అభిప్రాయం ఉంది. ఇది పూర్తిగా నిజం కాదు. మాంసహారం తింటే ఐరన్ లభిస్తుంది. మాంసం, చేపలు తినని వారిలో లోపం ఖచ్చితంగా ఉంటుందని తరచుగా నమ్ముతారు. ఇందులో సగం మాత్రమే నిజం ఉంది. మాంసాహారం తినడం వల్ల అవసరాలు తీరుతాయి. కానీ శాకాహారులకు రక్తహీనత ఖచ్చితంగా వస్తుందని కాదు. శాకాహారంతోనూ రక్తహీనతను తగ్గించొచ్చు, బజ్రా, రాగి, పప్పులు, సోయా, పచ్చి కూరగాయలు, బెల్లం, నువ్వులు, డ్రై ఫ్రూట్స్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.అలాగే, రక్తంలో హెమోగ్లోబిన్ తక్కువగా ఉండడం వల్లే అనీమియా వస్తుందని మరో అపోహ సైతం ఉంది. ఇదేం పెద్ద సమస్య కాదని భావిస్తుంటారు. దాంతో అనీమియాను చాలా తక్కువగా అంచనా వేస్తుంటారు. కానీ, ఇలాంటి ఆలోచనలు పూర్తిగా తప్పని నిపుణులు పేర్కొంటున్నారు. అనీమియా శరీరంలో అలసట, తలనొప్పి, దృష్టి సమస్య, పనితీరు తగ్గడం తదితర సమస్యలకు కారణమవుతుంది. గర్భిణుల్లో దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. బిడ్డ తక్కువ బరువుతో పుట్టే ప్రమాదం.. ముందస్తుగానే పిల్లలు జన్మించడం, ఇతర సమస్యలు వచ్చే అవకాశాలుంటాయి. అందుకే ఏదైనా స్థాయిలో అనీమియా ఉన్నట్లయితే వెంటనే గుర్తించి చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అనీమియా పెరుగుతున్న ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని, సమాజంలో ఉన్న అపోహలను తొలగించి సరైన ఆహారం, వైద్య సహాయం తీసుకోవడంతో పాటు అవగాహన పెంచుకోవడం వల్ల సమస్య నుంచి బయటపడే అవకాశాలుంటాయని పేర్కొంటున్నారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

# గుడ్డు, పనీర్ దేనిలో ఎక్కువ ప్రోటీన్ ఉంటుంది?





ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటారు. అందుకోసం కొన్ని సార్లు తమ ఆహారపు అలవాట్లను మార్చుకుంటారు. దానితో పాటు కొంతమంది జిమ్‌లో చేరతారు. అయితే జిమ్‌లో వర్కౌట్స్ చేసి వారికి.. మజిల్ గ్రోత్ కావాలన్నా, లేదా బరువు తగ్గాలన్నా.. ప్రతిదానికీ ప్రోటీన్ చాలా అవసరం. ఇందుకోసం చాలా మంది గుడ్డు, పన్నీర్‌ను తీసుకుంటుంటారు. వెజిటేరియన్స్ అయితే పనీర్, నాన్‌వెజ్‌టేరియన్స్ అయితే ఎగ్స్‌ను తీసుకుంటారు. అయితే ఈ రెండింటిలో దేనిలో ఎక్కువ ప్రోటీన్ ఉంటుంది. జిమ్‌కు వెళ్లేవారు లేదా తీవ్రమైన వ్యాయామం చేసేవారు ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తినాల్సి ఉంటుంది. వారు ప్రోటీన్ స్మూతీలు, పనీర్, గుడ్లు తీసుకుంటారు. నాన్-వెజ్‌లో ప్రోటీన్ మంచి పరిమాణంలో లభిస్తుందని చెబుతారు. కానీ కొందరు పనీర్‌లో కూడా చాలా ప్రోటీన్స్ ఉంటాయని అంటారు. దీంతో ప్రజలు తమ ఆహారంలో ఈ రెండింటినీ చేర్చుకుంటారు. అయితే పనీర్, గుడ్డు రెండింటిలో ప్రోటీన్ అధికంగానే ఉంటుంది. దీనితో పాటు, ఈ రెండింటిలోనూ వివిధ రకాల పోషకాలు లభిస్తాయి. ఇవి మన మొత్తం ఆరోగ్యానికి చాలా అవసరం.

గుడ్డు: గుడ్డు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. హెల్త్‌లైన్ ప్రకారం, ఒక పెద్ద ఉడికించిన గుడ్డులో రోజువారీ విలువ ప్రకారం 8 శాతం విటమిన్ ఎ, 6 శాతం ఫోలేట్, 14 శాతం విటమిన్ బి5, 23 శాతం విటమిన్ బి12, 7 శాతం భాస్వరం, 28 శాతం సెలీనియం ఉంటాయి. దీనితో పాటు, ఇందులో 78 కేలరీలు, 6 గ్రాముల ప్రోటీన్, 5 గ్రాముల కొవ్వు ఉంటాయి.

పనీర్: ఇక పనీర్ విషయానికి వస్తే.. పనీర్ కూడా ఆరోగ్యానికి ఒక వరం లాంటిదని హెల్త్‌లైన్ చెబుతోంది. డేలీ వాల్యూ ప్రకారం , అర కప్పు లేదా 113 గ్రాముల తక్కువ కొవ్వులు గల పనీర్‌లో 81 కేలరీలు, 14 గ్రాముల ప్రోటీన్, 3 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. వీటితో పాటు 1 గ్రాము కొవ్వు, విటమిన్ బి12 – 29%, సోడియం, 20 శాతం, సెలీనియం 18.5%, ఫాస్పరస్ 21.5% మరియు కాల్షియం 6% ఉంటాయి. ఈ రెండింటినీ పరిశీలిస్తే, గుడ్లతో పోలిస్తే పనీర్‌లో ఎక్కువ ప్రోటీన్ లభిస్తుంది. మీరు దీన్ని మీకు కావాల్సిన విధంగా వివిధ మార్గాల్లో మీ ఆహారంలో చేర్చుకోవచ్చు. ఎగ్స్‌తో ఉడికించిన గుడ్లు, ఆమ్లెట్, ఎగ్ కర్రీ లేదా ఎగ్ భుర్జీ వంటివి తయారు చేసుకొని తీసుకోవచ్చు. దీనితో పాటు, మీరు గుడ్డు లేదా పనీర్ పరాఠా లేదా శాండ్‌విచ్ కూడా తయారు చేసుకోవచ్చు. పనీర్‌ను కూడా అనేక విధాలుగా ఆహారంలో చేర్చవచ్చు. దీని నుండి శాండ్‌విచ్, సలాడ్, భుర్జీ లేదా కర్రీ తయారు చేయవచ్చు. దీనితో పాటు, పనీర్ నుండి అనేక రుచికరమైన వంటకాలు కూడా తయారు చేసుకొని తినవచ్చు. వీటిని ఎలా తీసుకున్నా మీకు ప్రోటీన్

# ఆయుర్వేదం చెప్పే గోల్డెన్ సీక్రెట్స్





మీ ఆహారంలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా మిమ్మల్ని మీరు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఆయుర్వేదం.. నీరు త్రాగడం నుండి ఆహారం ఎంచుకోవడం.. తినే పద్ధతుల వరకు ప్రతిదీ వివరిస్తుంది. వీటి గురించి తెలుసుకోవడం మంచిదని.. దీని ద్వారా ఆరోగ్యాన్ని మరింత మెరుగుర్చుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు పేర్కొంటున్నారు. నేటి బిజీ జీవితంలో, ప్రజలు తరచుగా తమ ఆహారపు అలవాట్లను విస్మరిస్తారు. ఫలితంగా జీర్ణ సమస్యలు క్రమంగా తీవ్రమైన వ్యాధుల రూపాన్ని సంతరించుకుంటాయి. అటువంటి పరిస్థితిలో ఆయుష్ మంత్రిత్వ శాఖ ఇటీవల ఆయుర్వేదం ఆధారంగా కొన్ని బంగారు నియమాలను పంచుకుంది. ఇందులో పేర్కొన్న చిన్న జీవనశైలి మార్పుల ద్వారా, జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా, మీ మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుచుకోవచ్చు. ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రకారం, ఆయుర్వేదం మనం ఏమి తినాలో చెప్పడమే కాకుండా, ఎలా.. ఎప్పుడు తినాలో కూడా నేర్పుతుంది. తినేటప్పుడు ప్రశాంతమైన వాతావరణం, సానుకూల ఆలోచన, మంచి సహవాసం ఉండటం ముఖ్యం. కోపం, భయం, ఒత్తిడి వంటి ప్రతికూల భావోద్వేగాలు జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. ఆహారాన్ని నెమ్మదిగా నమలడం వల్ల దాని రుచి మెరుగుపడటమే కాకుండా జీర్ణ ఎంజైమ్‌లను కూడా సక్రియం చేస్తుంది. ఇది ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. గ్యాస్, అజీర్ణం వంటి కడుపు సమస్యలను నివారిస్తుంది. ఆయుర్వేదం ప్రకారం.. భోజనం చేస్తున్నప్పుడు గుటకలుగా నీరు త్రాగడం ప్రయోజనకరం.. కానీ భోజనం ముగిసిన వెంటనే నీరు త్రాగడం వల్ల జీర్ణక్రియకు ఆటంకం కలుగుతుంది. జీర్ణక్రియ ప్రక్రియ సరిగ్గా జరగాలంటే భోజనం తర్వాత 40 నుండి 45 నిమిషాల తర్వాత నీరు త్రాగాలి. ఆయుర్వేదం ఆహారం తాజాగా, కాలానుగుణంగా ఉండాలని నొక్కి చెబుతుంది. ఆహారాన్ని ఎంచుకునేటప్పుడు శరీర స్వభావాన్ని కూడా గుర్తుంచుకోవడం ముఖ్యం. దీనితో పాటు, రాత్రి భోజనం తేలికగా ఉండాలి.. త్వరగా తినాలి. తద్వారా నిద్రపోయే ముందు శరీరం జీర్ణం కావడానికి తగినంత సమయం లభిస్తుంది.

# జామపండ్లు ఆరోగ్యానికి మంచివే




ఉష్ణమండల ప్రాంతాల్లో జామ అధికంగా కనిపంచే చెట్టు. జామ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. కానీ కొన్ని ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు దీనిని తినడం మేలు కంటే కీడే అధికం చేస్తుందని హెచ్చరిస్తున్నారు. ఇలాంటి వారు పొరబాటున జామ పండ్లు తింటే మలబద్ధకం, అలెర్జీలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. జామతో అసిడిటీ లేదా యాసిడ్ రిఫ్లక్స్ వస్తాయి. జామపండు కొద్దిగా ఆమ్ల లక్షణాలను కలిగి ఉంటుంది. కాబట్టి దీనిని అధికంగా తీసుకుంటే అసిడిటీ పెరుగుతుంది. అందుకే గుండెల్లో మంటతో బాధపడేవారు జామపండు తినకూడదు. జామ గింజలను సరిగ్గా నమలకుండా తింటే, అవి జీర్ణం కావడం కష్టమవుతుంది. దీంతో మలబద్ధకం సమస్య మరింత తీవ్రమవుతుంది. ఇప్పటికే జీర్ణ సమస్యలు ఉన్నవారు జామ పండ్లు పరిమితంగా తీసుకోవడం మంచిది. విత్తనాలను తొలగించకుండా వీరు అస్సలు తినకూడదు. జామకాయలో అధిక ఫైబర్ కంటెంట్ ఉబ్బరం, గ్యాస్, వికారం వంటి సమస్యలను కలిగిస్తుంది. దీనిని ఇరిటబుల్ బవెల్ సింట్రోమ్ అంటారు. జామ గింజలు చిన్నవిగా ఉన్నా ఒక్కోసారి దీని విత్తనాలు ప్రేగులలో చిక్కుకుపోతాయి. ఇది డైవర్టికులిటిస్ రోగులకు ప్రమాదకరం. జామపండు మీడియం గ్లైసెమిక్ పండు అయినప్పటికీ డయాబెటిస్ రోగులు దీనిని తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. కొంతమంది రోగులు తమ ఆహారంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ఇబ్బంది పడుతుంటారు. అలాంటి వారు ఈ పండు పరిమితం తీసుకోవడం లేదంటే పూర్తిగా మానేయడం మంచిది.

# మీకు కోపం అధికంగా వస్తుందా?



ప్రస్తుత కాలంలో ప్రతి భవనంలోనూ లిఫ్ట్ వ్యవస్థలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో అధిక మంది మెట్లు ఎక్కడం మానేస్తున్నారు. మెట్లు ఎక్కడం లేదా దిగడం వల్ల సమయాన్ని వృధా చేయకూడదని చాలా మంది అనుకుంటారు. అందుకే అంతస్తు నుంచి మరొక అంతస్తుకు నిమిషాల్లో తీసుకెళ్లగల లిఫ్ట్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే ఇలాంటి షార్ట్‌కట్‌లు ఎల్లప్పుడూ మంచిది కాదనే విషయం ఎప్పటికీ మర్చిపోకూడదు. ఎందుకంటే వ్యాయామం చేయడానికి సమయం లేనివారికి, జిమ్ సౌకర్యాలు లేనివారికి ఈ మెట్లు ఎక్కడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది కష్టంగా అనిపించినప్పటికీ తద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. కాబట్టి మెట్లు ఎక్కడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? మెట్లు ఎక్కడం కూడా ఒక వ్యాయామం. ఇది రోజువారీ కార్యకలాపాలలో ఒక భాగం చేసుకోవడం మంచిది. మెట్లుఎక్కడం అలవాటు చేసుకోవడం ఆరోగ్యానికి మంచిదని ఆరోగ్య నిపుణులు కూడా అంటున్నారు. అధిక బరువు ఉన్నవారు కొన్ని రోజుల్లోనే బరువు తగ్గడానికి ఈ అభ్యాసం చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఇది శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. ఇటీవలి అధ్యయనాలు కూడా మెట్లు ఎక్కడం కేలరీలను బర్న్ చేయడంలో, బరువు తగ్గడంలో సహాయపడుతుందని వెల్లడించాయి. మెట్లు ఎక్కడం అనే సులభమైన వ్యాయామంతో కాళ్ళ కండరాలు బలపడతాయి. క్రమం తప్పకుండా మెట్లు ఎక్కడం వల్ల కండరాల బలహీనత నివారించబడుతుంది. అంతేకాదు, మెట్లు ఎక్కడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇది ఎముకల ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తుంది. ఇద కీళ్ల ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. మెట్లు ఎక్కడం అనేది శరీరంలోని కొవ్వును కరిగించడానికి సహాయపడే గొప్ప వ్యాయామం. క్రమం తప్పకుండా చేస్తే ఇది త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాదు, మెట్లు ఎక్కడం అనేది ఓర్పును పెంచే ఏరోబిక్ వ్యాయామం కూడా.క్రమం తప్పకుండా సాధన చేస్తే మీ ఓర్పు రెట్టింపు అవుతుంది. నడక వంటి కార్యకలాపాల కంటే మెట్లు ఎక్కడం వల్ల ఎక్కువ కేలరీలు ఖర్చవుతాయని పరిశోధకులు నిరూపించారు. మెట్లు ఎక్కడం వల్ల నిమిషానికి 8 నుంచి 11 కేలరీలు ఖర్చవుతాయి. వారానికి ఐదు రోజులు దాదాపు 30 నిమిషాలు మెట్లు ఎక్కడం వల్ల బరువు తగ్గవచ్చని నిపుణులు అంటున్నారు.

# ఈ అలవాట్లతో డయాబెటిస్‌కు గుడ్ బై



మన శరీరంలో బ్లడ్ షుగర్ స్థాయిలు కంట్రోల్‌లో ఉండటం ఆరోగ్యానికి చాలా అవసరం. ఇవి పెరిగితే డయాబెటిస్‌తో పాటు గుండె, కిడ్నీ, కళ్ల సమస్యలు కూడా రావచ్చు. కానీ సరైన ఆహారం, వ్యాయామం, జీవనశైలిని పాటించడం ద్వారా చక్కెర స్థాయిలను సహజంగానే తగ్గించుకోవచ్చు. మన శరీరంలో గ్లూకోజ్ స్థాయిలు కంట్రోల్ లో ఉండటం చాలా ముఖ్యం. ఇవి పెరిగిపోతే డయాబెటిస్ లాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఒకప్పుడు ఈ జబ్బు ఎక్కువగా వృద్ధులలోనే కనిపించేది. కానీ ఇప్పుడు వయసుతో సంబంధం లేకుండా అందరిలోనూ వస్తోంది. డయాబెటిస్ వల్ల గుండె, కిడ్నీ, కళ్ళు లాంటి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. అయితే మనం రోజువారీ జీవితంలో కొన్ని అలవాట్లు పాటిస్తే బ్లడ్ షుగర్‌ను సహజంగా అదుపు చేసుకోవచ్చు. ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారం చక్కెరను అదుపులో ఉంచడానికి చాలా సహాయపడుతుంది. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచి, ఆహారం నుండి చక్కెర రక్తంలో త్వరగా చేరకుండా చూస్తుంది. కాబట్టి కూరగాయలు, పండ్లు, పప్పులు, తృణధాన్యాలు ఎక్కువగా తినడం మంచిది. అలాగే చక్కెర, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు (తెల్ల బియ్యం, స్వీట్లు, తెల్ల రొట్టె) తగ్గించాలి. టీ, కాఫీలో చక్కెర తక్కువగా వాడాలి.రోజువారీ వ్యాయామం శరీర బరువును అదుపులో ఉంచడమే కాకుండా.. ఇన్సులిన్ సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు సహజంగానే తగ్గుతాయి. నడక, జాగింగ్, ఈత, సైక్లింగ్ లాంటి వ్యాయామాలు చాలా మంచివి. అలాగే సరిపడినంత నిద్ర కూడా చాలా ముఖ్యం. ఒత్తిడి పెరిగితే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. ఎందుకంటే ఒత్తిడి సమయంలో కార్టిసాల్, గ్లూకాగాన్ అనే హార్మోన్లు ఎక్కువగా విడుదల అవుతాయి. ఇవి బ్లడ్ షుగర్‌ను పెంచుతాయి. కాబట్టి యోగా, ధ్యానం, వ్యాయామం లాంటివి ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. రోజంతా సరిపడా నీరు తాగడం వల్ల శరీరంలో ఉన్న ఎక్కువ చక్కెర మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతుంది. పరిశోధనల ప్రకారం.. ఎక్కువ నీరు తాగే వారికి బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరిగే ప్రమాదం తక్కువగా ఉంటుంది. ఈ సూచనలు మీ బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను అదుపు చేయడంలో సహాయపడతాయి. అయితే ఇప్పటికే డయాబెటిస్ ఉన్నవారు తప్పనిసరిగా డాక్టర్ సలహాతో పాటు వీటిని పాటించాలి.

# బిజినెస్ వాయిస్

## గృహ రుణాలపై ఎస్బీఐ బాదుడు




దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) గృహ రుణాలపై వడ్డీ రేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే నూతన రుణ గ్రహీతలపై మాత్రమే 25 బేసిస్ పాయింట్లు (పావు శాతం) పెంచుతున్నట్లు శనివారం వెల్లడించింది. సవరించిన వడ్డీరేట్లు ఆగస్టు 1 నుంచే అమల్లోకి వచ్చినట్లు వెల్లడించింది. ముఖ్యంగా సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్న ఖాతాదారులపై ఇది ఎక్కువ ప్రభావం చూపనుందని తెలిపింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా వడ్డీ రేట్లను పెంచింది. ఇతర బ్యాంక్‌లు కూడా ఇదే బాటలో నిర్ణయం తీసుకొవచ్చని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కాల వ్యవధిని బట్టి ఉండనుంది. ఇప్పటివరకు ఎస్బీఐ గృహ రుణ రేట్లు 7.50 శాతం నుంచి 8.45శాతంగా ఉండగా.. తాజా పెంపునతో ఇది 7.50శాతం నుంచి 8.70 శాతానికి పెరిగింది. సిబిల్ స్కోరు తక్కువగా ఉండేవారికి ఇకపై అధిక వడ్డీ రేట్లను చెలించాల్సి ఉంటుంది."సిబిల్ స్కోరు, ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు ఆధారంగా విధించే వడ్డీరేట్లలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్పులు చేసింది. గృహ రుణాలపై మార్జిన్ పెంచుకునేందుకే వడ్డీరేట్లను పెంచాం. ఈ పెంపు కేవలం కొత్త కస్టమర్లకు మాత్రమే. ఇప్పటికే తీసుకున్న గృహరుణాలకు ఇది వర్తించదు" అని ఎస్బీఐ వర్గాలు స్పష్టం చేశాయి. యూనియన్ బ్యాంక్ రుణ రేట్లు గతంలో 7.35శాతం ప్రారంభం కాగా.. ఇప్పుడు దాన్ని 10 బేసిస్ పాయింట్లు పెంచి 7.45 శాతానికి చేర్చింది. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రెపో రేటును 5.5 శాతానికి తగ్గించింది. అయినప్పటికీ బ్యాంక్‌లు వడ్డీ రేట్లను పెంచడం ఆర్థిక వ్యవస్థలో బలహీనత సంకేతాలను స్పష్టం చేస్తోన్నాయి.

## ఎల్ఐసీ పాలసీదారులకు సువర్ణావకాశం..!




వైద్య, ఆరోగ్య అవసరాలపై ఎటువంటి రాయితీ ఉండదని కంపెనీ తన ప్రకటనలో తెలిపింది. ప్రీమియం చెల్లింపు కాలంలో గడువు ముగిసిన, పాలసీ వ్యవధి పూర్తి కాని పాలసీలను ఈ ప్రచారంలో తిరిగి ప్రారంభించవచ్చు. దేశంలోనే అతిపెద్ద బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఒక పెద్ద ప్రకటన చేసింది. ప్రభుత్వ రంగ ఎల్ఐసి నిలిపివేసిన వ్యక్తిగత బీమా పాలసీని తిరిగి ప్రారంభించాలని ఒక ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలిపింది. ఈ ప్రత్యేక ప్రచారం ఒక నెల పాటు నిర్వహించనుంది. నిలిపివేసిన బీమా పాలసీని తిరిగి ప్రారంభించాలని కోరుతూ ఆగస్టు 18న ఓ ప్రచారాన్ని ప్రారంభించింది ఎల్ఐసీ. ఈ ప్రచార కార్యక్రమం 2025 సెప్టెంబర్ 17 వరకు కొనసాగుతుంది. దీని పాలసీని తిరిగి ప్రారంభించడానికి ఆలస్య రుసుములో ఆకర్షణీయమైన డిస్కౌంట్లు అందించనుంది. ఈ పథకం కింద అన్ని నాన్-లింక్డ్ అంటే టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ పథకాలకు ఆలస్య రుసుములపై 30 శాతం వరకు తగ్గింపు ఇస్తున్నట్లు ఎల్ఐసి ఒక ప్రకటనలో తెలిపింది. పునరుద్ధరణకు అర్హత ఉంటే గరిష్ఠంగా రూ. 5000 వరకు ఉంటుంది. అదే సమయంలో మైక్రో ఇన్సూరెన్స్ పాలసీ (తక్కువ ఆదాయ కుటుంబం లేదా వ్యక్తికి బీమా పాలసీ) కోసం ఆలస్య రుసుములపై 100 శాతం తగ్గింపు ఇస్తున్నారు. ఈ ప్రత్యేక పునరుద్ధరణ ప్రచారం కింద పాలసీ నిబంధనలు, షరతులు నెరవేరితే మొదటి చెల్లించని ప్రీమియం తేదీ నుండి 5 సంవత్సరాలలోపు పాలసీని ప్రారంభించవచ్చు.

# కేంద్రం సంచలన నిర్ణయం!

భారతదేశంలో ఎసి అమ్మకాలు ఇప్పటికీ చాలా తక్కువగా ఉందని, ప్రపంచ ప్రమాణాలతో పోలిస్తే కేవలం 9-10 శాతం మాత్రమే ఉందని గోద్రేజ్ అప్లయెన్సెస్ బిజినెస్ హెడ్ కమల్ నంది అన్నారు. తక్కువ జీఎస్టీ వల్ల ఏసీలు మరింత సరసమైనవిగా మారతాయి. జీఎస్టీ వ్యవస్థలో సంస్కరణల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం 28 శాతం జిఎస్‌టి స్లాబ్ నుండి ఎయిర్ కండిషనర్లు తొలగించి 18 శాతం జిఎస్‌టి స్లాబ్‌లోకి తీసుకురావాలని ప్రతిపాదించింది. ప్రభుత్వ ఈ ప్రతిపాదనతో గృహోపకరణాలను తయారు చేసే కంపెనీలు రాబోయే పండుగల సమయంలో మంచి అమ్మకాలను ఆశిస్తున్నాయి. జీఎస్టీ సంస్కరణ అమలు తర్వాత వివిధ మోడళ్లను బట్టి ఏసీల ధరలు రూ.1500 నుండి రూ.2500 వరకు తగ్గుతాయి. ప్రభుత్వం ఇటీవల ఆదాయపు పన్నును తగ్గించడం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును సవరించిన తర్వాత ధరలలో ఈ తగ్గింపు జరగబోతోంది. ఈ నిర్ణయం తర్వాత ఏసీలకు ప్రాముఖ్యత పెంచడమే కాకుండా 'ప్రీమియం ఎసి'లకు డిమాండ్‌ను పెరుగుతుంది. ఇక్కడ ప్రజలు ఖర్చు ప్రయోజనాల కారణంగా తక్కువ విద్యుత్తును వినియోగించే మోడళ్లను కొనుగోలు చేస్తారు. దీనితో పాటు 32 అంగుళాల కంటే ఎక్కువ పరిమాణంలో ఉన్న టీవీలపై జీఎస్టీ స్లాబ్‌ను ప్రస్తుత 28 శాతం నుండి 18 శాతానికి తగ్గించడంలో టీవీలు చౌకగా మారనున్నాయి. దీనిని గొప్ప నిర్ణయంగా అభివర్ణిస్తూ.. బ్లూ స్టార్ మేనేజింగ్ డైరెక్టర్ బి. త్యాగరాజన్ ప్రభుత్వం ఈ మార్పులను త్వరగా అమలు చేయాలని కోరారు. ఎందుకంటే ప్రజలు ఇప్పుడు రూమ్ ఎయిర్ కండిషనర్లు కొనుగోలు చేసే ముందు నిర్ణయం అమలు కోసం వేచి చూస్తున్నారు. ఇప్పుడు ఆగస్టులో ఎవరూ ఎసి కొనరు, వారు సెప్టెంబర్ లేదా అక్టోబర్ 1 వరకు వేచి ఉంటారని త్యాగరాజన్ అన్నారు. పానాసోనిక్ లైఫ్






సొల్యూషన్స్ ఇండియా చైర్మన్ మనీష్ శర్మ మాట్లాడుతూ.. ఇంధన సామర్థ్యం గల ఉత్పత్తులపై పరిశ్రమ దాదాపు 12 శాతం జీఎస్టీ, మిగిలిన ఉత్పత్తులపై 18 శాతం జీఎస్టీని ఆశిస్తున్నట్లు తెలిపారు. అయితే ఏసీలు, ఇతర ఉపకరణాలపై జిఎస్‌టి ని 28 నుండి 18 శాతానికి తగ్గించిన పరిస్థితిలో మార్కెట్‌లో ధరలు నేరుగా 6-7 శాతం తగ్గుతాయి. ఎందుకంటే సాధారణంగా జీఎస్టీ బేస్ ధరపై విధించనున్నారు. అందుకే ఇది అపూర్వమైనది అని ఆయన అన్నారు. దీని వలన మోడల్‌ను బట్టి తుది వినియోగదారునికి ఎసి ధర రూ.1,500 నుండి రూ.2,500 వరకు తగ్గుతుందని శర్మ అన్నారు. అదేవిధంగా భారతదేశంలో ఎసిఅమ్మకాలు ఇప్పటికీ చాలా తక్కువగా ఉందని, ప్రపంచ ప్రమాణాలతో పోలిస్తే కేవలం 9-10 శాతం మాత్రమే ఉందని గోద్రేజ్ అప్లయెన్సెస్ బిజినెస్ హెడ్ కమల్ నంది అన్నారు. తక్కువ జీఎస్టీ వల్ల ఏసీలు మరింత సరసమైనవిగా మారతాయి. అనేక కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. సూపర్ ప్లాస్ట్రోనిక్స్ సీఈఓ అవనీత్ సింగ్ మార్వా మాట్లాడుతూ.. 32 అంగుళాల కంటే పెద్ద స్మార్ట్ టీవీలపై జీఎస్టీ తగ్గించడం వల్ల అమ్మకాలు 20 శాతం పెరుగుతాయని అన్నారు.

# తయారీకి అధిక టారిఫ్‌ల ముప్పు

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన అధిక టారిఫ్‌లు భారత తయారీ రంగానికి ముప్పుగా మారాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారత ఉత్పత్తులపై 50 శాతం సుంకాలు దేశ ఎగుమతి రంగాన్ని సంక్షోభంలోకి నెట్టనున్నాయని తెలిపారు. ముఖ్యంగా చిన్న తరహా వ్యాపారాలు తీవ్ర సవాళ్లను ఎదుర్కోనున్నాయి. అధిక టారిఫ్‌లతో మేక్ ఇన్ ఇండియా ద్వారా భారత్‌ను తయారీ కేంద్రంగా మార్చాలనే కేంద్ర లక్ష్యం నీరుగారనుందని పరిశ్రమ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. యూఎస్ చర్యలు తయారీకి పెద్ద ఎదురుదెబ్బగా మారనున్నాయని హెచ్చరికలు వస్తోన్నాయి. అధిక టారిఫ్‌లు ముఖ్యంగా దేశంలోని వస్త్ర రంగంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని, అమెరికాకు ఎగుమతి చేస్తోన్న సుమారు 4 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.35వేల కోట్లు) విలువైన దుస్తులు ప్రమాదంలో పడ్డాయని అప్పారెల్ ఎక్స్‌పోర్ట్ అండ్ ఎగుమతుల ప్రమోషన్ కౌన్సిల్ (ఏఈపీసీ) సెక్రెటరీ జనరల్ మిథిలేశ్వర్ ఠాకూర్ ఆందోళన



వ్యక్తం చేశారు. 'అమెరికా గతంలో విధించిన 25 శాతం టారిఫ్‌కు అదనంగా 25 శాతం అదనపు సుంకాలను మోపింది. దీనివల్ల భారత దుస్తుల ఎగుమతులు అమెరికా మార్కెట్‌లో పోటీతత్వాన్ని కోల్పోతాయి. అమెరికాకు దుస్తుల ఎగుమతుల్లో భారత్ 33 శాతం వాటాను కలిగి ఉంది. టెక్స్‌టైల్ రంగానికి యూఎస్ అతిపెద్ద మార్కెట్‌లలో ఒకటి. ఈ టారిఫ్‌ల వల్ల 80 శాతం సాధారణ దుస్తుల ఉత్పత్తులు దాదాపు 4 బిలియన్ డాలర్ల విలువ చేస్తాయి. టారిఫ్‌లతో ఇవి తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంది. సుంకాల పెరుగుదల ఎగుమతిదారులను భారీ ఆర్థిక ఒత్తిడికి గురి చేస్తాయి. ఫలితంగా ఆర్డర్‌లు రద్దు, ఆలస్యం, ఆర్థిక నష్టాలు ఎదురవుతున్నాయి." అని ఠాకూర్ పేర్కొన్నారు. ఎఇపిసి వివరణ ప్రకారం.. భారత్‌పై అమెరికా మోపిన అధిక టారిఫ్‌ల వల్ల కనీసం బంగ్లాదేశ్, వియత్నాం లాంటి చిన్న దేశల ఉత్పత్తులతో పోటీ పడలేని పరిస్థితి నెలకొంది. ఈ టారిఫ్‌ల వల్ల భారత ఎగుమతిదారులు 5-6 శాతం పోటీ నష్టాన్ని ఎదుర్కోనున్నారని అంచనా. అమెరికన్ కొనుగోలు దారులు ఆర్డర్‌లను నిలిపివేస్తున్నారు, మరోవైపు ఇతర దేశాల వైపు మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల భారత ఎగుమతిదారులు ధరలను తగ్గించి నష్టాలతో విక్రయించవలసి వస్తోంది. ఈ పరిస్థితి చిన్న తరహా వ్యాపారాలకు ఉపాధి నష్టాలు, ఫ్యాక్టరీ మూసివేతలు మరియు ఆర్థిక సంక్షోభానికి దారితీయవచ్చని ఏఈపీసీ హెచ్చరించింది.

# ఛాంపియన్‌కు షాకిచ్చిన మహారాజ్..
# రికార్డు విజయంతో సఫారీల బోణీ..!

పొట్టి సిరీస్ కోల్పోయిన దక్షిణాఫ్రికా వన్డే సిరీస్‌లో అదిరే బోణీ కొట్టింది. సమిష్టిగా రాణించి డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాపై రికార్డు విజయం సాధించింది. కైర్న్స్ మైదానంలో ఆల్‌రౌండ్ షోతో ఆసీస్‌కు వణుకుపుట్టించింది బవుమా సేన. మొదట ఏడెన్ మర్క్‌రమ్ (82), కెప్టెన్ తెంబ బవుమా(65)లు అర్థ శతకాలతో భారీస్కోర్ చేసిన ప్రొటీస్ టీమ్.. అనంతరం ఆసీస్ బ్యాటర్లకు కళ్లెం వేసింది. పేసర్లు ఆదిలోనే బ్రేకివ్వగా.. కేశవ్ మహరాజ్(5-33) ప్రధాన ఆటగాళ్లను వరుసగా పెవిలియన్ చేర్చాడు. దాంతో.. సఫారీ టీమ్ ఏకంగా 98 పరుగుల తేడాతో ఓడించింది. ఆస్ట్రేలియాను వాళ్ల సొంతగడ్డపై ఓడించడం ఏ జట్టుకైనా సవాలే. సమిష్టిగా రాణిస్తే తప్ప గెలుపు గడప తొక్కలేం. ఇప్పుడు వైట్ బాల్ సిరీస్‌లో దక్షిణాఫ్రికా అదే వ్యూహాన్ని అనుసరిస్తోంది. పొట్టి సిరీస్‌లో అద్భుతంగా ఆడిన విజేతగా నిలవని సఫారీ జట్టు వన్డే ట్రోఫీలో బోణీ కొట్టింది. మైదానంలో ఎడెన్ మర్క్‌రమ్(82), తెంబా బవుమా(65), బ్రీట్జ్(57)లు అర్థ శతకాలతో చెలరేగి భారీ స్కోర్‌కు బాటలు వేశారు. అనంతరం ఛేదనలో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ తడబడుతూ సాగింది. తొలి వికెట్‌కు ఓపెనర్లు ట్రావిస్ హెడ్(27), మిచెల్ మార్ష్ (88)లు అరవై రన్స్ జోడించి శుభారంభం ఇచ్చారు. వీళ్లిద్దరి మెరుపులతో ఆసీస్ ఈజీగా గెలుస్తుందనిపించింది. కానీ, సుబ్రయణ్ తొలి దెబ్బ కొట్టగా.. ఆ తర్వాత కేశవ్ మహరాజ్(5-33) వికెట్ల వేటతో



కంగారూలను వణికించాడు. మార్నస్ లబూషేన్(1), కామెరూన్ గ్రీన్(3), డేంజరస్ జోష్ ఇంగ్లిస్(5) .. అలెక్స్ క్యారీ(0)లను డగౌట్ చేర్చి మ్యాచ్‌ను సఫారీల వైపు తిప్పాడు. ఆఖర్లో బెన్ ద్వారుషి (33), నాథన్ ఎల్లిస్(14)లు కాసేపు పోరాడినా ఎంగిడి లోయర్ ఆర్డర్ కథ ముగించాడు. ఆడం జంపాను బౌల్డ్ చేయగా బవుమా బ్యాచ్ 98 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. ఐదు వికెట్లు తీసి ఆసీస్ నడ్డివిరిచిన మహరాజ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఇరు జట్ల మధ్య ఆగస్టు 22 శుక్రవారం రెండో వన్డే జరుగనుంది.

## వన్డే ప్రపంచ కప్ కోసం టీమిండియా ప్రకటన..
## డ్యాషింగ్ బ్యాటర్‌కు దక్కని చోటు

భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న మహిళల వన్డే ప్రపంచకప్ కోసం? 15 మంది సభ్యుల భారత జట్టును ఇవాళ (ఆగస్ట్ 19) ప్రకటించారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్‌గా స్మృతి మంధన కొనసాగనున్నారు. యువ డాషింగ్ బ్యాటర్ షఫాలీ వర్మకు ఈ జట్టులో చోటు దక్కలేదు. గాయం కారణంగా చాలాకాలం ఆటకు దూరంగా ఉన్న పేసర్ రేణుకా ఠాకూర్ టీమిండియాలోకి రీఎంట్రీ ఇచ్చింది. పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అమన్‌జోత్ కౌర్ కూడా ఈ జట్టులో చోటు దక్కించుకుంది. తేజల్ హసబ్నిస్ , ప్రేమ రావల్, ప్రియా మిశ్రా, ఉమా చెత్రీ, మిన్నూ మణి, సయాలీ సత్ఘరే స్టాండ్ బై ప్లేయర్లుగా ఎంపికయ్యారు. వరల్డ్‌కప్ టోర్నీ సెప్టెంబర్ 30న మొదలవుతుంది. ఓపెనింగ్ మ్యాచ్‌లో భారత్, శ్రీలంక తలపడనున్నాయి. అక్టోబర్ 5న భారత్, పాకిస్తాన్ మ్యాచ్ జరగాల్సి ఉంది. అక్టోబర్ 9న భారత్ సౌతాఫ్రికాతో తలపడుతుంది. అక్టోబర్ 12న ఆస్ట్రేలియా, అక్టోబర్ 19న ఇంగ్లండ్, అక్టోబర్



23న న్యూజిలాండ్, అక్టోబర్ 26న బంగ్లాదేశ్‌తో టీమిండియా తలపడాల్సి ఉంది. వన్డే ప్రపంచకప్-2025 కోసం భారత మహిళల క్రికెట్ జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్‌కీపర్), యాస్తికా భాటియా (వికెట్‌కీపర్), దీప్తి శర్మ, స్నేహ్ రాణా, అమన్‌జోత్ కౌర్, రాధా యాదవ్, శ్రీ చరణి, క్రాంతి గౌడ్, అరుంధతి రెడ్డి, రేణుకా ఠాకూర్ మెగా టోర్నీకి ముందు భారత్ స్వదేశంలో ఆస్ట్రేలియాతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లోని తొలి వన్డే సెప్టెంబర్ 14న, రెండో వన్డే 17న, మూడో వన్డే సెప్టెంబర్ 20న జరుగనున్నాయి. ఈ సిరీస్ కోసం ఒక్క మార్పు మినహా వరల్డ్‌కప్‌కు ప్రకటించిన జట్టునే కొనసాగించనున్నారు. ఆసీస్ సిరీస్‌లో అమన్‌జోత్ స్థానంలో సయాలీ సత్ఘరే ఆడనుంది.

# క్రీడా వాయిస్

## తెలుగమ్మాయికి వరల్డ్ కప్ ఛాన్స్..
## మంధానకు జోడీగా ప్రతీకా..!



ఏడాది తర్వాత టీ20ల్లో పునరాగమనం చేసి అదరగొట్టిన షఫాలీ వర్మకు మహిళల వన్డే ప్రపంచ కప్ స్క్వాడ్‌లో చోటు దక్కలేదు. ఇంగ్లండ్ పర్యటనలో అద్భుతంగా రాణించిన తెలుగమ్మాయి శ్రీచరణి తొలిసారి ప్రపంచ కప్ బెర్తు దక్కించుకుంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న వరల్డ్ కప్ పోటీలకు మరో నలభై రోజులు ఉంది. టోర్నీ సన్నద్ధతను దృష్టిలో ఉంచుకొని మంగళవారం సెలెక్టర్లు 15 మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా, స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యారు. సొంతగడ్డపై జరుగుబోయే వరల్డ్ కప్‌లో టైటిల్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకుంది భారత జట్టు. అందుకు తగ్గట్టుగా జట్టు కూర్పు ఉండాలని పటిష్టమైన స్క్వాడ్‌ను ప్రకటించారు సెలెక్టర్లు. కాబట్టి.. కొన్నిరోజులుగా వన్డేల్లో నిలకడగా రాణిస్తున్న వాళ్లనే స్క్వాడ్‌లోకి తీసుకున్నారు. ఇంగ్లండ్ గడ్డపై ఒక్క మ్యాచ్‌లో మెరిసి.. తాజాగా ఇండియా ఏ తరఫున విఫలైమన షఫాలీకి సెలెక్టర్లు షాకిచ్చారు. ఓపెనర్‌గా ఆమెను టీ20లకే పరిమితం చేస్తూ యువకెరటం ప్రతీకా రావల్‌కు తీసుకున్నారు. ఈమధ్యే మంధానకు జోడీగా దంచేసిన ప్రతీకా.. వరల్డ్ కప్‌లోనూ ఇన్నింగ్స్ ఆరంభించనుంది. వికెట్ కీపర్లుగా రీచా ఘోష్, యస్తికా భాటియాలు చోటు దక్కించుకోగా ఆల్‌రౌండర్లుగా దీప్తి శర్మ, రాధా యాదవ్, స్నేహ్ రానా, అమన్‌జోత్ కౌర్‌లు ఎంపికయ్యారు. బౌలింగ్ యూనిట్‌లో రేణుకా సింగ్, శ్రీచరణి, క్రాంతి గౌడ్, అరుంధతి రెడ్డిలు ఉన్నారు. సెప్టెంబర్ 30 నుంచి మహిళల వన్డే వరల్డ్ కప్ షురూ కానుంది.

వరల్డ్ కప్ స్క్వాడ్ : హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్(వికెట్ కీపర్), యస్తికా భాటియా(వికెట్ కీపర్), దీప్తి శర్మ, స్నేహ్ రానా, అమన్‌జోత్ కౌర్, రాధా యాదవ్, శ్రీ చరణి, క్రాంతి గౌడ్, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్.





# ఫన్నీగా 'బిగ్‌బాస్ 9' అగ్నిపరీక్ష ప్రోమో

ఇప్పటివరకు బిగ్‌బాస్ తెలుగు షో 8 సీజన్లు పూర్తి చేసుకుంది. వచ్చే నెల 7 నుంచి కొత్త సీజన్ ప్రారంభం కానుంది. అయితే గతంతో పోలిస్తే ఈసారి సామాన్యులకు ఎక్కువగా తీసుకునే ఉద్దేశంతో అగ్నిపరీక్ష పేరుతో పోటీ పెడుతున్నారు. రెండు వారాల పాటు సాగనున్న ఈ పోటీలో పలు గేమ్స్ పెట్టి చివరగా ముగ్గురు సామాన్యులని ఎంపిక చేయనున్నారు. ఈ క్రమంలోనే తొలి ఎపిసోడ్‌కి సంబంధించిన ప్రోమోని రిలీజ్ చేశారు. అగ్నిపరీక్ష షోకి శ్రీముఖి యాంకర్ కాగా.. గత సీజన్లలో పాల్గొన్న అభిజిత్, నవదీప్, బింధుమాధవి జడ్జిలుగా వ్యవహరిస్తారు. మొత్తం 45 మంది సామాన్యులకు పలు పోటలు పెట్టి చివరగా ముగ్గురుని ఎంపిక చేస్తారు. తొలి ఎపిసోడ్ ప్రోమో బట్టి చూస్తుంటే ఇది కూడా ఎంటర్‌టైనింగ్‌గానే ఉండబోతున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా యాంకర్, జడ్జిలని చూసేసరికి చాలామంది కాస్త మొహమాటపడుతుంటారు. అగ్నిపరీక్షలో మాత్రం జడ్జిలతో మాట్లాడుతూ, యాంకర్ శ్రీముఖికి కౌంటర్స్ ఇస్తూ సామాన్యులు బాగానే ఫన్నీగా ఉన్నారు. ఈ ప్రోమోలో ఇద్దరమ్మాయిలు, ఓ అబ్బాయి వచ్చాడు. వాళ్లతో శ్రీముఖి-నవదీప్-బింధుమాధవి చేసిన సందడి ప్రోమోలో చూడొచ్చు. ఆగస్టు 22 నుంచి సెప్టెంబరు 5 వరకు ఈ అగ్నిపరీక్ష గేమ్ షో ఉండనుంది.

## సినీ వాయిస్ CINEMA




# ఎ కూలీ చిత్రాన్ని అందుకుంటుందా..?
# తారక్, హృతిక్ రోషన్ వార్ 2 బాక్సాఫీస్ వసూళ్లు ఇవే

టాలీవుడ్ యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ ఇచ్చిన చిత్రం వార్ 2 అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్ మరో లీడ్ రోల్‌లో నటించాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటించిన ఈ మూవీ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. కాగా మేకర్స్ వార్ 2 వరల్డ్ వైడ్ తాజా వసూళ్లను ప్రకటించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. వార్ వరల్డ్‌వైడ్‌గా రూ.300.50 కోట్లు గ్రాస్ రాబట్టింది. వీటిలో ఇండియా నుంచి రూ.240 కోట్లు వసూళ్లు చేయగా.. ఓవర్సీస్‌లో రూ.60.50 కోట్లు రాబట్టింది. అయితే వార్ 2తోపాటే విడుదలైన కూలీ సినిమా కలెక్షన్లతో పోలిస్తే ఈ ఫిగర్ తక్కువే. కూలీ వరల్డ్‌వైడ్‌గా రూ.404 కోట్లకుపైగా వసూళ్లతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. మరి కూలీ సినిమా వసూళ్లను వార్ 2 చేరుకుంటుందా..? అనేది చూడాలి. వార్ 2 %=ఖీ నాజూఎ ఖఅఱజవతీంవ%లో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వచ్చిన ఆరో సినిమా వార్ 2. మరి సెకండ్ వీక్‌లో వార్ 2 బాక్సాఫీస్ వసూళ్లు ఎలా ఉంటాయో తెలియాలంటే వెయిట్ చేయాల్సిందే.

# సితార పోస్ట్ వైరల్.. ఇంతకీ ఏమైంది?

ఇప్పుడంతా సోషల్ మీడియా జమానా. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అన్ని రకాల ఫ్లాట్‌ఫామ్స్‌లో కనిపిస్తున్నారు. అయితే సోషల్ మీడియా వల్ల మంచి ఉన్నట్లే చెడు కూడా బోలెడంత ఉంది. ఫేక్ అకౌంట్ల బాధ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. సెలబ్రిటీలు, వాళ్ల పిల్లలు వీటి బారిన పడుతుంటారు. ఇప్పుడు మహేశ్ బాబు కూతురు సితారకు కూడా అలాంటి అనుభవమే ఎదురైనట్లు ఉంది. దీంతో ఓ పోస్ట్ పెట్టింది. క్లారిటీ ఇచ్చింది. 'నా పేరు మీద పలు ఫేక్ అకౌంట్స్ ఉన్నట్లు దృష్టికి వచ్చింది. ఫ్రెండ్స్, ఫ్యామిలీ.. నాకు ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రమే అకౌంట్ ఉంది. ఇదే నా అఫీషియల్. ఏదైనా చెప్పాలనుకుంటే దీని ద్వారా చెబుతా. వేరే ఏ సోషల్ మీడియాలోనూ నాకు ఖాతా లేదు' అని సితార ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. మరి సితారకు ఈ మధ్య కాలంలో ఫేక్ అకౌంట్స్ వల్ల ఏదైనా సమస్య ఎదురైందేమోనని అనిపిస్తుంది. లేదంటే సడన్‌గా ఇప్పుడెందుకు ఈ పోస్ట్ పెడుతుంది? సితార విషయానికొస్తే క్లాసికల్ డ్యాన్స్ లాంటివి నేర్చుకుంటుంది. ప్రస్తుతానికైతే టీనేజర్. నటి అవుతానని గతంలో ఓసారి చెప్పింది. మరి ఎప్పుడు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తుందో చూడాలి? మహేశ్ బాబు విషయానికొస్తే రాజమౌళితో సినిమా చేస్తున్నారు. పదిరోజుల క్రితం మహేశ్ పుట్టినరోజు సందర్భంగా ఏదైనా అప్డేట్ వస్తుందని అభిమానులు ఎదురుచూశారు కానీ నవంబరులోనే అలాంటివి ఉంటాయని రాజమౌళి క్లారిటీ ఇచ్చారు.



VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com